

1-10-7
ఆంధ్రసచిత్
Gerisett



"మ్ముడు" చిత్రంలో భారతి-శోభన్‌బాబు


కమనీయ
గానం
దావణగెరె

పాఠకులు, రచయిత(త్రు)లందరికీ మా దసరా శుభాకాంక్షలు. —సం॥

ఉత్తరాలు

క థ లు

'వెంకటపతి పెళ్లి' అనే కథ నాకెంతో నచ్చింది. ఇందులో వెంకటపతి అలివేలు సత్తి సంభాషణలు వారి సత్తిమాటలతో వాదులాడుకోవటం నాకు నవ్వొచ్చింది.

ఉర్వశి, అలివేణి (కొత్తగూడెం)

*   *   *

కృష్ణమూర్తిగారు రాసిన 'ఐకెనాట్ ఫర్‌గెట్ హర్' మమ్మల్నెంతో ఆకర్షించింది. స్నేహితుల మధ్య పవిత్ర బంధం కళ్లకు కట్టినట్టుగా రచించారు. శ్రీదేవి చనిపోవటం కథ కొంచెం అసంతృప్తికరమనిపించింది. కాని కథ మాత్రం తృప్తికరంగానే వుంది.

గిరిజ, (బరంపురం)

*   *   *

ఈ వారంపత్రిక గెటప్ చాలా బాగుంది. ముఖ్యముగా మూడుకథలు పత్రికకెంతో వన్నె తెచ్చాయి. 'ప్రేమాయణంలో పిడకలవేట అనే నాకథ పడింది' పత్రికకు హైలైట్. సహజత్వానికి అతిదగ్గరగా యున్న ఇటువంటి కథలు ప్రచురించాలని మా కోరిక.

—భావరాజుసరోజ, (రామచంద్రపురం)

*   *   *

'ఇంక్రిమెంటు—ఇడ్లీపాత్ర' కథ చాల బాగుంది. సుభద్రమ్మగారు ఎంతోకాలంగా ఎదురుచూసి, ముచ్చటపడి కొన్న ఇడ్లీపాత్రని ఆమె కూతురు తీసి కెళ్లినప్పుడు మాకు సుభద్రమ్మగారిపై జాలి, ఆమె కూతురుపై కోపం వచ్చాయి.

—శుభ, సీత, చంద్రం, సత్యం (తెనాలి)

సి రి య ల్

'పాప నవ్వింది' సీరియలు చాలా సుఖాంతముగా పూర్తయినందుకు నేను సంతోషిస్తున్నాను.

—కె. వెంకటేశ్వరులు (రాపూరు)

అరుణగారి 'పాపనవ్వింది' సీరియల్ చాలాబావుంది. ఒకవారం వివరీతంకూడా బావుంటున్నాయి. కాని ముఖచిత్రాలు మాత్రం ఎక్కువగా పెద్దనటులవి వేస్తున్నారు. బాలతారలవి కూడా వేస్తారని ఆశిస్తున్నాం. మైలవరపు వీరప్రభావతి (మపుంజీపాడు)

*   *   *

పాపనవ్వింది సీరియల్ కథ ప్రతివారం చదవటానికి అమితాసక్తికరంగా యుంటున్నది. కాని ఇంత వరకూ పేరుకి కథకి ఏమాత్రము సంబంధము కనుపించుటలేదు. కథ మొదటినుంచీ ఇంత వరకు పేరుకు సంబంధించి వుంటే రక్తికడుత ంది.

లక్కోజు రాజా ఈశ్వరలాల్, (అనకాపల్లి)

*   *   *

అరుణగారు రచించిన పాప నవ్వింది సీరియల్ మూడు వారములనుంచి చదువుతూ యుంటే మూడు గంటలు పాపకోసం—బలేపాప సినిమాలో బేబిరాణి నూతన కాంతులు విరాజిల్లుతు చిరునవ్వులు ఒలికించునట్లుగా నా స్నేహితులునేను ఎంతగానో సంతోషపడినాము.

సి. హెచ్. బాలవర్ధనమ్మ (కోయాచల్క)


*   *   *

మీవారపత్రికలో వస్తూన్న సీరియల్ ఈదారి ఎక్కడికి ఒక ప్రత్యేకమైనదనుకుంటున్నాను. దీని వస్తువు నాయికా నాయకుల ప్రేమగాథకాదు: ఇది తెలుగుదేశంలో మనకు తెలియకుండా మన ముందే గత రెండు దశాబ్దములనుండి జరిగిపోయిన ఇంకా జరుగుతున్న కమ్యూనిస్టు రాజకీయ విషాద

గాథ, ఏ రాజకీయ పరిశోధనా గ్రంథము బయల్పరచలేని సత్యాలను, ఆఉద్యమంలో పుట్టి పెరిగిన వ్యక్తులలో వారి మనస్సులలో, వారి కుటుంబాలలో వచ్చిన మార్పులు పెరిగిన అనుమానాలు లోనవుతున్న వ్యవస్థలు ఈ సీరియల్లో ఎంతో మృదువుగాను లోతుగానూ ఆవిష్కరించడం జరుగుతూంది.

సుందరరావు అనుపమ క్రమశిక్షణ, జీవితమంతా ఉద్యమానికి ధారపోసిన జాన్‌కు రేకెత్తుతున్న అనుమానాలు, జానకి త్యాగంతో కూడిన నిబ్బరం, సత్యానందం తికమక, వీరందరి నిస్సహాయత ఇవన్నీ తెలుగుదేశంలో జాతీయ ఉద్యమాన్ని గురించి ఏకొంచెం తెలిసినవానికైనా చాల సహజంగా కన్పిస్తాయి.

బెంగాలు బ్రాహ్మలకు టాగూరుగారి గోరా లాగా, తెలుగుదేశంలో గాంధి జాతీయోద్యమానికి



...శ్నవారి మాలపర్నిలాగా, రష్యాలో బోల్షివిక్ ఉద్యమానికి గోర్కీవారి మదర్‌లాగా మహీధర వారి ఈదారి ఎక్కడికి తెలుగుదేశంలో వామపక్ష ఉద్యమాన్ని అర్థం చేసుకోవడానికి మరీ ముఖ్యంగా వారిని వారు సానుభూతితో అర్థం చేసుకోడానికి ముఖ్యమైన గ్రంథం అవుతుందని నాభావన.

వేర్పడి, ఒకొర్నొకరు సంచించుకుంటూ తమ బలాన్నంతా శత్రువుకు సమర్పించుకున్న ఆంధ్ర, కమ్యూనిస్టు సోదరులు తమని తామే ప్రశ్నించుకోడానికి మళ్ళీ అంతాకలసి సరైన దోవకు రావడానికి ఈ రాబోయేనవల కొంతైనా పని చేస్తుందని ఆశిస్తున్నాను. —శ్రీమాన్ (తణుకు)

ఊమెన్ కార్టూన్

3—9—71 ఆంధ్రపత్రికలో ఊమెన్‌కార్టూనులో చైనాలో ఇంగ్లీషు ద్వితీయ భాష—మన భాషోన్మాదులు! అన్న కార్టూను చూసాను. చైనా భాష అభివృద్ధి చెందిన భాష. చైనావాళ్ళు ఇంగ్లీషుని రెండవ భాషగా మాత్రమే నేర్చుకుంటారు! (అసలు నేర్చుకుంటారో లేదో ఎలా చెప్పగలం. రష్యనుకు పట్టిన గతే దానికి పట్టొచ్చు!) మరి మనమో! తప్పని సరిగా, మొదటి భాషగా నేర్చుకుంటున్నాము. ఇంగ్లీషుని వ్యతిరేకించేవాళ్ళ దాని పలుకుబడిని తగ్గించాలనీ, మొదటి స్థానం నుంచి మూడవ స్థానానికి పడగొట్టాలని మాత్రమే కోరుతున్నారని, ఈ మాత్రం జరిగితే విజ్ఞానద్వారాలు మూసుకు పోవనీ ఊమెన్ గారు గమనిస్తే చాలు. అసలు ఉన్మాదులు ఎవరు? మాతృభాషను ప్రేమించేవారా? పరభాషకు ఏమాత్రం తక్కువ జరిగినా, చిచ్చు గోల పెట్టేవాళ్ళా!

—కాళహస్తి నవీన్‌చంద్, (మద్రాసు)



సెప్టెంబర్ 11 వ తేదీనాడు మరణించిన మాజీ రష్యా నాయకుడు శ్రీ నికిటా కృశ్చేవ్. స్టాలిన్ రోజులలో ఎందరినో నాశనం చెయించిన కృశ్చేవ్ ఆసుపత్రిలో రోగంవల్ల చనిపోవటం రష్యా రాజకీయ పరిణామాలలో ఒక ముఖ్యమయిన సంఘటన కావచ్చు.

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు:
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం: 1—10—'71
(శ్రీ విరోధికృన్నామ సం॥ భాద్రపదబహుళ ౮॥ ఏకాదశి)

సంపుటము: 65 సంచిక: 6

స్థాపితము:
1908

ముఖ్య సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీథి, మద్రాసు - 1

విడి ప్రతి వెల 40 పైసలు

పోస్టుద్వార

సంవత్సర చందా	26·00
6 మాసముల చందా	13·00
3 మాసముల చందా	6·50

విషయానుక్రమణిక

ముఖచిత్రం మహిషాసుర మర్దని
(చిత్రకారుడు . ...)


అయితే నా పథకాన్ని ఎవరో కాపీ చేశారన్న మాట
రబ్బర్ స్టాంప్
సైనిక పరిపాలన
తూర్పు బెంగాల్ లో పౌర పరిపాలన
ఇప్పుడు నేనొక కొత్త లాభసాటి వ్యాపారం చేస్తున్నాను: చిల్లర నాణాలని బ్లాక్ మార్కెట్ చెయ్యటం!
అమెరికా
చైనా
ఐక్యరాజ్య సమితి
ఎవరేమనుకుంటే ఏం......

కాసు బ్రహ్మానంద రెడ్డిగారి రాజీనామా ముందు వెనుకలు

'ప్రధానమంత్రి నియంతృత్వం' 'ప్రజాస్వామ్యం బూసి' ఇవి కాసు బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్య మంత్రి పదవి నుంచి వైదొలగడానికి అంగీకరించారని ఢిల్లీ నుంచి ప్రధానమంత్రి కార్యాలయం ప్రకటన వెలువడగానే స్థానిక అధికార కాంగ్రెసు వర్గాల్లో వినిపించిన మాటలు. ప్రధాని నియంతృత్వ మవునో కాదో కాని గట్టి గుండె నిబ్బరం, మనోస్థైర్యం కల బ్రహ్మానందరెడ్డి గారందుకు ఎందుకు తలొగ్గవలసి వచ్చిందో తెలియదు. అంతా చాలా హటాత్తుగా జరిగి పోయింది. ఎంత హటాత్తుగా జరిగిందంటే, ఆ స్థానిక అధికార కాంగ్రెసు వారికే కాక తెలంగాణా ప్రజాసమితి నాయకత్వాన్ని కూడా ప్రధాని చర్య సంభ్రమాశ్చర్యాల్లో ముంచివేసింది. ఈ విషయాన్ని డాక్టర్ చెన్నారెడ్డి గారే ఒప్పుకున్నారు. నాయకత్వంలో మార్పు మా కోరికల్లో ఒకటైనప్పటికీ ప్రధాని షట్ సూత్ర ప్రతిపాదనల్లో మిగతా వాటిని వదిలి వేసి ముందు దీని పైనే చర్య తీసుకోవడం వల్ల, పరిస్థితి తారుమారైంది. దీని అవగాహన చేసుకొని మా వైఖరిని నిర్ణయించుకోవాలంటే కొంత వ్యవధి కావాలి అని డాక్టర్ గారు పత్రికా విలేఖరులతో చెప్పుకున్నారు.


రాష్ట్ర సమైక్యతా పరిరక్షణకై అమోఘమైన త్యాగంగా బ్రహ్మానందరెడ్డిగారు చెప్పుకున్నా, ఆవిధంగానే ప్రధాని తన ప్రకటనలో పేర్కొన్నా, నిజానికి జరిగింది— బ్రహ్మానందరెడ్డి గారి బర్తరఫ్. రాజీనామా పెట్టడం వినా మరో మార్గం లేకనే ఆయన అందుకంగీకరించారు. స్వచ్ఛందంగా త్యాగం చేయదలచుకుంటే లోక్‌సభ ఎన్నికలకు పూర్వమే రాజీనామా నిచ్చి నాయకత్వం తెలంగాణాకు అనుకూలంగా మార్పుకు దోహదం చేసి తెలుగు ప్రజలందరి మన్ననలను శాశ్వతంగా పొందేవారు.

కొత్త రక్తం

ఐతే కేవలం ప్రజాసమితి నాయకత్వాన్ని సంతృప్తి పరుద్దామనో లేక వచ్చే శాసనసభా ఎన్నికల్లో ప్రజాసమితి వ్యతిరేకత లేకుండా చేసి అధికార కాంగ్రెసు విజయావకాశాలను పదిలం చేద్దామనో ప్రధాని ఇందిరాగాంధి ఈ చర్యను తీసుకున్నారనుకున్నా పొరపాటే అవుతుంది. కేంద్రములో అధికారాన్ని పూర్తిగా స్వాధీనం చేసుకున్న తరువాత 'సామ్యవాద నిర్మాణానికి' 'అధునాతన రాజకీయ కార్యకలాపాలకు' అనుగుణంగా రాష్ట్రాల్లో కూడా శాసనసభా రంగంలోను, కాంగ్రెసు వ్యవస్థలోను, కొత్త రక్తాన్ని ప్రవేశ పెట్టే ఉద్దేశంతో ఆమె అన్నిరాష్ట్రాల్లోను కొంతకాలంగా స్థిరంగా ఉన్న నాయకత్వాలను సమూలంగా తొలగించి వేస్తున్నారు. అట్లాగే ఆంధ్రప్రదేశ్‌లో కూడా జరుగుతున్నది. శాసనసభా పార్టీకి కొత్త నాయకత్వాన్ని కట్టపెట్టి ప్రదేశ్ కాంగ్రెసు నాయకత్వాన్ని కూడా మార్చబోతున్నారు. ఇందులో కేవలం ఇందిరమ్మలో విశ్వాసం కలిగి, ఆమె నుంచి మాత్రమే ప్రేరణను రాజకీయ బలాన్ని పొందిన వారికి స్థానముంటుంది. ఇతర్లు తప్పుకోవాలి తప్పుకోనక పోతే, తప్పిస్తారు. కాసు బ్రహ్మానంద రెడ్డిగారి విషయంలోను అంతే జరిగింది. అంతక్కు పూర్వం రాజస్థాన్ నాయకుడు మోహన్‌లాల్ సుఖాడియాకు అంతే జరిగింది. రేపు మహారాష్ట్రలో వి. పి. నాయక్‌కు అదే జరుగబోతున్నది. ఆమె పద్ధతుల్లో ఔచిత్యం ఉందా లేదా అనే విషయంలో భేదాభిప్రాయ ముండవచ్చును. కాని కాంగ్రెసు సంస్థలో ఆమె ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న క్రమశిక్షణ స్వర్గీయ సర్దార్‌ను జ్ఞప్తికి తెస్తున్నది. ప్రజాసమితి నాయకుడు డాక్టర్ చెన్నారెడ్డి గారికి కూడా ఈ విషయం పూర్తిగా అవగాహనమైన పిమ్మటనే ప్రత్యేక రాష్ట్ర నినాదాన్ని వదులుకున్నారు. అంతేకాక పార్టీకి కొత్త నాయకత్వం విషయాన్నే కాక తెలంగాణా ప్రాంతీయ సంఘం అధికారాలు, ముల్కీ నిబంధనలు మొదలైన ప్రతిపాదనలను కూడా ప్రధాని నిర్ణయానికే వదిలి వేయడాని కంగీకరించారు. తెలుగు ప్రజల సమైక్యత కోసం ప్రధాని తీసుకున్న చర్యలుగా ఈ రోజున పొగడడంలో ఆంధ్రప్రదేశ్ నాయకులు ఒకరితో మరొకరు పోటీ పడుతున్నారంటే, మారుతున్న వ్యవస్థలో తమకు కూడా ఉనికి లభ్యం కావాలనే అట్లా చేస్తున్నారని వేరే చెప్పనక్కర లేదు.

కేవలం కాసు బ్రహ్మానందరెడ్డికి వ్యతిరేకం

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రోద్యమం కేవలం కాసు బ్రహ్మానందరెడ్డి గారికి వ్యతిరేకంగా జరిగింది, అందుకు ప్రజాసమితి, ఆయన తొలగింపుతో సిద్ధపడడమే తార్కాణమని చెప్పడం సులభమే. పైకి అ ట్లాగే కనిపిస్తుంది కూడా. కాని ప్రస్తుత పరిస్థితుల్లో బ్రహ్మానందరెడ్డి గారి నిరమనం తప్పని సరి. ప్రశాంతత నెలకొన్నప్పుడు పార్టీ నాయకత్వంలో మార్పు రావాలనీ, తెలంగాణాకు ఈసారి అవకాశం రావాలని బ్రహ్మానందరెడ్డిగారే కాక రాష్ట్ర శాసనసభా కాంగ్రెసు పార్టీ రెండు సంవత్సరాల క్రితమే ఏకగ్రీవంగా తీర్మానించింది ఆంధ్ర నాయకత్వం తెలంగాణాకు ఇచ్చిన హామీ.




బ్రహ్మానందరెడ్డి గారి నిర్గమనంలోను, తెలంగాణా ప్రజాసమితిని దారికి తేవడంలోను కీలకపాత్ర వహించిన కేంద్రమంత్రి సి. సుబ్రహ్మణ్యంతో బ్రహ్మానందరెడ్డి హైదరాబాదులో చర్చిస్తున్నప్పుడు తీసిన చిత్రం.
(-ఫోటో : శ్రీధర్స్)

దానికి కట్టుబడి ఉండటం న్యాయం. నీతిబద్ధం కూడా. 1956 లో తెలంగాణాకు ఇచ్చిన హామీలను పాటించక పోవడంవల్లనే ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం విజృంభించింది. ఆ హామీలను పాటించ లేదనానికి జనవరి 19, 1969 నాటి ఆంధ్ర ప్రదేశ్ రాజకీయ నాయకులంతా సంయుక్తంగా చేసిన ప్రకటనలో బహిరంగంగా అంగీకరించారు. 1969 జూలై 7 నాటి కాంగ్రెసు పార్టీ తీర్మానం (నాయకత్వంలో మార్పుకు సంబంధించినది కూడా) ఇప్పుడు ఉల్లంఘనం జరిగింది కాబట్టి పాలక వర్గం ప్రజల పట్ల అపచారం చేసినట్లు అవుతుంది. నమ్మకద్రోహం చేసినట్లవుతుంది. ఈ విషయం బ్రహ్మానందరెడ్డి గారికి తెలియక కాదు. కాని ఆయన ఒక రకం రాజకీయాలకు అలవాటు పడ్డారు. అధికారం, డబ్బు, కాలం— ఈ మూటితో దేన్నైనా సాధించవచ్చును. ఎవరినైనా కొనవచ్చును అనే విధంగా ఆయన రాజకీయాలు నడిచాయి. ఒక ఒరలో రెండు కత్తులు ఇమడ లేనట్లే అధికారం ఇద్దరు చలాయించడానికి వీలేదు. అందుకే ప్రధాని చర్య తీసుకున్నారు. తమకు మించిన అధికారానికి తలవంచక బ్రహ్మానందరెడ్డి గారికి తప్పలేదు. స్వచ్ఛందంగా తనే నాయకత్వం మార్పుకు పూనుకున్నట్లయితే, కొత్త నాయకుని ఎంపికలో ఆయన మాటకు విలువఉండేది. కాని ఆయన అలా చేయలేదు కనుక ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు శాసన సభ్యులు ఢిల్లీలో ఎంపిక చేసిన వ్యక్తిని 'ఎన్నిక'చేయడానికి అంగీకరించవలసివచ్చింది. నాయకుని ఎన్నిక విషయంలో శాసన సభ్యుల అభిప్రాయానికి తగిన గౌరవం మాన్యత ఉండాలని బ్రహ్మానందరెడ్డిగారుకాని ఆయన అనుయాయులు కాని వాదించడంలో అర్థం లేదు. వారి అభిప్రాయమే పాటించదలచితే అసలు బ్రహ్మానందరెడ్డిగారు వైదొలగవలసి రావడమెందుకు? ఆయన తొలగింపుకు సమ్మతించిన నాడే, తమ హక్కును శాసన సభాపార్టీ కోల్పోయారు. ప్రధాని సూచనకు తలలూపడమే వారు చేయగలిగింది. లేకపోతే మళ్ళీ కాంగ్రెసు టిక్కెట్టు 1972 ఎన్నికకు లభించదు.

కొత్త రాజకీయశక్తులు

చాలా కాలంగా నిలచిన వ్యవస్థలాగే బ్రహ్మానందరెడ్డిగారి అధికార వ్యవస్థకూడా రానురాను అవినీతిలో, పదవీ వ్యామోహాలకు ఆలవాలమైపోయింది. బాగా దెబ్బతిన్నది అభిప్రాయ ప్రకటనా స్వాతంత్ర్యం. అంతేవాసిగాళ్ళతప్ప స్వతంత్ర వ్యక్తిత్వం ఆలోచన, సామర్థ్యం నిజాయితీ, ఉన్నవారి మనుగడే



రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ప్రకాశం శతజయంత్యుత్సవాల సందర్భంలో హైదరాబాదు జూబిలీహాలులో ఆంధ్రకేసరి చిత్రపటాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం. (—ఫోటో : శివర్స్)

ప్రమాదంలో పడిపోయింది. కొత్త వ్యవస్థ ఏ విధంగా ఉంటుందో చెప్పలేముకాని ప్రస్తుత వ్యవస్థ అంతరించడంతో స్వేచ్ఛావాయువులు తప్పకవీస్తాయి.

ఆంధ్రప్రదేశ్‌లో కొత్త రాజకీయ శక్తులు [illegible] రిస్తాయి.

—వి. నాగేశ్వరరావు

దసరా సరదాలు

నవరాత్రులు సంవత్సరానికి రెండు సార్లు వస్తాయి. ఉగాదితోనే వసంత నవరాత్రులు ప్రారంభమవుతాయి. సరిగ్గా మరి ఆరు నెలలకు శరన్నవరాత్రులు వస్తాయి. వీటికే దేవీ నవరాత్రులని పేరు. దుర్గా లక్ష్మీ సరస్వతీదేవుల పూజలు జరిగే నవరాత్రులు కావడంవల్ల ఈ పేరు వచ్చింది.

వసంత నవరాత్రులు శ్రీమద్రామాయణ పారాయణం మున్నగునవి ముఖ్యంగా కలవి. అప్పుడు కొందరికి — అంటే పెద్దలకు మాత్రమే ఎక్కువ ఉత్సాహం! శరన్నవరాత్రులు స్త్రీ పురుష భేదం లేకుండా చిన్న, పెద్ద భేదం లేకుండా అందరికీ ఎంతో ఉత్సాహాన్నీ ఆనందాన్నీ కలిగిస్తాయి. ఆస్తికులయిన పెద్దలు దేవీ పూజాదులలో నిమగ్నులయి ఉంటారు. బొమ్మల కొలువులు పెట్టడంలోనూ, బంధుమిత్రులను పేరంటానికి పిలవడంలోనూ, ప్రతి దినం నైవేద్యంకోసం వివిధ భక్ష్యాలు తయారు చెయ్యడంలోనూ స్త్రీలకు తీరుబడియే ఉండదు. బాలికలు కొలువుల విషయంలో ఎక్కువ ఉత్సాహం చూపుతున్నా మహిళలు, వారి వెనుకనుండి ప్రోత్సహిస్తూ ఉంటారు. అందువల్ల ఇది మహిళల పండుగ అని చెప్పవలసి ఉంటుంది.

ఈ రోజుల్లో సరదా పడేవారు మహిళలు, బాలికలును. మగపిల్లలు బొమ్మల కొలువులు చూసి, ప్రసాదాలు స్వీకరించి ఆనందించవలసిందే గాని, వాళ్ళ సరదాకి మరొక మార్గం లేదు.

కాని అర్ధశతాబ్దం కిందట ఇలా లేదు. మగపిల్లలకు కూడా దసరా అంటే ఎంతో సరదాగా ఉండేది.

అప్పటి సంగతి యేమిటంటే —


దసరా పండుగలు యింకా వారం రోజులకు వస్తాయనగా — మగపిల్లలు — బడులలో చదువుకుంటున్నవారు వెదురు బద్దలతో విండ్లు తయారుచేసి, వాటికి మధ్య దండాలు పొడిచి సన్నని వెదురు పుల్లలను బాణాలుగా తయారుచేసి, ఆ విండ్లలో స్థిరంగా అంటిపెట్టుకుని ఉండేటట్లు కూరుస్తారు. ఒక ధనుస్సుకు ఒకటి మొదలు అయిదు బాణాలవరకూ ఉంటాయి. వాటి చివర దళసరి కాగితాలతో బుట్టల మాదిరిగా తయారుచేసి అతుకుతారు. విండ్లకు రంగు రంగుల కాగితాలను అందంగా అతికిస్తారు. హంసలూ, చిలకలూ మొదలైన పక్షుల రూపంలో అట్టలు కత్తిరించి విండ్ల చివరలను అతికిస్తారు. ఆ బాణాల బుట్టలలో పువ్వులను పెట్టి దసరా పద్యాలూ, పాటలూ పాడుతూ పెద్దలమీద అవి పడేటట్లు వింటి నారిని లాగి విడవడమంటే వారికి సరదా.

ఈ విండ్లనూ, అమ్ములనూ తయారు చెయ్యడంలో అయ్యవార్లు వారికి ఎంతో సహకరిస్తారు.

పిల్లవాళ్ళతో పాటు అయ్యవార్లకూ దసరా అంటే ఎంతో సరదా! వారు దసరా రోజుల్లో నాలుగు డబ్బులు సంపాదించుకోడానికి ఇదే ఎంతో సహకరిస్తుంది.

సామాన్యంగా ఎలిమెంటరీ స్కూళ్ళలో చదువుకుంటున్న పిల్లవాళ్లే దీనిలో పాల్గొనడం పరిపాటి. ఆ కాలంలో ఆ బడులలో చదువు చెప్పే అయ్యవార్ల జీతాలు పదీ — పాతిక రూపాయల మధ్యనే ఉండేవి. మరొక రీతిగా ధన సంపాదనకు వారికి అవకాశం తక్కువ. ఎక్కడో అదృష్టవంతులకు ప్రైవేటు పోషకులు ఎవరో ఉన్నా, సొంపు పెండరుగా ఉండడమో ఉండేది

కుటుంబ పోషణకు వారి ఆదాయం సరిపోయేది కాదు. ఉపాధ్యాయులు దసరాకు చాలా రోజులు ముందుగానే పిల్లలచేత గిలకల పద్యాలనూ, పాటలనూ కంఠస్థం చేయించేవారు. వాటిలో చిన్నవీ, పెద్దవీ కూడా ఉండేవి. 'యశోద మీ కృష్ణుడెంత వాడమ్మా!' మొదలైన శ్రీకృష్ణుని మీది పాటలు చిన్నవి. తాటి, కొబ్బరి చెట్ల సంవాదం మొదలైనవి పెద్దవి. అయ్యవార్లు బాలలను ఆయా గృహస్థుల యిండ్లకు తీసుకుని వెళ్ళేటప్పుడు ఆ గృహస్థుల పిల్లలచేతనే పాటలు పాడించి, వారి మీద పువ్వులను కురిపించి కళ్ళు అందు కపిశారు. ధనవంతులు రెండు, మూడు రూపాయలు కట్నమిచ్చి, పిల్లవాళ్లకు సన్న బెల్లాలు సమృద్ధిగా పంచిపెట్టేవారు. తమ పిల్లలు పాటలెత్తుకోగా — వెనుక ఇతర బాలకులు ఆ చరణాన్నే పాడుతూ ఉండడం చూసి, గృహస్థులు మురిసిపోయేవారు!



సామాన్య గృహస్థులు కట్నాల విషయంలో ముందు వెనుకలు ఆలోచించవచ్చును. వారిని దారికి తేవడానికి కొన్ని చరణాలు కల్పించి గురువులు పాడించేవారు

'దసరాకు వస్తిమని మినమిసల్ వడక
చేతిలో లేదనక అప్పివ్వరనక
ఇరుగు పొరుగుల కెళితె ఇస్తారు సుమ్మి
శ్రీఘంబ పంఘడీ శ్రీమంతులార!'

అని సలహా లిప్పించేవారు. కట్నాల విషయంలోనూ వారిదే తుది నిర్ణయం!

'పావలా యిస్తేను పట్టేది లేదు.
అర్ధరూపాయిస్తె అంటేది లేదు.
ముచ్చవుక యిస్తేను ముట్టేది లేదు
ఇచ్చరూపాయిస్తె పుచ్చుకుంటాము
అప్పైని పావలా పప్పుబెల్లాలు.
జయ విజయీభవ! జయరామచంద్ర!'

అని బాలురచేత పలికించేవారు, ముచ్చవక అంటే ఇప్పటి వారిలో కొందరికి అర్థంకాక పోవచ్చును. ముప్పావలాకు ముచ్చవుక అనే వాడుక కొన్ని ప్రాంతాలలో ఉండేది.

అప్పుడు రూపాయినోట్లు లేవు. మొదటి ప్రపంచ మహాసంగ్రామకాలంలోనే రూపాయనోట్ల చెలామణీ ప్రారంభమైంది. ఆ చెలామణీ యిప్పుడూ అవిచ్ఛిన్నంగా సాగుతూనే ఉన్నది. అప్పట్లో రెండున్నర రూపాయల నోట్లూ ఉండేవి. కాని, అవి కొద్దికాలం మాత్రమే ఉండినవి. నోట్ల ప్రసక్తి లేనందువల్లనే ఇచ్చరూపాయి — (అచ్చంగా — చిల్లర మల్లరలు లేకుండా) కావాలని కోరడం! చిల్లర డబ్బులిస్తే వాటిని లెక్కపెట్టుకోవడం కష్టంగదా మరి!

రూపాయి అధమ పక్షం! కొందరు అయ్యవార్లు అయిదు వరహాలతో తృప్తి పడటారట!

'అయ్యవారికి చాలు ఐదు వరహాలు
పిళ్ళ (డిప) వాళ్లకు చాలు పప్పుబెల్లాలు'

అనే చరణాలు కొన్ని పాటలకు చేర్చబడినాయి.

పిల్లవాళ్ళకు అక్షరాభ్యాసం యీ దసరాలోని విజయదశమినాడు జరగడం లాంఛనం.

పూర్వం పలకలు పట్టించడం, గిలకల పద్యాలు చదివించడం గురువుగారి యింట్లోనే జరిగేది. తెనాలి రామకృష్ణకవి—

'ఫలకగ్రహణము చౌపదముల గరిమయు
జరిగె బాలకులకు గురువులిండ,'

అని పాండురంగ మాహాత్మ్యంలో తెలిపియున్నాడు.

విజయదశమినాడు సెలవుదినమయినా— ధనవంతులు తమ బిడ్డల అక్షరాభ్యాసం కోసం బడి తెరిపించి, గురువులకు కట్నమిచ్చి, అక్కడికి వచ్చిన పిల్లలందరికీ పలకలూ, బలపాలూ పప్పుబెల్లాలు పంచిపెడతారు.

పూర్వకాలంలో రాజులు యుద్ధాలకు బయలుదేరే సమయం ఇదే. వారు గుర్రాలకు రక్షలు కట్టి హారతులిచ్చి ఆ పైని యుద్ధానికి బయలుదేరేవారు. ఈ విషయం సంస్కృత కావ్యాలనుబట్టి తెలుస్తుంది. తెలుగు ప్రబంధాల్లోనూ ఈ విషయం ఉంది—

'రక్ష గట్టిరి మహిరమణు లశ్వములకు
భూరి నీరాజన పూర్వకముగ'

అని తెనాలి రామకృష్ణకవి చెప్పినది మాత్రం జ్ఞప్తిలో ఉన్నది! రంగు రంగుల దుస్తులు వేసుకుని పిల్లవాళ్ళు విండ్లమ్ములతో వరుసలుతీరి గిలకల పదాలు పాడుకుంటూ వెళ్ళుతూవుంటే దండయాత్రకు బయలుదేరినట్లే కానవచ్చేది.

రాజులు రాజ్యాలు సంపాదించడానికి దండయాత్ర చేసేవారు. ఉపాధ్యాయులు దసరా కట్నాలకోసం విద్యార్థుల వటాలంతో గృహస్థుల మీద ప్రశాంతంగా దండయాత్ర సాగించేవారు.

—అంగీరస

దేవీ స్తుతి

దేవీ దుర్గ విశాళితాననకరా
దీనావనా దుర్లభా
దేవీశుంభ నిశుంభహారిణి స్థిరే
త్రైలోక్య రక్షాకరీ
దేవీ మోక్షకరీ హిమాద్రి తనయా
మాధ్వీక మద్యప్రియా
దేవీపాలయమాం ప్రమోదనకరీ
శ్రీ రాజరాజేశ్వరీ

నీలవేణి! వినీలలోచని! నిర్గుణా గుణవర్ధినీ!
కాలకారిణి! చిద్విలాసిని! గర్వితారి వినాశినీ!
కాళికా! గిరిరాజనందిని! కామితార్థ ప్రదాయినీ!
ఫాలలోచనురాణి! శాంభవి! పాహిమాం త్రిదివేశ్వరీ!

—ఎం. లీలావతి

బొమ్మల కొలువు

కె. రామలక్ష్మి



'అందరిళ్లలోనూ బొమ్మల కొలువు పెడతారు మనం పెడదాం' అని ఒకటే గోల. 'పండగ అంటే హాయిగా గడపాలి. సుఖంగా హోటల్లో తిని సినిమాకి వెడదాం. లేకుంటే మహాబలిపురం పోయి హాయిగా కాలక్షేపం చేసివద్దాం' అంటాను నేను.

'నీకు బద్ధకం. అందుకే యివేం చెయ్యవు' అని పిల్లల కంప్లయింటు.

నిజమే. నాకు మహా బద్ధకం. పండగ వచ్చిందంటే ఉత్సాహానికి బదులు నిరుత్సాహం అలముకొంటుంది — చాకిరీ ఎక్కువ. పోనీ అని తినేదీ ఉండదు. మీరే ఆలోచించండి. పండగ కదా అని ఒకటికి రెండు కూరలూ నారలూ, పిండివంటలూ చేస్తామా? వివరూ వివరు. పండగ పేరిట ఇన్ని వండడంతో మధ్యాహ్నం భోజనాలు ఆలస్యం అవుతాయి. టైము తప్పడంతో అందరికీ ఆకళ్ళు చచ్చిపోతాయి. దాంతో వాళ్ళు మెతుకులు కెలికి లేచ్చక్కాపోతారు. వండిన మనస్సు ఉసూరుమంటుంది. అందుకే పండగ పేరిట దండగేగాని సుఖం ఉండదనిపిస్తుంది నాకు. ఇంకొకటి. పండగపూటే తల మునకలుగా వంటపనిలో మునిగి ఇల్లాలు ప్రాణం తోక్కి చక్కి వస్తుంది. అలాంటప్పుడు ఇటు పిల్లలనీ అటు భర్తగారినీ విసురుకుని విసుక్కుని మండిపడుతూ జేవురించిన ముఖంతో వంటా వార్పూ ముగించడం అవుతుంది. ఇంక ముఖం కడిగి, రెపరెపలాడే కొత్త చీర కట్టుకోవడం అంటే ఒళ్ళు మండుతుంది. సహజమే కదా. అందుకే—పండగకి వారంరోజులు ముందరే కొన్నాళ్ళపాటు ఉండే భక్షణాలు చేసి ఉంచుకుంటే సరి అనుకుంటాను. కాని పిల్లలున్న ఇంట్లో ఇలాంటి ప్లానింగు కుదిరేదా అని? ఒక వాయి వేగేసరికి చిన్న చిన్న చేతులు రడీగా వుంటాయి కదా. ఇంక డబ్బాకి ఎక్కడ ఎక్కుతాయి?.. అంచేత వీలైనంత వరకూ పిల్లలు స్కూలుకి వెళ్ళినప్పుడో నిద్రకి ఒరిగినప్పుడో కూర్చుని చేయాలి.

'పండగంటే సరదాగా గడపాలి గాని చాకిరీతో కాదు' అని ఏ గృహిణి చేతులు కట్టుకు కూర్చోలేదు కదా. ఇంక ఈ యింటిపనికి తోడు బొమ్మల కొలువులు కూడా పెట్టే అలవాటున్న వారి 'సరదా అవస్థ' చూసి తీరాలి. ఒళ్ళు హూనం చేసుకుని కొలువు అమరుస్తారు. తీరా అందర్నీ పిలిచేనాటికి ఏ మెడో నడుమో పట్టేస్తుంది! మా అత్తయ్యైతే నోసారి పైమెట్టు సద్దుతూ నిచ్చెన మీదనుంచి కింద పడింది కూడా.

ఈ కొలువులు ఏ భానుమతిగారో పెట్టితే చూసి ఆనందించడం సుఖం. అందుకే 'కొలువు పెడదాం' అని గోల చేస్తే కొత్తరకం కొలువు సూచించాను. 'మీ స్నేహితులందర్నీ ఈనాటి కొత్త కొత్త రకాల బట్టలు వేసుకు రమ్మను. పేరంటం పే పిలుస్తా. అంతా ఫాషన్ పెరేడ్ చేద్దురుగాని' అన్నా. ఇది మా పెద్దదానికి చాలా నచ్చింది — ఫాషనంటే చెవి కోసుకునే రకం కనుక.

నాల్గురోజులముందే డ్రస్ రిహార్సల్ ఒకటి వేశాం. ఇక చూడండి మా యింట సందడి. మీరు ఊహించనన్ని కొత్త రూపాలుగా ఈనాటి పిల్లలు బట్టలు వేసుకోకలరు. అటు 'హాట్ప్యాంటు దగ్గరనుంచి యిటు ఘగారాదాకా—అందమైన అమ్మాయి హాట్పాంటు వేసుకున్నా అందంగానే ఉంటుంది ఘగారా వేసుకొన్నా అందంగా వుంటుంది— అన్నది ఈ పిల్లకారు నిరూపించారు.

మా రోజులు ఊహించికూడా ఉండరు ఈ కొత్త అలంకరణలు. హాట్ పాంట్ వేసు



కుందుకు ధైర్యం కావాలి. కాలి పొడుగూ సౌంపూ లేనివాళ్లు ఇవి వేసుకుంటే మూడ రెండుకళ్లు చాలవు. షల్వార్లు, కమీజులు, పాంచోలు, బెల్ బోటములు, లుంగీలు, షర్టులు, బేక్‌లెస్ రవికెలు, మినీ చీరెలు... మా కొలువు చూడ ముచ్చటగా ఏర్పడు తుందని తోచింది. ఇదివరకు ఎంత లేత రంగులు ఫాషనో— యిప్పుడు అంత బ్రిలియంట్ రంగులు ఇన్. ఇదివరకు ఎంత కనీకనబడనట్లు అలంకరణ వుండాలో యిప్పుడు అంత కొట్టవచ్చినట్లు వుండాలి, వేలి ఉంగరాలు, చెవులరింగులు, మెళ్లో



దండల సైజులు చూస్తేంటే ఈ సంగతి మీకే తెలుస్తుంది.

చిన్నమెత్తు శ్రమపడకుండా బొమ్మల కొలువు ఏర్పాటు చేశాను. సాయంత్రం అందర్నీ పిలిచాను. కబుర్లు, సంగీతం నాట్యాల మధ్య మా కొలువు ప్రారంభించాం. ఈ పేరంటం ఆడవాళ్ళకే కాదు. మొగవాళ్ళకూ. అందుకే అమ్మాయిల అలంకరణని చూసిన పెద్దలు ముక్కుమీద వేలేసుకున్నా ఎంజాయ్ చేశారు. కుర్రకారు 'ఇది బొమ్మలకొలువు. వండర్‌ఫుల్' అన్నారు. 'పని నాగొట్టడానికి ఆపద విన్నా కనిపెడుతుంది' అన్నారు ఆయన గారు! ●

బెల్ బాటం

బెల్ బాటం, పైన పేంటులాగ, దిగువ పైజామాలాగున వుంటుంది. ఆడ మొగ అన్న భేదం లేకుండా ఈ 'బెల్ బాటాన్ని' ధరిస్తున్నారు. ముఖ్యంగా పదహారేళ్ళ లోపులో (మగ—ఆడ) పిల్లలందరూ ఒకే రకం వాడుతున్నారు.

ప్రస్తుతం 'మూడునుండి ఐదేళ్ళ వయసు' పిల్లలకి పనికివచ్చే బెల్ బాటం పైజామా కొలతలిస్తున్నాను. అంకెల్ని అంగుళాలుగా మార్చుకుని బిడ్డ వయసుని బట్టి పొడవు మాత్రం పెంచుకోవచ్చు— మిగిలిన కొలతలు యధావిధి.


ఎదురు భాగాలు ముందు డ్రాయింగ్ వేసి కత్తిరించి తరువాత వెనుకభాగం డ్రాయింగ్ వెయ్యండి. కొలతల్లో ఎదురుభాగంకన్నా వెనుకభాగం ఒకంగుళం వెడల్పు ఎక్కువ వస్తుంది. ఈ భేదం లేకపోతే శరీరంలో భేదం కనిపించదు. మిగిలిన కొలతలన్నీ రెండువైపులా ఒకేలా వుండాలి.

కుట్టు:— ఒక్కొక్క ఎదురు భాగానికి ఒక్కొక్క వెనకభాగం 'C' నుండి 'D' వరకు వంపు చెదిరిపోకుండా బట్ట తిరగవేసి అతుక్కోవాలి. ఎదురుభాగానికి పైగా వెనుకభాగం రానివ్వి పైకనిపించే విధంగా కుట్టు వెయ్యాలి. అలాగే రెండవ ప్రక్క భాగం లోపలిగా అతుక్కోవాలి. ఇప్పటికి రెండు భాగాలు తయారవుతుంది.

ముఖ్యంగా కుడివయిపు అతుకు దగ్గర (డ్రాయింగ్ చూసి) మూడంగుళాలు ఓపెన్ వొదలండి. దాన్ని ఆఖరులో రెండుమడతల పట్టీ అతికి బటన్సు పెట్టేందుకు వుపయోగించుకుందురు గాని.

'రెండు భాగాల్ని **A** నుండి B వరకు కలుపుకుంటే చాలు. వెనుక భాగంలో రెండు, ఎదురుభాగంలో రెండు 'డార్ట్సు' తప్పనిసరి, అడుగున ఒకటిన్నరంగుళం వెడల్పున మడిచి హెమ్మింగ్ చెయ్యాలి. కావాలనుకుంటే బట్ట మరికొంచెం పొడుగుంచుకుని ఎక్కువ మడచవచ్చు. పైన సరిగా (బిడ్డ కొలతలు చూసుకుని) పుల్ల దసిపించుకుని అదే బట్టని జాకెట్ బెల్టు వేసినట్లు ముక్క అతికి లోపలికి మడిచి చక్కగా హెమ్మింగ్ చెయ్యాలి. కుడిప్రక్క అతుకులో వదిలిన మూడంగుళాలలోనూ అరంగుళాల పొడవున్న రెండు మడతల ముక్కని బటన్సు పెట్టేందుకు కుట్టాలి. ఇప్పుడు హుక్సు గాని ప్రెస్ బటన్సు గాని

(56వ పేజీ చూడండి)



ఒక వారం విపరీతం — ఫాలాక్షుడు

గొర్రెల కాపరి సాహసం

సిమ్లాలో అజిత్ అనే వో తొమ్మిదేళ్ళ గొర్రెల కాపరి తన గొర్రెలను కాపాడేకోసం ధైర్యంచేసి ఎలుగుబంటితో పోట్లాటకు దిగాడట. అతని స్నేహితులిద్దరూ తీవ్రంగా రాళ్ళు రువ్వారట సహాయంగా. చిట్ట చివరికి ఆ అజిత్‌ను తీవ్రంగా గాయపరచి ఎలుగుబంటి పారిపోయిందట. అజిత్ ఆసుపత్రిలో ఖులాసాగా వున్నాడట.

నిరసన !

విదేశీ వ్యవహారాల మంత్రి ఖానట్ ఖోమన్ పార్లమెంటులో అసభ్యంగానూ, అవమానంగానూ మాట్లాడినందుకు నిరసనగా నలుగురు యం. పి. లు తమ తలలు గొరిగించుకుని, బోడిగుళ్ళతో ఆపార్లమెంటు



భవనం ముందు (బ్యాంగాక్‌లో) కూర్చున్నారట. అంతేకాక, ఆయన గనుక రాజీనామా చేసెలలో యివ్వకపోతే యిలాంటి దృశ్యాన్నింకా ఎక్కువమందితో చూడాల్సివుంటుందని కూడా వారు హెచ్చరించారట. రియల్లీ ఏ ఫైన్ బెదిరింపు.

అక్రమసంబంధం—హత్య

బెంగుళూరు రాజాజీ నగర్‌లో అసిస్టెంట్ కమర్షియల్ టాక్సు ఆఫీసరు కృష్ణస్వామిగారి భార్య కమలమ్మ హత్య విషయంలో పోలీసులు సొంతం ఆచూకీ చూసి ఆమెభర్త కృష్ణస్వామిగారినే అరెస్టు చేశారట. ఆయన తుమ్‌కూరు రోడ్డు దాసర హళ్ళి చెక్ పోస్టులో వ్యాపార పన్ను అధికారట. రోజూ ఆయన అటు వెళ్ళగానే ఆయన భార్య కమలమ్మ మనసుకు నచ్చిన మరో వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకునేదట. ఆమె ప్రియుని విషయం అక్రమము కనిపెట్టిన కృష్ణస్వామి అగస్టు 31వ యధాప్రకారం ఆఫీసుకని బయలు దేరా ఆయన వెళ్ళగానే కమలమ్మ ప్రియుడు వచ్చేశాడట. మాటువేసి చూస్తున్న కృష్ణస్వామి యింటికి వచ్చి దబ దబ తలుపు తాకేసరికి ఆమె ప్రియుడు గోడగెంతి పారి పోయాడట. కమలమ్మ గాఢంగా నిద్రపోతున్నట్టు నటించిందట. కృష్ణస్వామి లోపలకు వెళ్లి గడ్డపార తెచ్చి ఆమె తల పగలగొట్టి ఆనక ఆగడ్డపార కడిగేసి తిన్నగా ఆఫీసుకు వెళ్లిపోయాడట. ఈ కథనంతా తవ్వి పోలీసులు బయట పడేసి ఆయన్ను క్లోజ్ చేశారు.

కాలుజారి నూతిలో పడిపోయిన తల్లీ కొడుకులు

బెంగుళూరు విశ్వేశ్వరపురంలో 22 ఏళ్ల శాంతా బాయి అనే ఆమె తన మూడేళ్ల కొడుకును ఎత్తుకుని ఆలయానికి వెళ్లి తనవాళ్లను కలవాలని ఆదరా బాదరా నడిచేసరికి, కాలుజారి పిల్లాడితో సహా నూతిలో పడిపోయిందట. తత్ ఫలితంగా యిద్దరూ పోయారట.

ఆహారంతో 215 నిమిషాల పోరు

మంగుళూరు జంతు ప్రదర్శనశాలలోని 3 4 మీటర్ల పొడవున్న తాచుపాముకు మామూలు పద్ధతిలో కొన్ని నీటిపాములను ఆహారంగా వేసేసరికి ఆపాముకది అవమానకరంగా తోచి మూడు నెలలు కటిక ఉపవాసం వున్నదట. ఆశాల అధికారులు విషంలేని వో పెద్ద పాముని ఆహారంగా వేసేసరికి సంతోషంతో ఆపాములేని తన ఆహారంతో 215 నిముషాలు హోరాహోరీ పోట్లాడి గెలిచి ఆనక తిన్నదట.



బొమ్మల పెళ్లికి రు. 15,000 ఖర్చు !

సాంగ్లి మాజీ మహారాజాగారి కూతురు సరదా పడి చేసిన బొమ్మల పెళ్ళిలో 15 వేల రూపాయలు ఖర్చయ్యాయట. ఈ బొమ్మల పెళ్ళి వూరేగింపులో ఏనుగులు, గుర్రాలు, ఒంటెలు కూడా వాడబడ్డాయట. రాజా విజయసింగ్‌గారి ఆ కూతురు కిండర్ గార్డెన్ స్కూల్లో చదువుతున్నదట.

పిల్లల్ని హత్యచేసిన తల్లి

మైసూరు రాష్ట్రం బీదాడికి చెందిన 35 ఏళ్ల కరియమ్మ అనే ఆవిడ తన యిద్దరు ఆడపిల్లలనూ కొలనులోకి విసిరి తానుకూడా దూకేసిందట. దురదృష్ట వశాత్తు యీదృశ్యం చూసిన వో గొర్రెల



కాపరి కుర్రాడు ఈదుకుంటూ వెళ్ళి ఆమెను రక్షించగలిగాడట. తత్ఫలితంగా ప్రాణాపాయం నుంచి తప్పించుకున్న ఆతల్లిని తన యిద్దరు పిల్లలనూ హత్యచేసిన నేరంమీద పోలీసు అరెస్టు చేసిందట— దట్స్ మై డ్యూటీ.

సాధించిందేమిటి?

గత ఫిబ్రవరి నెలలో ప్రేమక్ అనే అతని భార్య ఎస్పిరాంజా హెర్నాండజ ఇల్లు వదలి, తన యిద్దరు పిల్లలతోను వెళ్లిపోయిందట. ఆనాటినుంచి ఆమె జాడ తెలీలేదట. అదే రోజు బెంట్లీ అనే ఆమె భర్త కూడా కనపడటం లేదట కనుక రెండూ రెండూ కలిపితే నాలుగవుతుందనే సిద్ధాంతంతో యిద్దరూ కలసి పారి పోయారని పోలీసుకూడా అనుమానించిందట. దాంతో ఎస్పిరాంజా హెర్నాండజ భర్త 41 ఏండ్ల ప్రేమక్ 'బెంటీ యింటికి వెళ్ళి ఆమెనుఆమె అయిదుగురు పిల్లలను కాల్చి చంపి చట్టానికి స్వమితంగా లొంగిపోయాడట. నార్వెల్లా బెంట్లీ 12 ఏళ్ల కూతురు మాత్రం ఆ సమయంలో పొరుగింటికి వెళ్లడంవల్ల ప్రాణాలతో మిగిలి పోయిందట. ఇది ఫోనిక్స్ వార్త.

స్నేహితులందరిలోకీ గోపీని [illegible] ఇదిగా అభిమానించేవాడినో తలచుకుంటే నాకే ఆశ్చర్యం వేస్తుంది. అందుకు సరైన కారణం కూడా నేను చెప్పలేక పోవచ్చు.

అందరూ అనుకునేట్లు మా యిద్దరిదీ ఒకే గ్రామం దుకా. చిన్నప్పటినుంచి ఒకే చోట కలిసి చదువుతూ, ఒకే కంచంలో తిని ఒకే మంచంలో పడుకోలేదు. అసలు మా యిద్దరివీ విభిన్న దృక్పథాలు. మా జీవితాలు రెండూ ఉత్తర దక్షిణధృవాలు. అవి ఏనాడూ కలుసుకోలేవు—

మా ఇద్దరి పరిచయకాలం చాల స్వల్పం. పీ. యు. సి. చదివేటప్పుడు మేమిద్దరం ఒకేగదిలో ఉండేవాళ్ళం. ఆ పరిచయమే మమ్మల్ని స్నేహితులుగా చేసింది.

గోపీ ధనవంతుల బిడ్డ. కాని చాలమంది శ్రీమంతులకుండే లక్షణాలేవీ అతనికి లేవనే చెప్పుకోవాలి. అతను చాల నిరాడంబరుడు. అవసరం అయితే తప్ప ఎవరితోనూ అంతగా మాటాడేవాడు కాదు. ఎప్పుడూ ఏదో ఆలోచిస్తూ మౌనంగా కూర్చునేవాడు. అతని ప్రవర్తన చూసినవాళ్ళు చాల మంది అతన్ని 'గర్విష్ఠి' అనుకునేవాళ్ళు. అది వాళ్ళతప్పు కాకపోయినా, పొరపాటని మాత్రం నేను గట్టిగా చెప్పగలను—

నిజం చెప్పాలంటే మొదట నేనూ అలాగే అనుకున్నాను. ఒకేగదిలో ఉంటున్న నాతో అంతగా మాట్లాడేవాడు కాదు. క్రొత్తగా చేరినప్పుడు ఓ రెండు నెలల వరకు మాయిద్దరి మధ్యా మాటలే లేవని చెప్పాలి. అతనెప్పుడూ నన్ను పలుకరించేవాడు కాదు. నే నెప్పుడైనా పలుకరించినా ముభావంగా రెండు ముక్కలు మాట్లాడేవాడు. అందుకే నే నెక్కువగా పలుకరించేవాణ్ణికాదు. అలాగే రోజులు దొర్లి పోతున్నాయి—

ఒకరోజు నేను వ్రాసిన గేయం ఒకటి నా స్నేహితునికి చూపిస్తున్నాను. ఇంతలో ప్రక్కన కూర్చునిఉన్న గోపీ నావద్దకు వచ్చి 'ఏదీ ఇలా ఇవ్వండి. చూచిస్తాను.' అన్నాడు. మౌనంగా ఆకాగితం అతనిచేతి కిచ్చాను. దాన్ని పూర్తిగా చదివి 'బ్రహ్మాండంగా ఉంది. మీరు చాలా బాగా వ్రాస్తారల్లే ఉంది.' అన్నాడు. అతనిలో అంత కదలిక అంతకు ముందెన్నడూ నేను చూడ్లేదు. అతని ముఖంలో సంతోషం



స్నేహం

అవయిముఖలాని
మన్సానువాప

చూచి నేను నిజంగానే ఆశ్చర్యపోతూ 'థాంక్స్' అన్నాను. ఆ తర్వాత ఆమాట ఈమాట మాట్లాడుతూనే ఉన్నాం. మాటలమధ్యలో అతను అధునిక సాహిత్యాన్ని గూర్చి ఓ సంక్షిప్త ఉపన్యాసం ఇచ్చినంత పని చేశాడు. అతని వాఙ్మయానికి విషయ పరిజ్ఞానానికి నేను విస్తుపోయాను.

అది మొదలు అతను మౌన

స్నేహం

నేనే పలకరించేవాణ్ని. అతన్ని హోటల్లోకి పిలిచి తేనువింటూ కూర్చునేవాణ్ని. నేనేదైనా చెబితే అతనూ శ్రద్ధగా వినేవాడు. మా సంభాషణ నియమిత పరిధిలో కాక చిన్న విషయాలపై సాగేది. అలా రోజులు గడిచేకొద్ది మాఇద్దరిమధ్య చనువు చిక్కబడింది. ఎవ్వరితోనూ మాట్లాడని గోపీ నాతో స్నేహం చెయ్యటంచూచి ఆశ్చర్యపోయినవాళ్లు లేకపోలేదు — మా ఇద్దరి మధ్య ఇంత చనువు ఏర్పడినప్పటికి మే మెప్పుడూ పరస్పరం 'ఒరేయ్' అని పిల్చుకోలేదు. అలా పిల్చుకున్నందువల్ల స్నేహం విలువ పెరుగుతుందని కూడ మే మెప్పుడూ ఊహించలేదు —

ఒకరోజు సాయంకాలం డాబామీద కూర్చొని మే మిద్దరం పిచ్చాపాటి మాట్లాడుతున్నాము — మాటల మధ్యలో ఉన్నట్టుండి గోపీ నావైపు చూస్తూ అడిగాడు 'రావ్! నన్ను గురించి మనవాళ్ళంతా ఏమనుకుంటారు ?'

అనుకోని ప్రశ్నకు అదిరిపడి అతనివైపు చూశాను. అతను కూడా ఆతృతగా సమాధానం కోసం నావైపే చూస్తున్నాడు.

'గర్విష్ఠి' అనుకుంటారేమో' ఆలోచితంగానే అనేశాను. కాని తర్వాత నా సమాధానం విని అతనేమన్నా కించపడతాడేమోనని బాధపడ్డాను.

గోపీ నా సమాధానంతో ఒక్క క్షణం మౌనం వహించి 'అయితే నన్ను గురించి నువ్వేమనుకుంటున్నావ్ ?' నా కళ్ళల్లోకి సూటిగా చూస్తూ ప్రశ్నించాడు.

ఒకక్షణం నాకేం చెప్పాలో తోచలేదు. 'ఫర్వాలేదు. నేను బాధపడతానని అనుకోకుండా చెప్పెయ్' మళ్ళీ అతనే అన్నాడు —

ఈసారి నాకు చెప్పక తప్పలేదు. 'మొదట నేనూ అలాగే అనుకున్నాను. కాని ఈ రెండు నెల్లనుంచి నిన్ను స్టడీ చేసింతర్వాత అలా అనుకోవటంలేదు.' అంటూ అతనివైపు చూశాను. అతని కళ్ళల్లో ఏదో కాంతిరేఖ మెరిసినట్లనిపించింది —

'నాకు తెలుసు. నువ్వొక్కడివే నా మనస్తత్వం అర్థం చేసుకోగలవన్న నమ్మకం నాకుంది. ఇదిగో చూడు. నిజం చెప్పాలంటే నా మనస్తత్వం నాకే తెలీదు. అసలు...' మధ్యలో ఆపేసి నావైపు చూడసాగాడు —

'ఊఁ! కానియ్!' అన్నాను చిన్నగా నవ్వుతూ.

'అదికాదు రావ్! చిన్నప్పటినుంచీ నే నెవరితోనూ కలిసిమెలిసి తిరిగేవాణ్ని కాదు — ఇద్దరు ముగ్గురికన్నా మించి స్నేహితులు కూడా నాకెవ్వరూ లేరు. ఎవ్వరితోనైనా మాట్లాడాలంటే నాకు భయం వేస్తుంది. తెలిసీతెలీక ఏదైనా మాట్లాడి ఎదుటివారిని కించపరుస్తానేమో నని నా భయం — అందువల్లనే సామాన్యంగా ఎవ్వరితోనూ మాట్లాడను. నాక్కూడా అందరిలాగే నలుగురితో మాట్లాడుతూ హాయిగా తిరగాలనిపిస్తుంది. కాని, ఏం లాభం ? ఆచరణలో పెట్టటం నావేత కావటంలేదు

చిట్కా స్వీట్స్

70 సంవత్సరాల క్రిందట అచ్చుపడిన ఒక వంటల పుస్తకం దొరికింది—ఒక పాత పుస్తకాల షాపులో. అది మద్రాసు తెలుగులో రాసినది. అతిక్లుప్తంగా అతి క్లిష్టమైన వంటలు కూడా నాలుగు లైన్లలో ముంగించారు.! చదువుతూంటే నవ్వు పుట్టించినా ఈ వంటలన్నీ యింత క్లుప్తంగా చేసినా బాగానే కుదిరాయి. కుతూహలం వున్న పాఠకులు ప్రయత్నిస్తారని స్వీట్స్ రాస్తున్నాను.

బర్మా సుగివు

అరశాకు గోధుమ నూకలో పచ్చిమిరప కాయలు, అల్లం కొబ్బరి కోరు కలిపి చిన్న చిన్న వుండలు చేసుకొని కొంచెం గోధుమ పిండి సోవి కలిపి ఈ ఉండలు సోవిలో ముంచి డాల్డాలోగాని నూనెలోగాని వేయించాలి. కారంగా కమ్మగా ఉంటాయి.

గుజరాతీ పూరీ

ఒక అరశాకు గోధుమపిండి. అరశాకు చక్కెర తగినన్ని పాలు, కొంచెం నెయ్యి వేసి బాగా ముద్ద మెదాయించి పూరీలు చేసి వేయించాలి.

జంబు నేరేళ్లు

బాదం పప్పులు సెనగపిండి సోవిలో ముంచి వేయించి తీసి చక్కెర పాకంపట్టి దాన్లో వేయాలి. తెల్లగా గుల్లగా వేగి తినడానికి తియ్యగా వుంటాయి.

మిగడ సుగివులు

మిగడ కొంచెం మైదా కలిపి ముద్దచేసి ఒకేసైజు కలకండ ముక్కలు ఏరి ఒక్కొక్క ముద్దలో కలకండముక్క పెట్టి గోధుమ పిండి సోవి కల్పి దాన్లో యీ ముద్దలు ముంచి నూనెలో గాని నెయ్యిలో గాని వేయించాలి.

గులాబి లబ్బి

ఒక పొట్లకాయ తెచ్చి బిళ్లలుగా తరిగి, పది పలాల చక్కెర పాకం పట్టి యీ పొట్ల కాయ బిళ్లలు వేసి కలియపెట్టి విరిగిపోకుండా జాగ్రత్తగా గరిటతో తీసి విశాలమైన పళ్లెంలో పోసుకోవాలి. ఇవి చాలా రుచిగా ఉంటాయి.

జాంగిరీ

తవ్వెడు ఉద్దిపప్పు ఒక పిడికెడు బియ్యం రుబ్బుకొని పదంగుళాల దళసరి బట్టకి మధ్య చిన్న కాజా కుట్టి దానిలో యీ పిండిపెట్టి జిలేబీలు కాగే నూనెలోకి పిండుకోవాలి. పంచదార పల్చని పాకం పట్టి యీ దోర వేగిన జిలేబీలు ఆ పాకంలో వేసుకోవాలి.


గులాబ్ జాం


పడి పాలు కాచి అరశాకు గోధుమపిండి పోసి ఉండకట్టకుండా కలియబెట్టి రెండంగుళాల పొడుగు అరంగుళం మందంలో కాయలుగా చేసి నేతిలో వేయించి దోరగా వేగాక తీసి చక్కరలో పొర్లించి పెట్టుకోవాలి. పంచదార పాకం కావాలనుకుంటే లేత పాకం పట్టి దాన్లో వేసుకోవచ్చు.

ఢిల్లీ మంగళ పోలీలు

సెనగపప్పు రుబ్బుకొని చక్కెరవేసి సన్న సెగమీద హల్వాలా కలియపెట్టి సార పప్పు, జీడిపప్పు ఏలకపొడి దోసగింజలు వేసి బాగా మెదాయించి చిన్నసైజు పూరీల్లా ఒత్తుకొని నేయిలోగాని నూనెలో గాని వేయించాలి. —సేకరణ : కె. రా.


ప్రతివారికీ
రక్షణ
కావాలి
CINTHOL
DEODORANT
LUXURY
TOILET POWDER
WITH G-11
(Hexachlorophene)
BY
ఈ రక్షణ బాక్టీరియానుండి, చెమట
వాసననుండి—మీరు, ఇతరులు
సంకోచపడే అవస్థనుండి—
జి–11 (హెక్సాక్లోరోఫిన్)తో
కూడిన
సింథాల్ టాయిలెట్ పౌడరు
మీకీ రక్షణలన్నీ ఇస్తుంది.
ఇవేకాదు–సువాసన....
సుమసుగంధము.
సింథాల్—
దుర్గంధములనుండి
సంపూర్ణ రక్షణనిచ్చు
టాయిలెట్ పౌడరు
Interpub/GP/5 T





స్నేహం

బహుశా అందువల్ల నేనేమో బంధువులూ, స్నేహితులూ అందరూ నన్నలాఅనుకోవటం. రావ్! నువ్వెప్పుడూ అలా అనుకోవద్దు. నేనేదైనా తెలీక మాట్లాడినా నువ్వేం బాధపడకు. ఏం? సరేనా?'

అతనిమాటలు వింటూ నేనెక్కడో ఆలోచిస్తున్నాను. మౌనంగా ఉంటూ గర్విష్ఠిగా కన్పించే గోపీలో యిన్ని ఆలోచనాతరంగా లున్నాయా? అతని హృదయం మరీ ఇంత మెత్తనిదా? ఆలోచిస్తున్న వాడినల్లా అతని ప్రశ్నకు ఉలిక్కిపడి 'అలాగే! భలేవాడివే! నేనేమనుకుంటాను.' అనేశాను పెద్దగా నవ్వుతూ.

చీకటి పడటంతో ఇద్దరం లేచి రూంలోకెళ్ళాము—

ఆతర్వాత రెండురోజులకు గోపీపేరుతో ఒక మనియార్డరు వచ్చింది. అది వాళ్ళ ఇంటినుండి వచ్చింది కాదు. అందుకే గోపీ నడిగాను— 'మనియార్డరు ఎక్కడినుండి వచ్చింది?' అని—

నా ప్రశ్న విని గోపీ నవ్వేశాడు. ఫక్తు వేదాంతిలా నవ్వేడు.

'ఎక్కడినుంచో రావటం ఏమిటి? నేను చేసిన మనియార్డరు నాకే తిరిగొచ్చింది. నేను వెధవను రావ్! నాకసలు బుద్ధే లేదు.'

'అదేమిటి?' ఆత్రుతగా అడిగాను—

'అవును. చంద్రం అనే అబ్బాయి నాతోకూడా హైస్కూల్లో చదివాడు. చాల పేదవాడు. పాపం చాల కష్టపడి యస్. యస్. యల్. సి. చదివాడు. పి. యు. సి. లో చేరాననీ బాగుగా చదువుతున్నాననీ వారంరోజుల క్రితం నాకు లెటర్ రాశాడు. పాపం పేదవాడుకదా ఏం బాధపడుతున్నాడోనని నేను యాభై రూపాయిలు మనియార్డరు చేశాను. ప్చ్! తిప్పిపంపేశాడు. రావ్! స్నేహితులకు సహాయం చెయ్యటానికి కూడా నేను తగనా! అంత నీచుడ్నా నేను?' అతనికళ్ళల్లో నీటిపొర కన్పిస్తోంది— కంఠం గద్గదికమైంది.

అతని మాటలు వింటూ అతన్ని చూచేసరికి నేను కలవరపోయాను. ఏమిటిది? ఎందుకిలా ఫీలవుతాడు? తనసహాయం ఎవరో తిరస్కరిస్తే అంతగా తనెందుకు బాధపడాలి? అందరిలోకీ తనెందుకలా తెలిగ్గా ఊహించుకుంటాడు? ఇంతటి సున్నిత హృదయుడు ఈ పాడులోకంలో ఎలా మెలగగలడు? బహుశా ఈ 'ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్స్'తోనే అతనిలా బాధపడుతున్నాడేమో! ఆలోచిస్తూనే అతని వైపు చూశాను. అతను మౌనంగా ఆకాశం వైపు చూస్తున్నాడు—

'బాధపడకు గోపీ! ఈకాలం మరీ అంత సున్నితంగా ఆలోచిస్తూ కూర్చుంటే బ్రతకలేవు. కొంచెం కఠినంగా ఉండటం కూడా అలవర్చుకోవాలి. వెళ్దాం పద!

'ఏమిటో రావ్! మనస్సు ఎంత గట్టి చేసుకుందామన్నా నావల్ల కావటం లేదు. ప్రతి చిన్నవిషయాన్ని మైక్రోస్కోప్‌లో చూస్తూ బాధపడటం నా కలవాటైపోయింది. ఎంత ప్రయత్నించినా మార్చుకోలేక పోతున్నాను.' అతను మెల్లిగా లేచాడు. నేనూ అతనివెనకే నడిచాను.

రోజులు దొర్లిపోతున్నాయి. గోపి ఎక్కడికి వెళ్ళాలన్నా నన్ను పిలిచేవాడు. రానంటే బాధపడతాడు. అందుకే అతనెక్కడికి పిల్చినా కాదనకుండా వెళ్ళేవాడ్ని. మా స్నేహంచూచి అసూయ పడవాళ్ళు కూడా లేకపోలేదు.

ఒకరోజు గోపీ కాలేజికి రాలేదు. నేను కాలేజినుండి వచ్చేసరికి మామూలుగానే ఏదో ఆలోచిస్తూ కూర్చుని ఉన్నాడు.

'ఏమిటోయ్! దీర్ఘంగా ఆలోచిస్తున్నావ్?' అతని ప్రక్కగా వెళ్ళి కూర్చుంటూ అడిగాను.

అతను నావైపు వోసారి చూచి మరలా మౌనంగా తల వొంచుకున్నాడు. కొంచెం సేపాగి 'నువ్వు నాకో సలహా చెప్పాలి రావ్!' అన్నాడు నావైపు చూస్తూ.

'ఒక్క సలహా ఏమిటి—వంద చెప్తాను. ఏం కావాలి?' అడిగాను కొంచెం దగ్గరగా జరుగుతూ.

'ఆ! ఏం లేదు నేనొక అమ్మాయిని ప్రేమిస్తున్నాను. అందుకే...' మధ్యలోనే ఆగి నావైపు చూశాడు.

ఆమాటలతో నేనూ విస్తుపోయాను. 'నువ్వు ప్రేమిస్తున్నావా? అయితే యింకేం శుభస్య శీఘ్రం—త్వరగా కానీయ్! వెంటనే ముహూర్తం చూచి మాకో స్వీట్ పడేయ్!' అన్నాను అతని భుజం తడుతూ.

'అది కాదు రావ్, ఆ అమ్మాయిని పెళ్ళి

చేసుకోవటం మా అమ్మకూ నాన్నకూ ఇష్టంలేదు—అందుకే...'

'అదేమిటి బ్రదర్? నువ్వింకా బి.సిలో ఉన్నావ్. ఇది 20 వ శతాబ్దం. పెళ్లి చేసుకునేది నువ్వుకాని, మీనాన్న కాదుగా...'

'రావ్!' మధ్యలోనే అతని కంఠం ఖంగు మంది. మరలా తమాయించుకుని 'నాకది చాతకాదు రావ్!' అన్నాడు.

'అంటే మీ నాన్నమాట కాదనటానికి నీకు భయమా?'

'లేదు. కాని, వాళ్ళమనస్సు బాధ పెట్టటం నాకిష్టం లేదు. నాసుఖంకోసం వాళ్ళను వేదనకు గురి చెయ్యలేను —' అన్నాడు నొసలు చిట్లించి, తల అడ్డం తిప్పుతూ.

'అయితే నువ్వు ప్రేమించటమెందుకూ? ఏ గొడవా లేకుండా వాళ్ళకు నచ్చిన అమ్మాయి మెళ్లో తాళికట్టి, లక్షణంగా కాపురం చెయ్!·సరేనా?'

'అదికాదు రావ్! పోనీ, నువ్వే నా పరిస్థితిలో ఉంటే ఏం చేసేవాడివో చెప్పు?'

'ఏం లాభం నలాగ నువ్వెప్పటికీ చెయ్యలేవు. నేనైతే ఏం చేస్తానో చెప్పనా? మా నాన్నతో ఈ విషయం చెప్పేస్తాను. కాదన్నాడా, రిజిస్ట్రార్ ఆఫీసుకెళ్ళి వెంటనే పెళ్ళి చేసుకుంటాను. హాయిగా హనీమూన్ వెళ్ళి, తిరిగివచ్చిన తర్వాత ఆశీర్వదించమని నాన్న వద్దకు వెళ్తాను తెల్సిందా?'

'అయితే నావల్లకాదు. నేనలా దిప్పటికీ చెయ్యలేను. అది నా చాతకాని పని.' విన్పించీ విన్పించకుండా మనస్సులోనే గొణుక్కుంటూ లేచాడు.

పరీక్షలు దగ్గరయ్యేకొద్దీ చదువులో మునిగిపోయ్యాము. సుమారుగా వ్రాశామన్న తృప్తితోనే పరీక్షలు గడిచిపోయాయి. శలవులకు ఇంటికి వెళ్ళటానికి రెడీ అవుతున్నాము.

గోపీ నావద్దకువచ్చి 'రావ్! ఈరెండు నెలలూ నువ్వు లేకుండా ఎలా గడపను? నాకేం తోచటం లేదు. పోనీ శలవుల్లో ఇక్కడే ఉండిపోదామా?' అన్నాడు.

అతని అమాయకత్వానికి నాకు నిజంగా జాలేసింది.

'అయితే నేను లేకుండా యస్. యస్. యల్. సి. వరకు ఎలా చదివావు? నేను నీతోనే జీవితాంతం ఉంటాననుకున్నావా?'

నవ్వుతూనే అన్నాను.

ఆమాటతో గోపీ చిన్న బుచ్చుకున్నట్లుంది. నావైపు అదోలా చూస్తూ అన్నాడు 'నువ్వుకూడా నన్ను హేళన చేస్తావా? పోనీలే!' విసురుగా అక్కడినుంచి వెళ్ళిపోయాడు.

ఆరోజు మే మిద్దరం విడిపోయేప్పుడు గోపీ నిజంగానే ఏడ్చాడు. కన్నీళ్ళు చంపలమీదుగా జారిపోతున్నాయి. అతన్ని చూచేసరికి నేనూ అదోరకంగా ఫీలయ్యాను. అతను స్వగ్రామం వెళ్ళిపోయాడు—

ఊరికి వెళ్ళిన వెంటనే గోపీ ఉత్తరం వ్రాశాడు. అలా రెండురోజులకొక ఉత్తరం చొప్పున వ్రాస్తుండేవాడు. నేను జ్ఞాపకం వచ్చినప్పుడల్లా అతనికి దుఃఖం వస్తుందని వ్రాశేవాడు. నివ్వెప్పుడు నన్ను కలుసుకుందామా అని ఉందట. అసలు ఏవరికైనా ఉత్తరాలు వ్రాయాలంటే అతని కెక్కడలేని సరదా. ఆ శలవుల్లో చాలా ఉత్తరాలు రాశాడు. ప్రతి ఉత్తరంలోనూ ఎంతో ఆప్యాయత చూపేవాడు. నేనూ వాయిదాలు వేసుకుంటూ నే గడిపి ఆఖరకు నాక్షేమ సమాచారాలు తెలుపుతూ ఓ ఉత్తరం వ్రాశాను.

మేమిద్దరం ఆర్డినరీగా పాసయ్యాము. నేను మాత్రం ఆర్థికంగా చదివే శక్తిలేక అంతటితో చదువుకు స్వస్తిచెప్పి, ఉద్యోగాన్వేషణకు ఉద్యుక్తుడ నయ్యాను.

స్నేహం

గోపీకి డొనేషన్ కడితే మెడిసిన్‌లో సీటొస్తుందట. ఆ విషయం చెప్పి వెళ్ళాలని ఒకరోజు వచ్చాడు. 'కంగ్రాచ్యులేషన్స్' చెప్పి నా సంతోషాన్ని వ్యక్తం చేశాను. నేను చదువు మానేసినందుకు గోపీ చాల బాధపడ్డాడు. మరుదినం కాలేజీలో చేరవలెనని చెప్పి ఆరోజే బయల్దేరాడు. ఆ రాయకంగా నావైపు చూస్తూ 'నన్ను మర్చిపోవుకదూ?' అన్నాడు.

'శ్రీమంతుల బిడ్డవు. అందులోనూ పెద్దడాక్టరు కాబోయేవాడివి. నీవు నన్ను మర్చిపోతావేమోగాని, నేను మర్చిపోగలనా?' అన్నాను నవ్వుతూనే.

ఆమాటతో అతను గంభీరంగా తయారయ్యాడు. 'రావ్! నువ్వు నన్నర్థం చేసుకున్న దింతేనా? పర్వాలేదులే! నువ్వు మర్చిపోయినా, నిన్ను మర్చిపోనుగా!' అన్నాడు. అప్పుడే అతను వెళ్ళిపోయాడు.

నేనూ బ్రతుకుతెరువు కోసం గుమాస్తాగిరిలో తలదూర్చాను. అప్పుడప్పుడూ గోపీ వద్ద నుంచి ఉత్తరాలు వస్తూనే ఉన్నాయి. నాకు తీరికైనప్పుడల్లా గోపిని గూర్చిన ఆలోచనలతో మనస్సు నిండిపోయేది.

గోపీ మెడిసిన్‌లో చేరి రెండు సంవత్సరాలు గడిచిపోయాయి. సుమారు సంవత్సరంనుండి అతనివద్దనుండి ఉత్తరం రాలేదు. ఒకరోజు గోపీ క్షేమ సమాచారాలు తెలుసుకుందామని నేనే ఉత్తరం వ్రాశాను. కాని, ఎన్నిరోజులు ఎదురు చూచినా అతనివద్దనుండి రిప్లై రాలేదు. ఒకవేళ చదువులో మునిగిపోయి, తీరికలేక వ్రాయలేదేమోనని నన్ను నేను సరిపెట్టుకున్నాను.

*   *   *

కాలగర్భంలో కొన్ని సంవత్సరాలు కరిగిపోయాయి.

ఆ రోజు సాయంకాలం ఆరుగంటలైంది. ఆఫీసునుండి హడావుడిగా ఇంటివైపు నడుస్తున్నాను. కొంచెందూరంలో పార్కులోంచి బయటికి వస్తున్న వ్యక్తివైపు చూచి ఆగాను. అతను ముమ్మూర్తులా గోపీలాగానే ఉన్నాడు. బాగా పరీక్షించి చూశాను. సందేహంలేదు—అతనే! నా స్నేహితుడు గోపీయే.! అతని పక్కనే ఎవరో అందమైన అమ్మాయి ఉంది. వాళ్ళిద్దరూ నవ్వుతూ మాట్లాడుకుంటూ నడుస్తున్నారు. ఒకవేళ గోపీకి పెళ్ళైందేమో! ఆమె అతని భార్య కాబోలు. పెళ్ళి అయిఉంటే తనకు తెలియపరచకుండా ఉంటాడా? ఏమో? ఇప్పుడు తన నిక్కడ చూచి గోపీ ఎంతో సంతోషపడతాడు. 'ఎన్నాళ్ళకు చూచాను రావ్!' అంటూ కౌగలించుకుంటాడు కాబోలు. ప్రక్కనున్నామెకు తనను పరిచయంచేసి, తనను గురించి, తమ స్నేహాన్ని గురించి ఆమెకు గొప్పగా చెప్పబోతాడు. ఇంటికి రమ్మని తనను బలవంతం చేస్తాడేమో! తనను వివాహానికి ఆహ్వానించలేకపోయినందుకు చాల ఫీలవ్వబోతాడు. 'ఛ! ఛ! దాందేముంది. ఫర్వాలేదులే!' అనెయ్యాలి. ఆలోచిస్తూనే అతనివైపు గబగబా నడుస్తున్నాను. అప్పటికే వాళ్ళు పార్కు ప్రక్కగా ఉన్న కారువద్దకు గావటంచూచి, ఇక లాభంలేదని గట్టిగా 'గోపీ' అంటూ కేకేసి. చప్పుడు చరుస్తూ ఒక్కపరుగులో అతనివద్దకు వెళ్ళాను.

గోపీ మెల్లగా తల ప్రక్కకు త్రిప్పి నావైపు చూశాడు. నన్ను ఆ పాదమస్తకం ఓసారి పరికించి, ప్రయత్నపూర్వకంగా చిరునవ్వు నవ్వుతూ 'ఓ! మీరా?' అన్నాడు మెల్లగా.

అతని ప్రక్కనున్నా అమ్మాయి 'హ్యా'



లో జంతువును చూసినట్లుగా నావైపు వింతంగా చూస్తోంది.

నా కాళ్ళక్రింద భూమి కదిలినట్లనిపించింది. చేతిలో ఉన్న ఫైలు చప్పుడు లేకుండా జారిపోతుంటే గట్టిగా పట్టుకున్నాను.

'మీరిప్పుడేం చేస్తున్నారు?' కారు డోర్ తీస్తూ ముభావంగా నావైపు చూచి అడిగాడు.

అతినిలోని ఐశ్వర్యపుటహం 'లావా'లా పొంగి నన్ను నిలువునా ముంచేస్తున్నట్లనిపించింది.

నాకేమీ చెప్పాలనిపించలేదు. చటుక్కున వెనక్కు తిరిగి వడుస్తూనే ఏదో చెప్పాను. గోపి కారు దుమ్ములేపుకుంటూ నా ముందు నుంచి దూసుకుపోయి కొంతదూరంలో ఆగింది. కారులోంచి గోపీ క్రిందకుదిగి, ప్రక్కనే ఇంకో కారులో ఉన్న వ్యక్తితో నవ్వుతూ ఏదో మాటాడుతున్నాడు.

'రేపు మా డిన్నరుకు మీరు తప్పక రావాలి. లేకుంటే నాకు చాలా బాధగా ఉంటుంది.' ఈ మాటలు మాత్రం కొద్ది కొద్దిగా వినిపించాయి — అది గోపీ కంఠం — కారు కదిలిపోయింది.

అంతా చూచి చిన్నగా నవ్వుకున్నాను. ఒకప్పుడు లోకమంటే ఏమిటో గోపీకి తెలీదనుకున్నాడు తను — కాని నిజంగా తనకే తెలిదేమో! తను కలలు కన్న గోపీ ఇతనేనా? మనస్సు మూగగా ఏడిచింది.

ఆ తర్వాత కొన్ని రోజులకు తెలిసింది. గోపీ ఇక్కడే గవర్నమెంటు హాస్పిటల్‌లో అసిస్టెంటు సర్జన్‌గా పనిచేస్తున్నాడట. అతని ప్రక్కనున్నామె అతని భార్యేనట. తల్లి దండ్రులనుకాదని ప్రేమించిన అమ్మాయినే పెళ్ళి చేసుకున్నాడట — ఆరోజు గోపీ డిన్నరుకు బలవంతం చేస్తుండినది వాళ్ళ హాస్పిటల్ చీఫ్‌సర్జన్ గారినట —

గోపీని తలచుకుంటే జాలేస్తుంది — పాపం — ఒకప్పుడు తనకోసం ఏడ్చాడు — కాని ఇప్పుడు......?

'నా గోపీని చల్లగా చూడు భగవాన్!' మనస్సులోనే దేముణ్ని ప్రార్థించాను. అంత కన్న అతనికి నేనేం చెయ్యగలను? — ●

ఏది చక్కదనం? —



బులుసు వేంకటరమణయ్య — ధర్మపథం

అవయవాలన్నీ పొందికగా కుదిరి రూపం మనస్సును ఆకర్షించి నట్లయితే అది చక్కగా ఉన్నట్లు అనుకుంటాం. కళ్ళకు బాగా కనబడి హృదయాన్ని ఆకర్షించేదే చక్కదనమని అందరూ ఒక నిర్ణయానికి వస్తారు.

కాని, నిజమైన చక్కదనం ఏదని బాగా ఆలోచిస్తే ఇలా అనుకోవడం సరి కాదని తోస్తుంది.

ఒకమనిషి చక్కని రూపంకలిగి, మంచి దుస్తులు వేసుకుని ఎంతో ఆర్భాటంగా కనబడవచ్చు. ఆవ్యక్తితో సంభాషిస్తే ఆమనిషి చదువుకున్నవ్యక్తి కాకపోవడంవల్ల, నిర్గంధ కుసుమమని తెలియగా — ఆ వ్యక్తిపై ఉండే అభిప్రాయం మారిపోతుంది. గౌరవం తగ్గిపోతుంది.

వికారపురూపు కలవారిని చూస్తే అసహ్యభావం కలిగినా, ఆట్టివారు బాగా చదువుకున్నవారని తెలిసిన తర్వాత వారిపై గౌరవం ఏర్పడుతుంది.

కోకిల చూడటానికి అందంగా ఉండే పక్షికాదు. కాని దానికంఠ మాధుర్యాన్ని బట్టి దానికి గౌరవం వచ్చింది. అందరూ దాన్ని మెచ్చుకుంటారు.

ఈ విధంగానే స్త్రీలకు శరీర సౌందర్యం ప్రధానం కాదు. ఎంత అందంగా ఉన్నా పతివ్రతకాని యువతిని అందరూ నిందిస్తారు. అందవికారంగా ఉన్నా ఉత్తమురాలై పాతివ్రత్యం పాటిస్తున్న మహిళను మిక్కిలి గౌరవంతో చూస్తారు.

ఈ విధంగానే అరణ్యాలలో వుండి తపస్సు చేసుకుంటూవున్న మహాశక్తి సంపన్నులైన మునులకు ఇతరులను శపించే సామర్థ్యంఉన్నా కోపంతో ఉద్రిక్తులై శపించడం తగదు. శపించడంవల్ల తపోబలం క్షీణించడమే కాకుండా అపఖ్యాతి కూడా కలుగుతుంది. వారికిఉండే చక్కదనం ఒక్క శాంతమే. వారు గడ్డాలూ మీసాలూ పెంచుకుని వ్రేలని జడలతో ఉపవాసాదులవల్ల కృశించిన దేహంతో వికృతంగా కానవచ్చినా, వారియందున్న క్షమాగుణంవల్లనే అందర్నీ ఆకర్షిస్తారు.

ఈ కారణంవల్లనే ఈ శ్లోకం ఏర్పడింది.

'కోకిలానాం స్వరోరూపం
పాతివ్రత్యంతు యోషితామ్
విద్యారూపం విరూపాణాం
క్షమారూపం తపస్వినామ్'

కోయిలలకు వాటిస్వరమే చక్కదనము! స్త్రీలకు పాతివ్రత్యమే అందాన్ని చేకూరుస్తుంది. వికారరూపం కలవారికి వారి విద్యయే చక్కదనాన్ని కలిగిస్తుంది. తపశ్శాలులగు మహామునులకు శాంతగుణమే శోభను కలిగిస్తుంది — అని దీని అభిప్రాయం.

ఈ అభిప్రాయాన్ని ఎవ్వరూ కాదనలేరు. ●



2

మీనాక్షి అత్తగారు నరసమ్మ జపం పూర్తయే సరికి పన్నెండయింది. ఆవిడ రుద్రాక్షమాలని దేవతార్చన గూట్లోపెట్టి, శివాలయం ఉన్నవైపుగా తిరిగి 'తండ్రీ పరమేశ్వరా, రక్షించు రక్షించు' అని నమస్కారం చేసింది.

'వడ్డించనా అత్తయ్యా' అంది మీనాక్షి చల్ల చిలుకుతూ.

మీనాక్షి మాట పూర్తి కానేలేదు.

'ఒసే మీనాక్షి, ఇట్లారా చూడిక్కడ. రామ, రామ! ఇవన్నీ అంటచిందులేగా. రామి ఇట్లానేగా వెళ్ళింది. ఈ మైలకూడు తిని గుండె ఆగిపోవాలనే నీ ఉద్దేశ్యం?'

మీనాక్షి తలవంచుకుని చూసింది.

'ఛీ, ఛీ, ఈ దరిద్రపు కొంపలో సుఖపడ్డది ఏడుస్తేగా. ఇప్పటికి పన్నెండయింది. కాసిని నాలుగు మెతుకులు కొరికి అట్లా సుభద్రమ్మగారింటికి పోయి అట్నుంచి పురాణానికి తగలబడదాం గదా అనుకున్నా. అనుకున్నవన్నీ ఎక్కడ జరుగుతయి ఈ కొంపలో. ఈ దిక్కుమాలిన చేతో చేసిన ఏపని సక్రమంగా జరిగి ఏడ్చింది గనుక. అందుకనే మంచి వంశమో అని మొత్తుకున్నది. కులమింటి పిల్లని తెచ్చుకుంటే మంచి బుద్ధులు వస్తయి.' నరసమ్మగారి కోపం తారస్థాయి నందుకున్నది.

మీనాక్షి జవాబు చెప్పలేదు.

అసలు నిజానికి అక్కడ అంటచిందులేమీ లేవు.

'అట్లా నిలువు గుడ్లేసుకుని చూస్తావేం? వెళ్ళి స్నానం చేసి తగలడు. మైపరు పెట్టుకుని ఊరగాయ వేసుకుని నువ్వెప్పుడు నాకు వండి పెడతా . నా ఖర్మకి ఒకళ్ళుపడేదేముంది?'

మీనాక్షికి అసలే నీరసంగా వుంది. పైపెచ్చు మనసు బాగాలేదు.

రాజశేఖరమన్నయ్య పెళ్ళి విన్నటితో ఆయిపోయి వుంటుంది. స్వయంగా వచ్చాడన్నయ్య తీసుకు వెళ్ళటానికి. కాని పోనిస్తేనా?

'పెళ్ళినాటికి ఇద్దరూ వస్తార్లే నాయనా.' అంది నరసమ్మ.

పెళ్ళి రెండురోజులుందనగా ఈ ప్రస్తావన తెచ్చేసరికి నరసమ్మ ఇంట్లో అగ్ని వర్షం కురిపించింది.

మామగారు శివనాథం చెయ్యివేసుకున్నంత పని చేశాడు.

వాళ్ళు తిట్టిన తిట్లు తల్చుకుని 'ఎందుకు తెచ్చానా ఈ ప్రస్తావన?' అని బాధపడింది. ఆ బాధతోనే రామి ఇటు వచ్చేది చూడనేలేదు.

'ఇంకా నిలబడ్డావేం? వెళ్ళు.'

మీనాక్షికి తప్పలేదు.

లేచి పెరట్లోకి వెళ్ళింది. పైన ఎండ మాడుస్తున్నది. క్రింద కాళ్ళు కాలుతున్నయి.

పైగా ఎందుకో ఒళ్ళు తూలుతున్నది.

ఈ మిట్ట మధ్యాహ్నం వేళ తలనిండా స్నానం చేయకూడదంటుంది అమ్మ.

మీనాక్షికి కళ్ళ నీళ్ళువచ్చాయి.

ఇరవై రెండేళ్ళకే తన ఆశలు ఛిన్నాభిన్నమైపోయినయి!

ఇప్పుడు మళ్ళీ వంట చేయాలి. ఆవిడ తిన్నాక తను తినాలి.

ఇవ్వాళ నక్షత్ర దర్శనమౌతుంది. అనుకుంది మీనాక్షి.

మీనాక్షి స్నానంచేసి, వచ్చేసరికి నరసమ్మ అంతకు క్రితం రోజు కూతురికోసరం చేసిన సున్నుండలు తిని మంచినీళ్ళు త్రాగుతున్నది.

మీనాక్షి వంట ఇల్లంతా కడిగి మళ్ళీ విస్తరిచేసి అన్నానికి పెట్టింది.

నరసమ్మ గడపమీద తలపెట్టుకుని పడుకుంది.

అన్నం వండి వేరే కూర చేసేసరికి రెండు గంటలుకొట్టింది.

'రండత్తయ్యా' అంది మీనాక్షి

'ఏం రాను. నీ వంట కాదుగాని నా ప్రాణం పోయేట్లుంది. ఏం నయం చస్తుంది?' అన్నది విస్తరి ముందు కూర్చుంటూ.

నరసమ్మ భోజనమై తను చేయబోయే సరికి రెండున్నర కావచ్చింది.

మీనాక్షికి పై ప్రాణం పైన పోతున్నది. కళ్ళు తిరుగుతున్నాయి. దానికి తోడు ఆకలి దహిస్తున్నది. కాని తినబోతే నయించలేదు. కడుపులో వికారంగా వుంది. తల బద్దలై పోతున్నది. త్వరత్వరగా వంటిల్లు కడిగేసి పోయి పడుకుంది.

నరసమ్మ, శివనాథం పురాణానికి వెళ్ళారు.

ఇంట్లో ఎవ్వరూ లేరు.

ఈ ఏకాంతంలో నిశ్శబ్దంలో మీనాక్షి గుండె చెరువయ్యేలా ఏడ్చింది. ఆ కన్నీటిలో గతము కరిగిపోయింది. ఆ కన్నీరు కథలు చెప్పింది.

* * *

ఈ ఇంట్లో అడుగుపెట్టి నాలుగేళ్ళయింది. ఈ నాలుగేళ్ళ నుంచి ఈ ఇంటికి చాకిరి చేయటంతోనే సరిపోయింది. ఈ ఇంట్లో అందరికీ మీనాక్షి అంటే ఒక బానిస. స్వతంత్రం లేదు. మామగారికి మామగారు చండశాసనుడు. ఈనాటికి శంకరం అయనంటే హడలిపోతాడు. నరసమ్మగారి ప్రతాపం జగద్విదితం. ఆవిడ నోటికి చేతికి కూడ బ్రేకులు లేవు. నిజం

చెప్పాలంటే ఆవిడ నోటికి శివనాధన్నే జపిస్తూ వుంటాడు. అయితే కోడల్ని దండించే విషయంలో ఇద్దరూ ఒకటే అవుతూంటారు.

ఈ నాలుగేళ్లలో ఏనాడు సుఖ పడింది? శంకరం ఏ పని చేసే యంత్రం. ఆ మాటకొస్తే తనూ అంతే. ప్రొద్దున్న తొమ్మిదిన్నర కావటంతోనే వంటింట్లోకి వచ్చి, పీట వాల్చుకుని కంచం పెట్టుకుని కూర్చుంటాడు. అతను పెట్టమంటాడేమో అని ఎదురు చూస్తుంది మీనాక్షి. కాని ఆ ఆప్యాయత, సరదా చూపించే సమయమా అది? అతని మనస్సు హాల్లో గడియారపు 'టిక్ టిక్'ల మీదే నిమగ్నమై వుంటుంది.

'వాడలా కంచం పెట్టుకుని కూర్చుంటే కనపడటం లేదూ? వాడికింత తగలెయ్యి తిని పోతాడు.' అంటూ అరుస్తుంది వరసమ్మ. మీనాక్షి గ్రుడ్లనీళ్లు గుడ్లలో కుక్కుని వడ్డిస్తుంది.

నాలుగు మెతుకులు నోట కొట్టుకుని అతను ఆఫీసుకు పరిగెడుతాడు.

ఇక అక్కడ్నుంచి ప్రారంభం!

కూరలో కాస్త కారం ఎక్కువైతే 'నేనేం కారం తిని చావాలనా నీ ఉద్దేశ్యం? ఎవరు తినగలరు ఈ కారం? నీ నాజూకు వంటలు చేసి మమ్మల్ని చంపదలుచుకున్నావా ఏం?'

ఆ మరునాడు కారం తక్కువేసింది.

'రామరామ, వంట చేతకాని మొద్దువి. ఈ చప్పిడి కూర లెవరు తింటారు? తగలబడినట్లే వుంది వంట. ఇన్నేళ్ళయినా వంట రాకపోతే ఇంక ఎప్పుడు నేర్చుకు చచ్చేది? మా కర్మకాలి నిన్ను తెచ్చుకున్నాముగాని ఏ గుది బండిని మా వాడికి కట్టుకున్నాం. ఎంత సుఖపడేవాళ్ళము! చూస్తూండు నీ ముందరే మా వాడికి రెండో పెళ్ళి చేయకపోతే? నాలుగేళ్ళయింది వో పిల్లా—పీచా అబ్బే, చేసుకున్న వారికి చేసుకున్నంత మహదేవ!'


ఈ మాటలతో బొప్పికట్టి పోయింది మీనాక్షి మనస్సు.

అసలు శంకరం తనవాడయితే బాధ ఉండకపోను. కాని అతను తనవాడు కాదు. ఆ మాటకొస్తే ఎవరివాడు కాదు. అతనిది వో విచిత్ర ప్రకృతి.

సాయంత్రం ఆఫీసునుంచి రాగానే పేపరు తీసుకుని కూర్చుంటాడు. భోజనానికి పిలుపు రాగానే వస్తాడు. భోజనమయి కావటంతోనే నిద కుపక్రమిస్తాడు.

మీనాక్షి పనులు తెమల్చుకుని వెళ్లేసరికి శంకరం అలిపి గాఢనిద్రలో వుంటాడు. మీనాక్షికి దాదాపు రోజూ ఇదే అనుభవమవుతూ వుంటుంది, ఈ అనుభవం ఆమె హృదయాన్ని కాల్చేస్తుంది.

ఎంతో ఆవేదన గుండెలో దాచుకుని వస్తుంది మీనాక్షి. అతనువచ్చి తనను వోదారుస్తాడని ఆశిస్తుంది. ఆమాత్రం ఆశపడటం అసహజమేమీ కాదు. ఆవేదనైనా, ఆనందమైనా అప్పుడు పంచుకుంటేనే అందం. కాని ఆమెది 'వేటకాడు చూడని కన్నీరు.' (ఆదరణకి గాని నిరాదరణకిగాని అతను అప్పుడు ప్రతుడు.) తలితండ్రులు నూరిపోసిన వి



హీనత అతని నరనరాల్లోను జీర్ణించుకు పోయింది. అందుకే ఇన్నాళ్ళ రెక్కలు వచ్చి ఎగరగలిగే స్థితిలో వుండి కూడ ఎగరలేదు. ఎగరలేవేమోనని అతని భయం. ఎగరటానికి ఎలాంటి ప్రయత్నము చేయడు. ఏపని ఇచ్ఛతో చేయలేదు. అతనికి మనస్సు లేదు. తృష్ణలేదు. తృప్తిలేదు. ఒకవిధ మైన జీవితానికి అలవాటుపడిన జీవి అతను. దానికి నిర్వచనం లేదు.

అమాయికంగా నిద్రపోయే భర్త ముఖం చూసి విలవిల్లాడి పోతుంది మీనాక్షి మనస్సు. జాలితో దహించుకు పోతుంది హృదయం. ఆకాంక్షలు పాలలా పొంగి అణగారిపోయే కోరికలు, ఎన్నో ఆశించి ఏవి అందక ఏడిపించే ఆశలు, అవమానాన్ని సహించలేక గుండెకరిగి రక్తంలా కారే కన్నీరు. వీటన్నిటిని ఆమె స్త్రీత్వమే సహిస్తూ వచ్చింది. అతని హృదయం మీద పడుకుని ఆమె ఎన్ని కన్నీళ్ళు కార్చిందో అతనికి తెలియదు. ఏనాడు తన గుండెలమీద కన్నీటి చారికలను అతను చూసుకోలేదు. నిజం చెప్పాలంటే ఆసంగతి తెలియటం అతని కిష్టంలేదు. ఒకవిధంగా భార్యముఖం దీనంగా వుండటం సహించలేడు. నిద్రాదేవి అతన్ని కరుణించింది. ఆమె కన్నీరు చూడలేక పోదార్చే ధైర్యంలేక ఆమె వచ్చేసరికే నిద్ర పోతున్నాడని మీనాక్షికి తెలియదు. ఆమెదృష్టిలో అతను ప్రాణంవున్న శిల.

కనీసం భార్యకు పూలు తేవాలని కూడ తెలియదు అతనికి. ఒకవేళ వున్నా ఆమాత్రం ధైర్యం లేదు. అతను పెరిగిన వాతావరణం అది.

ఒకనాటి సంఘటన ఇంకా కళ్ళల్లో మెదులుతుంది మీనాక్షికి.

పెళ్ళయిన కొత్తల్లో కాబోలు ఒకసారి అడిగింది పూలు తెమ్మని.

శంకరం భార్య ముఖంలోకి ఒకసారి చూసి 'అలాగే' అన్నాడు.

'నాన్నా' అన్నాడు తండ్రి దగ్గరకు వెళ్ళి.

తండ్రి పుత్రుడు వైపు చూసి 'ఏం?' అన్నాడు.

ఆ కంఠస్వరానికే బెదిరిపోయాడు శంకరం. అయినా ఎక్కడో హృదయాంతరాళంలో పూలు తేవాలని వుందేమో, నిలువ

అమృత కలశం

దొక్కుకున్నాడు.

'నో పావలా కావాలి.'

ఎప్పుడు పుత్రరత్నం ఇంత ధైర్యంగా డబ్బులు అడగలేదు. ఒకనాడు డబ్బు అడిగితే వీపు వాచేటట్లు కొట్టాడు. అది మొదలుకొని ఎప్పుడూ అడగలేదు. ఆ దెబ్బలు మరిచిపోయినాడా? ఈ రోజు వీడి కెంత ధైర్యం? భార్య ఏమన్నా హితబోధ చేసిందా? ముందరే జాగ్రత్త పడకపోతే లాభం లేదు.

'ఎందుకు?' అన్నాడు శివనాథం ముఖం చిట్లించి.

శంకరం తటపటాయించాడు.

'ఎందుకురా?'

'మీనాక్షికి పూలు కావాలిట'

ఆవేశంగా బాంబు పేలినట్లు లేచాడు శివనాథం. అదేమో అపచారమైనట్లు.

'ఓ మీనాక్షమ్మ తల్లీ' అన్నాడు ఇల్లెగిరి పోయేటట్లు.

మీనాక్షి తలుపు చాటునుంచి అంతా

జ్ఞాపకం ఉంచుకోండి!

తడి మూకుడులో నెయ్యి వెయ్యకండి. చిటపట పేలుతుంది. పొడిగా తుడిచాకే పొయ్యి మీద పెట్టాలి.

ఏదేనా వేయించడానికి ముందు నూనె బాగా కాగనివ్వాలి. నూనెమీద బాగా పొగలు వస్తూ వుండాలి. అప్పుడు వేడి తగ్గించి వేయ దల్చుకున్నది నూనెలో వేయాలి. నూనె పొంగిపోదు.

వేపుడు పదార్థాలు గిన్నెలో తీయడానికి ముందు ఏ బ్లాటింగు పేపరుమీదో ఓసారి గుమ్మరిస్తే—నూనె ఎక్కువగా చేయికి అంటుకోదు.

వండే వంట అడుగంటితే అంతా పారవేయనక్కరలేదు. పైపైది తక్షణం వేరే పాత్రలోకి తీసేయాలి. అప్పుడు అంతటికీ మాడు వాసన రాదు.

వంటొచ్చిన ఏఆడదీ అస్తమానూ పెనాలూ బూర్లమూకుడులూ కడగదు. పొయ్యిమీద ఉండగానే నాలుగు ఉప్పురాళ్ళు వేసి అవి చిటపట లాడుతున్నప్పుడు ఏ న్యూస్ పేపరుతోనో తుడిచేస్తే చాలు శుభ్రంగా కొత్తగా తయారవుతాయి. —శై రా.

వింటూ వున్నది.

'ఇదంతా ఏమిటమ్మా? సంసారుల కొంపా సానుల కొంపా? పూలు తేవటం పెట్టుకోవటం ఏనాడన్నా ఎరుగుదువా? ఇంటికొచ్చిన కోడళ్ళు అణిగిమణిగి చాకిరి చేస్తూ చచ్చినట్లు పడివుండాలి కాని పౌడర్లు, చాకర్లు, పూలు, గిలు— భోగం దానిలా అలంకరించుకుని బజార్లో ఊరేగాలంటే కుదరదు. ఇంకా మీది మంచి వంశమనుకున్నావే. ఇలాంటిదానివని తెలిస్తే చేసుకోకపోదునే. మీ ఇంట్లో ఏట్లావున్నావో గాని మా యిళ్ళలో ఇవన్నీ పనికిరావు తల్లీ. హవ్వ! అప్రతిష్ఠ! ఇంకా నయం. ఈ వెధవగాడు తెచ్చిపెట్టలేదు. ఆడపిల్లలను ఇష్టం వచ్చినట్లు గాలికి వదిలితే ఏట్లా పెరుగుతారు? ఈ బుద్ధులు రాక ఏ బుద్ధులు వస్తాయి. ఇలాగే కొంపలు దివాలా అయి శంకరగిరి మాన్యాలుపట్టేది.'

మీనాక్షి వినలేక లోపలికి వెళ్ళిపోయింది.

శంకరం స్థాణువై నిలబడిపోయాడు. అతనిలో కొద్దిసేపటి క్రితమే వెలిగిన చైతన్యదీపం ఆరిపోయింది. అతని కళ్ళల్లో దీనంగా చూసే మీనాక్షి నిలిచింది. శివనాథం తన మాటలు ఎవరూ వినటంలేదని గ్రహించి ఆపాడు. అదీగాక ఆయనకు ఆయాసంకూడ వచ్చింది.

కాని ఆయన వదిలిన భాగాన్ని సరసమ్మ అందుకుంది.

'ఏమనుకుంటే ఏం లాభం? నేను మొదట్నించి మొత్తుకుంటూనే వున్నా. వంశమో వంశమోనని. నామాట వినిపించుకున్న దెవరు? చేసుకున్న వాళ్ళకి చేసుకున్నంత. తప్పేదేముంది? అనుభవించవలసింది అనుభవించు. తనా చెడింది చాలక వీడ్ని చెరుస్తుంది. ఇవ్వాళ పూలు తెచ్చి పెట్టమంటుంది. రేపు చెప్పులు మొయ్యమంటుంది. ఇంత అధముడివేంరా శంకరం? తులసి వనంలో గంజాయి మొక్క మొలిచింది. చేతులు కాలాక ఆకులు పట్టుకుని ఏం లాభం? దిక్కుమాలిన వాళ్ళు ఎందరిని అడిగినా మంచి వంశమనే చెప్పారు. వీళ్ళ ఏడుపు మండ.' మీనాక్షి కి అన్ని వినపడుతూనే వున్నాయి. ప్రతిమాట శూలంలా గుచ్చుకుంటునే వున్నది.

'అక్కా' అంటూ పిలిచింది. ఆమెనే పోదార్చేందుకు తల్లి దగ్గరలేదు. తల్లి

మీరు 1939 సం॥ ముందుగా జన్మించిన వారైతే యీ అడ్వర్టయిజుమెంటును పూర్తిగా చదవండి




30 ఏళ్లకు పైబడిన వారిలో 10 మందిలో 9 మందికి కేశములు వూడి పోతాయి...కాని వారికి తెలియదు.

మీరు ఆ 9 మందిలో ఒకరైతే, ఈరోజే శుద్ధ సిల్వ్రిక్రిన్ వాడుట ప్రారంభించండి.

మీ జుట్టును గట్టిగా దువ్వుకోండి. మీ దువ్వెన్నలోకి జుట్టు వస్తే, మీ జుట్టు వూడిపోతోందన్న మాట. ఈ రోజే శుద్ధ సిల్వ్రిక్రిన్ వాడుట ప్రారంభించండి.

శుద్ధ సిల్వ్రిక్రిన్ జుట్టు రాలుటను ఆపుతుందని ఋజువు ఆరోగ్యకరమైన కేశములకు, కావలసిన 17 ఎమినో-ఏసిడ్స యొక్క సాటిలేని కలయికయే శుద్ధ సిల్వ్రిక్రిన్. అది కేశ మూలములలోనికి లోతుగా త్వరగా చొచ్చుకొని పోతుందని ఒక నోబెల్ బహుమాన సిద్ధాంతము ఋజువు పరుస్తోంది. అల్లాగ చేయుటవలన, శుద్ధ సిల్వ్రిక్రిన్ ప్రకృతి సిద్ధంగా మీ కేశ పోషణ వసరములలోని లోపములను పూరించును. శుద్ధ సిల్వ్రిక్రిన్ నిరంతరము వాడుట వలన, అది జుట్టును బలపరచి ఆరోగ్యవంతమైన జుట్టు పెరుగుటకు తోడ్పడును.



సిల్వ్రిక్రిన్ ఎలా పని చేస్తుంది?



1. ఒక శుద్ధ సిల్వ్రిక్రిన్ బొట్టు పెద్దదిగా చేసి చూపబడింది. సిల్వ్రిక్రిన్ శరీరము నుండి పుట్టు ప్రకృతి సిద్ధమైన తల నూనెను పూరించి 17 ఎమినో—ఏసిడ్‌ల సాటిలేని కలయిక.

2. ఎమినో—ఏసిడ్‌లు, జుట్టుయొక్క ప్రకృతి సిద్ధమైన పోషక పదార్థముల లోపము జుట్టు వూడుటకు, అనారోగ్యకరమైన జుట్టునకు కారణము. ఈ లోపములను సరిచేయనంత వరకు జుట్టు వూడుతూనే వుంటుంది.

3. నోబెల్ బహుమతిని పొందే పరిశోధనా పద్ధతి శుద్ధ సిల్వ్రిక్రిన్ కేశ మూలములలోకి చొచ్చుకొని పోయి, లోపించిన సహజ పోషణ పదార్థముల నందించి, జుట్టుకు తిరిగి ఆరోగ్యమును చేకూర్చుతుంది అని ఋజువు చేసినది.

అత్యుత్తమమైన ఫలితములకు నియమానుసారంగా వాడతము!

శుద్ధ సిల్వ్రిక్రిన్ సరిగా పనిచేయుటకు, అధమం ఆరు నెలలు, నియమానుసారము వాడబడవలెను. నియమానుసారముగా వాడకపోయినట్లయితే పనిచేయదు. ప్రతి రోజు కొన్ని చుక్కల సిల్వ్రిక్రిన్‌ను రోజుకు రెండుసార్లు మర్దనాచెయ్యండి. మీ జుట్టు ఆరోగ్యకరమైన స్థితిని పొందే వరకు ఈ విధంగా చెయ్యండి. దాని తరువాత, ఏళ్లు తరబడి మీ జుట్టు ఆరోగ్యంగా, దృఢంగా వుండుటకు, మీరు జుట్టును బాగా దువ్వుకోవలసి వస్తుంది.

నికమ్‌వారి విశిష్టమైన తయారీ

సిల్వ్రిక్రిన్

సహజ సిద్ధమైన కేశ పోషణ పదార్థము

mcm/s/4 tl

తాలిబొట్టు దిండుమాత్రం వుంది. కన్నీటిని గుండెలో దాచుకుంది.

అప్పటిదాకా మామగారి సంగతి తెలియదు. తెలిసాక మీనాక్షి భర్తను ఏనాడు పూలు తెమ్మని అడగలేదు. పూలు పెట్టుకోవాలని సరదా చచ్చిపోయింది. అదే విధంగా మిగిలిన కోరికలు చచ్చిపోయినయి.

ఇక మరో ధంగా ఈ ఇంట్లో భర్తకు అన్యాయం జరుగుతున్నది. విచిత్రమేమిటంటే దాన్నెవరూ అన్యాయంగా తీసుకోరు. అతని మీద సానుభూతి చూపరు. దాన్నిగురించి రోజా బాధపడేది మీనాక్షే.

రోజా అతను తొమ్మిది గంటలకే భోజనానికి వస్తాడు. అతను వచ్చే సమయానికి అన్నం ఒక్కటితప్ప వేరే ఆధరువులు ఏవీ కావు. ఏదో ఊరగాయ వేసుకుని తిని పోతాడు. ఒకనాడైనా కూర లేదేమని అడగడు. మీనాక్షి ఎన్నోవిధాల ప్రయత్నించి వోడిపోయింది. అత్తగారి స్నానం, మామగారి స్నానం ఇవన్నీ అయ్యాకగాని వనిమనిషి రావటానికి వీలులేదు. ఒక్కోసారి అదికూడ ఇంతసేపు ఉండలేక విసుక్కుని అంట్లు తోమకుండానే వెళ్ళిపోతుంది. ఇక అప్పుడు అవన్నీ చేయవలసిన బాధ్యత మీనాక్షిమీద పడుతుంది. ఆ అంట్లన్నీ తోమి వంటచేసేసరికి శంకరం భోజనంచేసే టైం వుండదు. అప్పటికి అతను బట్టలు వేసుకుంటూంటే 'పోనీ, ఈ పూట శలవపెట్టండి. లేదా కాస్త ఆలస్యంగా వెళ్ళండి. భోజనం

అస్పృశ్య కలశం

లేకుండా ఏమిటి?' అంది. ఆ మాటలు అతను వినలేదు. ఎదురుగావున్న గోడ విన్నది. గోడకు ప్రాణంలేదు గనుక జవాబుచెప్పలేదు. అతను వుండడని గ్రహించి పాలైనా ఇద్దామని వంటింట్లోకి వెళ్ళింది. తిరిగి వచ్చేసరికి అతను వెళ్ళిపోయాడు.

పోనీ ఏ పదకొండు గంటలలో కేరియర్‌లో భోజనం పెట్టి పంపుదామంటే మామగారు ఒప్పుకోడు. ఆచారానికి విరుద్ధం ఇలా కాదని తనే వేరే వండటానికి ప్రయత్నించింది. ప్రొద్దున్నే పెందరాళే లేచి వంటింట్లో వోమూలగా అన్నానికిపెట్టింది. నరసమ్మ లేస్తూనే 'ఏమిటమ్మా అది?' అందులో ఎంత వ్యంగ్యం, మీనాక్షి గుండె కోసుకుపోయింది.

'అన్నం అత్తయ్యా' అంది.

'ఏం? ఆకలి దహించుకుపోతున్నదా రాణిగారికి? నీరసంతో చస్తున్నావా? తిండికి పోతురాజులు పనికి దొంగలు,'

'నాక్కాదత్తయ్యా, వారికి.'

'ఏం? ప్రొద్దున్నే మైలబట్టలతో వండమన్నాడా వాడు?'

'లేదు. రోజా వారికి అన్నంలోకి ఏమీ వుండటంలేదు. అందుకని—'

నరసమ్మగారి ముఖం పొంగిన పూరీలా అయింది. నడుముమీద రెండు చేతులు పెట్టుకుని అధికార స్వరంతో.

'అందుకని కొంపని అంటు మంగళం చేస్తావా? అయ్యోరామ! నాఖర్మ. ఆచారమేడిస్తేగా! శూద్రకొంప అయి తగలబడింది. ఇంకా ఏముంది? ఏడ్చినట్టే వుంది నీ ప్రేమ. మొగుడికి ఏమీ వుండటం లేదుట. ప్రొద్దున్నే మైలకూడు వండుతున్నది. హవ్వ!' ఎక్కడన్నాకద్దా ఇది? విన్నదనా ఎరుగుదుమా? ఇదెక్కడి విడ్డూరమే నాతల్లీ. అక్కడికి నీకొక్కతెకే వాడిమీద ప్రేమ వున్నట్టు మాకెవ్వరికీ లేనట్టూ' ఇలా మాటలు చెప్పేవాడికీ మాకు కాకుండా చేయాలనేగదా నీ ఉద్దేశ్యం? ఎంతకు తెగించావే? నువ్వెక్కడ దాపురించావంట మా కొంపకి?' అంటూ లేచింది.

మీనాక్షికి మాట రాలేదు. ఇందులో ఏం మునిగిపోయిందని? అక్కడ కడిగి వేస్తే పోదూ? శంకరం మాత్రం పరాయివాడా? కొడుకేగా?

'ఏమట్లా మిడిగుడ్లు పెట్టుకు చూస్తావు? ఆ ఒక్కడూ తినటంలేదని రెండువంటలా? ఇహ ఏమక్కర్లా? కొంప దివాలా, మాచేతికి చిప్ప ఇచ్చి అడుక్కు రమ్మంటావు. ఇంత ఉన్నది పోయింది తెలుసుకోకపోతే ఇంకెట్లాగు!? ఏమేసుకు తింటే పోదు. ఒరే శంకరం, శంకరం.' అంటూ కేకవేసింది.

శంకరం నిద్ర లేచాడు అప్పుడే. తల్లి కేకలకి ఉలికిపడి వంటింట్లోకి వచ్చాడు.

'చూశావట్రా, కొంప ఎలా మైలబడి నాశనమైందో?'

మీనాక్షికి అవమానంతో తల నారిగి పోయింది.


'ఏమిటిది మీనాక్షి?' అన్నాడు శంకరం.

మీనాక్షికి కన్నీళ్ళు తప్ప మాటలు రాలేదు.

ఆమె కన్నీళ్ళే అతనికి జవాబు చెప్పినయి.

'ఏమైందే?' అంటూ వచ్చాడు శివనాధం.

'ఆఁ! ఆఁ! అట్లా పోకండి. అంట్లు మంగళం. శూద్రకొంప. ఉన్నదిగా రాణి. మొగుడికి అన్నంలోకి రోజా ఏమీ వుండటం లేదట, అందుకని ఆ విడ సూర్యుడు ఉదయించక మునుపే మైల బట్టలతో వంట మొదలెట్టింది. ఇంకానయం. పెద్ద



పాటాలం మనమున్నప్పుడే ఇంతంతమాత్రంతో. లేకపోతే ఆ పాచిగుడ్డలతో ముఖం కడుక్కోకుండావే ఇంత వండి వాడి ముఖాన పారేస్తుంది.' అన్నది నరసమ్మ. శివనాథం చూడలేనన్నట్లు కళ్లు మూసుకున్నాడు.

'ఇదంతా ఎందుకు మీనాక్షీ ? అనవసరంగా శ్రమ. రోజూ కడుపునిండా తినటం లేదని అన్నానా ? నా కోసరం ఎవరూ శ్రమ పడవద్దు. ఇంకా చూస్తావెందుకు? వెళ్లు. అదంతా పారేసి ఇల్లు కడుగు.'

అన్నాడు శంకరం.

అది లాలనో, మందలింపో అర్థంకాలేదు మీనాక్షికి.

'కాస్త గోమయంతో అలికి, గంగచల్లు తల్లి. దాన్ని తలంటిపోసుకుని రమ్మను.' అన్నాడు శివనాథం.

'కొంప గుండం చేస్తున్నావే తల్లీ.' అంది నరసమ్మ. అతనికోసరం వండుతున్న అన్నం పారెయ్యటం ఇష్టంలేదు మీనాక్షికి.

'పోనీ రేపట్నించి చేయనులెండి. ఈ రోజుకి—' మీనాక్షిమాట పూర్తి కానేలేదు.

'ఇహ మమ్మల్ని ఉపవాసముండమంటావు?' అంది నరసమ్మ.

మీనాక్షికి తప్పలేదు.

మనిషిలో మూఢ విశ్వాసం బలంగా పాతుకుపోయి జీవితానికి పరిధినే నిర్మాయించింది. నరసమ్మగాని శివనాధంకాని ఆ పరిధిని దాటిపోలేరు. అదే మతం వారికి. అదే భక్తి. అదే పూజ. అది మంచా, చెడా అని ఏనాడు వారు ఆత్మవిమర్శ చేసుకోలేరు. నిప్పులిని నీళ్ళని కడుగుతూ, తడిబట్టలతో వుండటమే — ఇవే చాలు. ముక్తి వస్తుంది. వారి దృష్టిలో.

'వెళు మీనాక్షి' అన్నాడు శంకరం.

మీనాక్షి మనస్సులోనే భగవంతుడికి నమస్కరించింది.

'భగవంతుడా, స్త్రీ జీవితంలో ఏంకోరుతుందో అది అతి స్వల్పమైనా నా కందటం లేదు. ఏది వద్దో దాన్నే నాకు ప్రసాదిస్తున్నావు. ఆనందానికి నేనేలాగు నోచుకోలేదు కాని రోజూ నాకుదొరికే సంతృప్తినికూడా పోగొట్టుకున్నానేమో? భర్తకోసరం వండిన అన్నం ఏ భార్య పారెయ్యగలదు? నన్ను రక్షించినా శిక్షించినా నీదే బాధ్యత ప్రభూ—'

దేవుడు నవ్వినట్లు మీనాక్షి చేతిగాజులు గలగలలాడినాయి.

మీనాక్షి కాలుతున్న హృదయంతో అన్నం పారేసివచ్చి ఇల్లంతా కడిగింది. శివనాథం గంగని చేతిలో పోసుకుని ఇల్లంతా చల్లాడు. మీనాక్షి తలంటిపోసుకుని వచ్చింది. ఆమె మానసికంగాను శారీరకంగాను అలసిపోయింది, ఎందుకో కళ్ళు తిరుగుతున్నాయి. నరనరాలు నిస్సహాతో నిట్టూరుస్తున్నాయి.

'నా కోసరం ఎందుకు కష్టపడతావు మీనాక్షి? ఈ ఇంట్లో ఏం జరుగుతున్నదో నాకు తెలుసు. కాని ఏం చేయను. నీకోసం ఏం చేయలేక పోతున్నాను' అన్నాడు శంకరం.

ఆమె ఆవేదన కట్టలు తెంచుకుంది.

అతని హృదయంమీద తలవాల్చి ఏడ్చింది.

'నన్ను క్షమించరూ?' అంటూ.

ఆమె నెలా ఓదార్చాలో తెలీక చాలసేపు మౌనంగా వూరుకున్నాడు.

'ఊరుకోమరి. ఆఫీసుకుపోవాలి.' అని వెళ్లిపోయాడు.

భార్య కన్నీటిని చూడలేని పిరికివాడతను. కనుకనే రోజూ రాత్రి భార్య వచ్చే సరికి నిద్రపోతాడు.

ఇది అతని వ్యక్తిత్వం. ఏనాడైనా ఆత్మవిమర్శ చేసుకుని ధైర్యంగా ఈ విషవలయంనుంచి బయటపడేస్తాడేమోనని ఆశపడుతుంది మీనాక్షి. ఆమె ఆశ హిమాలయమే. కాని దానికెక్కడ ఆలయం ?

* * *

దబ దబ తలుపు తట్టిన శబ్దం విని మధు లేచి కూర్చున్నాడు.

కన్ను పొడుచుకున్నా కానరాని చీకటి గది నిండా ఆక్రమించుకుంది.

'ఎవరు?' అన్నాడు బద్ధకంగా.

'తలుపు తీయండి.'

జాలిగా, భయంగా కంపిస్తున్న గొంతుక. జీవితంలో బహుశ ఇదే మొదటిసారి వినటం. నిస్సహాయస్థితిలో వున్నట్లుగా

అమృత కలశం

వుంది. ఆలవాటైన చోటే గనుక వెళ్ళి తలుపు తీశాడు.

ఎవరో స్త్రీ !

గబ గబ లోపలికి వచ్చి తలుపు మూసింది.

అనుకోని ఈ సంఘటనకు మధు నిర్ఘాంతపోయాడు.

'ఎవరు మీరు ?'

ఆమె మాట్లాడలేదు. ఏడుస్తున్నది.

మధు ఇంక నిగ్రహించుకోలేక 'మీరెవరో ఏమిటో నాకు తెలీదు. కాని ఈ చీకట్లో కూడ మీ బాధని చూడలేకపోతున్నాను. మీకేం కావాలి? అసలుండండి. దీపం వెలిగిస్తాను.' అన్నాడు కొంచెం కోపంగా.

'వ—ద్దు.' అంది.

దాహంతో ఆర్చుకుపోతున్నట్టుగా వుంది ఆమె కంఠస్వరం.

ఆమె వణి పోతున్నదని గ్రహించాడు.

'మీకేం కావాలి ?'

'న...న్ను...ర...క్షిం...చం...డి!' అంది.

ఈ మాటతో మధు పూర్తిగా మారిపోయాడు. 'ఏమైంది?' అన్నాడు.

'ఆమె ఏదో మాట్లాడబోయేంతలో బయట ఎవరో తలుపు దబ దబ బాదారు.

ఆతను చీకటిని చీలుస్తూ ఆమెని చూశాడు.

ఆమె కంగారు ఎక్కువైంది.

'ఏమండోయ్, ఎవరండి ఇంట్లో—'

బయట కేకలు ఎక్కువైనయి.

మధుకిదంతా కలలా తోచింది.

అతను విసుగ్గా తలుపు తీయటానికి రెండడుగులు వేశాడు.

ఆమె బలంగా అతని కాళ్ళను చుట్టేసుకుంది. అతను అచేతనంగా నిలబడి పోయాడు.

'వాళ్ళు నన్ను చంపేస్తారు.' అంది సాధ్యమైనంత మెల్లగా.

మధు నిశ్చేష్టుడైనాడు. అతనికేం చేయాలో తోచలేదు. తలుపు తీయటమా? మానటమా ? తీయకపోతే అనుమానం ఎక్కువైతుంది. తీస్తే—?

అతని వివేకం పనిచేసింది. అతనికి ధైర్యం వచ్చింది.

'మీకేం భయంలేదు. ప్రక్క గదిలోకి వెళ్ళండి.' అన్నాడు.

ఆమె మెల్లగా ప్రక్క గదిలోకి వెళ్ళింది.

ఆమె వెళ్ళగానే లైటు వేసి అప్పుడే నిద్ర లేచినవాడిలా వచ్చి తలుపు తీశాడు.

'అబ్బబ్బ! ఏమిటీ గోల. ఎవరు మీరు?' అన్నాడు కొంచెం తీవ్రంగా.

ఆ వచ్చినవాళ్ళు నలుగురు. వళ్ళగా లావుగా భయంకరంగా వున్నారు. నలుగురి చేతులలోను కర్రలున్నయి.

'ఏమనుకోకండిసార్, ఇటు ప్రక్కగా ఒక స్త్రీ వచ్చిందా ?' అన్నాడు వారిలో ఒకతను.

అతనిముఖం క్రోధంతో ఉద్రేకంతో మరింత వక్రబడింది.

'స్త్రీ నా?' అన్నాను ఆశ్చర్యంగా మధు.

'అవును సార్. పారిపోయింది.'

'నేనిప్పుడే నిద్రలేచి వస్తున్నాను. ఇటు ప్రక్కగా వచ్చిందో, అటు ప్రక్కగా వచ్చిందో నాకేం తెలుస్తుంది ? అనవసరంగా నా నిద్ర చెడగొట్టారు.' అన్నాడు కొంచెం తీవ్రంగా.

అతని ముఖం వివర్ణమైంది.

'ఆమె మీకేమౌతుంది ?' అన్నాడు మధు.

'నా పెళ్ళాం.' అన్నాడు ఆసహనంతో ఆతను.

'భార్యా ?' అన్నాడు ప్రశ్నార్థకంగా.

'మాకియ్యాల్సి సొత్తుంటే అది మాకు చిక్కదు. పదండ్రా ఏడకి పోద్ది. చిక్కితే నల్లిని నలిపినట్టు నలిపెయ్యను,' అన్నాడు పోతూ నే.

వాళ్ళు వెళ్ళిపోయిందాకా అక్కడే వుండి తలుపువేసి లోపలికి వచ్చాడు.

ఆమె ఏడుస్తూ అక్కడే నిల్చుంది.

వంటలు

దానిమ్మపండుతో పులిహోర

కావలసిన సామగ్రి: పుల్లదానిమ్మపండు—1.

బియ్యము	—1 సోలు.
పచ్చిమిర్చి	—10 కాయలు
అల్లం ముక్కలు	—కొద్దిగ.
ఉప్పు	—తగినంత.
నూనె	—ఒకచిన్న కప్పు.
పోపు సామగ్రి.	
పసుపు	—చిటికెడు

అన్నంవార్చి వుంచుకొనవలెను. పుల్లదానిమ్మ పండు యొక్క గింజలు తీసి, దానిని పల్చరసం తీయు దానిలో (స్క్వీజర్) లోవేసి ఒత్తిన రసం వస్తుంది. దానిని అన్నంపై వేసి, తగినంత ఉప్పు కూడ వేసి వుంచాలి. నూనెను బాణలిలో వేసి పొయ్యి మీద పెట్టి బాగ కాగిన తరువాత పోపు సామగ్రి, మిరపకాయముక్కలు, అల్లం ముక్కలు, చిటికెడు పసుపు వేసి బాగ వేయించి దించాలి. కావలసిన వారు వేరుసెనగ గింజలు కూడ వేసికొనవచ్చును. ఈ దానిమ్మ పులిహోరకు పుల్ల దానిమ్మ అయి వుండాలి. ఇది చాల రుచిగా వుంటుంది. దానిమ్మపండు ఒంటికి ఆరోగ్యం కూడ.

చింతచిగురు పులిహోర

ఈ చింతచిగురు పులిహోర పచ్చి చిగురుతో కాని ఎండు చిగురుతో కాని చేసికొన వచ్చును. పచ్చి కాలంలో మనకు కావల్సిన చిగురును ఎండ బెట్టి నిల్వ యుంచుకొనిన దానిని అనేక విధములుగ ఉపయోగించుకొన వచ్చును. ఒక సోలు బియ్యమునకు మనము తిను పులుపును బట్టి చిగురును వేసికొన వలెను.

కావలసిన సామగ్రి.

చిగురు (పచ్చి లేక ఎండు)	
బియ్యం	—1 సోలు.
ఎండు మిరపకాయలు	—10.
జీలకర్ర	—½ స్పూన్
మెంతులు	—½ స్పూన్
నూగులు	—½ సోలు
ఉప్పు	—తగినంత.
ఇంగువ	—కొద్దిగ.
పోపు సామగ్రి.	

మొదట ఎండు మిరపకాయలు, జీలకర్ర, మెంతులు, నూగులు, ఇంగువ, ఉప్పు పైన చెప్పిన కొలతలలో తీసికొని వేయించి, బాగ పొడిగ చేసి వుంచు కోవాలి. అన్నం వార్చిన తరువాత మొదట దానికి చిగురువేసి వుంచాలి. పోపును మనకు తయారు చేసిన పొడిని అన్నంలో వేసి బాగా కలిపాలి. ఇదే చిగురు పులిహోర. అతిథులు వచ్చినప్పుడు త్వరగా చేయుటకు ఇది ఉపయోగపడును. తినుటకు రుచిగా కూడ వుండును.

—కుమారి ఎం. శైలజకుమారి.

'ఇంక మీకేమీ భయంలేదు. వాళ్ళు వెళ్ళిపోయారు.' అన్నాడు మధు.

ఆమె వణుకుతున్న చేతులు జోడించి నమస్కరించింది.

'మీ కెలా కృతజ్ఞత చూపగలను ? మీ ఋణమెలా తీర్చుకోను ?' అంది గద్గద స్వరంతో.

'దానికేముంది ? ఆపదలో ఆదుకోటం మానవధర్మం.' అన్నాడు మధు.

'నేను వెళ్ళొస్తాను. మీకు చాలా శ్రమకలిపించాను ' మీరు అడ్డుకోకపోతే నన్నీపాటికి చంపేసి వుండేవాళ్ళు.' అంది.

మధు ఆమెవంక పరిశీలనగా చూశాడు. ఆమెకి ఇరవయి ఏళ్ళకన్నా వుండవు. కొంచెం మాసిపోయిన తెల్లచీర కట్టుకుంది. శోకాచ్ఛాదిత మవటంవలన ముఖం. కొంత కాంతి విహీనమైంది కాని కళగల ముఖం చూడటానికి అందంగా వుంది. కన్నీటి చేత చీర తడిసింది.

'మీరెక్కడికి పోతారు ? మళ్ళీ వాళ్ళకి కనిపిస్తే మీగతి ఏమవుతుంది ? మిమ్మల్ని మీరు రక్షించుకోలేని స్థితిలో వున్నారు. మీకు ఒకరి రక్షణ అవసరం మీకభ్యంతరం లేకపోతే ఇక్కడే వుడుకోండి. మీకెలాటి భయమూ లేదు.' అన్నాడు.'

ఈ మాటలన్నాక ఎలా అన్నానాని ఆశ్చర్యపోయాడు లోలోపల. అతనిమనస్సు పిరికిది. కాని ఈరోజు భావవిప్లవం వచ్చి తనచేత ఈమాటలు పలికించింది.

'వద్దు బాబు, నావలన మీరు బాధపడతారు.' అంది ఆమె.

ఆమె హృదయం కృతజ్ఞతతో నిండిపోయింది.

'ఒకరికోసరం బాధపడటంలో ఆనందం వుందేమో ? మీరు మరోలా భావించకపోతే మీకథ చెప్పండి. మీరేదో బాధపడుతున్నారు. మీ బాధని పంచుకోలేక పోయినా సానుభూతి చూపించగలను.' అన్నాడు.

'మీరు నా బాధ వినలేరు బాబు. ఇప్పటికే మీకు ఋణపడి వున్నాను. నా కథచెప్పి మిమ్మల్నింకా బాధపెట్టలేను ' అంది జాలిగా.

మధు నిట్టూర్చి 'చెప్పండి, బాధని దాచుకుంటే ఎక్కువవుతుంది బయటకు చెప్పేస్తే తగ్గిపోతుంది.' అన్నాడు.

అతనికి కుతూహలం ఎక్కువైంది.

(ఇంకా వుంది)



కాబోయే తల్లులలో మొదటవచ్చి కిరీటం ధరించిఉన్న లిన వార్నెట్.

కాబోయే తల్లులకి పోటీ!

కాబోయే తండ్రి క్రిస్టోఫర్ వార్నెట్‌కి ఆశ్చర్యమే కాక కోపం కూడా వచ్చింది. తన భార్య లిన్ ఆ సంవత్సరానికి 'కాబోయే తల్లు' లందరిలోనూ ప్రథమురాలిగా ఎన్నిక అయినందుకు!

'గర్భం అనేది వ్యక్తిగత మైనది. రెండవస్థానం వచ్చి ఏమాత్రమూ ప్రఖ్యాతిలేకుండ ఉన్నా బాగుండేది—' అన్నాడు అతను.

'క్రిస్టోఫర్‌కి పోటీలంటే ఇష్టం లేదు ఫయినల్‌దాకా వచ్చానని విని, ఎలాగూ గెలవ్వలేకదా, అని పంపించాడు!' అని లిన్.

గర్భిణీ స్త్రీలకి దుస్తులు చేసే ఒక సంస్థవారు వెలకొల్పిన ఈ పోటీలో లిన్ పాల్గొనటం ఎలా జరిగింది? ఆమె స్నేహితురాలు ఒకామె రహస్యంగా లిన్ బొమ్మని పోటీకి పంపించింది.

లిన్ వయసు 21, మాజీ మోడల్...

పోటీ ఫయినల్‌కి (11) మంది వచ్చారు. కాని ఒకామెని హఠాత్తుగా ఆసుపత్రికి టాక్సీలో తీసుకువెళ్ళి రావలసి వచ్చింది కాబట్టి ఆ అంకె (10) తగ్గిపోయింది! (లం. ఎ.



దూరంగా బాండ్‌వాయిద్యాల సంగీతం. మధ్యమధ్యలో బాణాసంచాలు కాలుస్తున్న చప్పుడు. జయజయకారాల ధ్వని. ఊరేగింపు దగ్గరకు వచ్చేస్తోంది కాబోలు.

సుశీల గాఢంగా నిట్టూర్చింది. తనకు చిన్నప్పటినుంచీ ఎందుకో ఊరేగింపులంటే చాలా ఇష్టం. బొమ్మలపెళ్లి చేసినప్పుడు బొమ్మలను ఊరేగించడానికని బాబాయిగారి నడిగి ప్రత్యేకంగా ఒక అందమైన చిన్న కారును తెప్పించుకుంది తను. ఆ చిన్నారి కారులో అలంకరించిన బొమ్మలను కూర్చో పెట్టి వింతో సంబరంతో మెల్లిగా తోసుకుంటూ ఇల్లంతా తిప్పేది. స్నేహితురాళ్ళందరూ కలిసి ఊరేగింపుకు ముందు వైవున డబ్బాలతో డప్పులు వాయిస్తూ, కొబ్బరి బూరాలతో 'పీ — పీ...' మని వూదుతూ బయలుదేరేవాళ్ళు.

వీధిలో పెళ్లి ఊరేగింపు ఏవేళప్పుడు వచ్చినా తప్పకుండా చూసేదితను. తనకు వయసు పెరిగి కన్నెమనసులో చిలిపి ఊహలు రావడం మొదలెట్టాక, తన పెళ్ళిగురించిన కలలుకంటూ ఆనందిస్తూండేది.

పూలతో చక్కగా అలంకరించిన పెద్ద కారు. అందులో సిగ్గుల పెళ్లికూతురై తను, తనవంక కొంటెగా చూస్తూ, మధ్య మధ్యలో చిన్నగా పలకరించే అందాల తన భర్త. కారుకు ముందువైపు పెద్ద బాండ్ మేళం. అటూ ఇటూ పెట్రోమాక్స్ లైట్లు. నెవకంతా పట్టుచీరలూ, ధగధగలాడే నగలూ ధరించిన స్త్రీలు ... అట్టహాసంగా సాగిపోతున్న ఆ ఊరేగింపును ఆసక్తితో తిలకిస్తున్న జనం. ఇదంతా తన మనోనేత్రంముందు ఎప్పుడూ కదులాడుతూండే కమ్మని దృశ్యం.

తన బాబాయిగారి మాట వినివుంటే అన్నీ నిజమయ్యి, ఒక పెద్ద ఆఫీసరుతో పెళ్ళయ్యి పెద్ద బంగళాలో నౌకర్లతో [illegible]ని చేయించుకుంటూ, కార్లో షికారుకొడుతూ మహారాణిలా జీవించగలిగేది తను. కాని తను ఎన్నుకున్న మార్గం అది కాదు. దానికి పూర్తిగా విరుద్ధం.

ఒకనాటి మిట్టమధ్యాహ్నం మండుటెండలో ప్రకాశంతో కలిసి ఊరిబయటవున్న గుడికి వెళ్లింది తను. చెమటలు కారుతున్న మొహాలతో ఒకరినొకరు ఆప్యాయంగా చూసుకుని దైవసాన్నిధ్యంలో పూలదండలు

మార్చుకున్నారు. అంతే! తమ పెళ్లి తంతు ముగిసిపోయింది. పెళ్ళికి హాజరైన ప్రకాశం మిత్రులు నలుగురు కాస్త స్వీట్సు పంచి పెట్టి పెళ్ళి అయిందనిపించేశారు.

తను కన్న కలలన్నీ కరిగిపోయినా, ప్రకాశంవంటి సహృదయుడు భర్తగా లభించాడన్న ఆనందంతో అవన్నీ మరచిపోయింది తను.

'అమ్మాయ్ సుశీలా... ఏం చేస్తున్నా విక్కడ? ఇంకా ఇలాగే వున్నావేం? అబ్బాయి వచ్చేవేళకి మంచి చీర కట్టుకుని, నవ్వుతూ వుండొద్దూ?' అంటూ తన మాటలకు తనే పెద్దగా నవ్వింది సుశీల అత్తగారు.

సుశీల వెనక్కితిరిగి ఆవిడవైపు మదుగ్గా చూసింది.

అత్తగారట ... అత్తగారు! ఒకనాడు మెడలో పూలదండలతో ఇంటికి వచ్చిన కొత్తకోడలిని బయటికి తరిమిన అత్తగారు ఈనాడు అంతులేని ఆప్యాయత వొలకబోస్తోంది.

సుశీలకు మళ్ళీ పన్నెండేళ్ళ క్రితం జరిగిందంతా గుర్తుకొచ్చింది.

...ఆ రోజు గుళ్ళో పెళ్ళి చేసుకుని తిన్నగా ప్రకాశం ఇంటికి వెళ్ళారు. తామింకా గడప దగ్గరకన్నా వచ్చారో లేదో ఆవిడ దండకం ప్రారంభించింది. తనను అనరాని మాటలన్నీ అంది. వంచకురాలంది. వగలమారంది. కొడుకును వలలో వేసుకున్న వన్నెల విసనకర్రంది ... తను అన్నీ విని మౌనంగా వూరుకుంది. మరదులు, ఆడపడుచులు కూడా తల్లితో కలిసి తూలనాడుతూంటె ప్రకాశం భరించలేకపోయాడు. కోపంతో ఊగిపోతూ తమ్ముళ్ళూ, చెల్లెళ్ళ మీదికి లేచాడు. అప్పుడు తనే అతనికి అడ్డు తగిలింది. వద్దని వారించింది. తను అన్నిటికీ అలా సహించి వూరుకునేసరికి అత్తగారికి ఉక్రోషం వచ్చి, ఇద్దరిమొహాన ఛళ్ళున తలుపేసుకుంది. ఆనాటినుంచీ ఈనాటివరకూ తను మళ్ళీ ఆ గడప తొక్కలేదు...

అలాంటి అత్తగారు ఈనాడు తనమీద ఎక్కడలేని అప్యాయతా ఒలకబోస్తోంది.

సుశీల గదిలోకెళ్ళి తల దువ్వుకుని, చీర మార్చుకుని, తిరిగి ఇవతలికి వచ్చి ఆ పని ఈ పని చూడసాగింది. ఇంటినిండా చుట్టాలూ, స్నేహితులూ నిండిపోయారు. అడుగడుక్కీ కాలికడ్డుపడుతున్న వాళ్ళను చూస్తూంటె సుశీలకు చిరాకేసింది.

వినాలన్న తలంపు లేకపోయినా, వాళ్ళ మాటలు చెవిన పడుతున్నాయి.

'ప్రకాశం అదృష్టవంతుడని నే నెప్పుడో అనుకున్నా. చక్కటి భార్య, ముత్యాలాంటి ముగ్గురు పిల్లలు ... ఇప్పుడిహ జిల్లా పరిషత్ చైర్మన్‌కూడా అయ్యాడు. ఇంకేం లోటు?...'

'అదంతా సుశీల వచ్చిన వేళావిశేషం!'

సుశీల పళ్ళు పటపట కొరుక్కుంది. పన్నెండేళ్ళ క్రితం తనను దరిద్రపు మొహమని తిట్టిన పెద్దాడబడుచు నోట్లోంచి వచ్చినమాట అది.

'మీరు మరీ అలసిపోయారు. కాసేపు విశ్రాంతి తీసుకోండి.' దూరపుబంధు వొకాయన ఇచ్చిన ఉచితసలహా!

'ఏమిటీ మనుషులతీరు! విందుకింత విచిత్రంగా ప్రవర్తిస్తారు? ఇన్నేళ్ళూ తమను 'చచ్చారా... బతికారా' అని అడిగిన దిక్కులేదు. ఇప్పుడుమాత్రం అందరికీ ఒకేసారి ప్రేమ పుట్టుకొచ్చింది కాబోలు!

సుశీల మళ్ళీ డాబామీదికి వెళి తొంగి చూసింది. దూరంగా ఆరోడ్డు మలుపులో ఊరేగింపు తాలూకు మనుషులు కనిపిస్తున్నారు.

అంతలో పెద్దకొడుకు రవి పరుగెత్తుకొచ్చి 'అమ్మా, నాన్నారు వస్తున్నారమ్మా. ఊరేగింపు దగ్గరకొచ్చేస్తోంది. అబ్బ! నాన్నగారి మెడలో ఎన్ని పూలదండ లేశారనుకున్నావ్?' అని సంబరంగా చెప్పి మళ్ళీ పరుగెత్తాడు.

అసలీరోజు తను ఎంతో సంతోషంగా వుండాల్సిన రోజు. మరి విందుకిలా తన మనసు గతాన్ని తవ్వుకుంటోంది? పెళ్ళయినప్పటినుంచీ తను ఎన్ని అవమానాలు భరించలేదు? అయినా తనకేనాడూ ఇంతగా మనోవేదన కలగలేదే? ఎవరేమన్నా అన్నీ సహించి వూరుకుంది. కనీసం వాళ్ళకు జవాబుకూడా చెప్పకూడదన్నంతగా అసహ్యం కలిగించె తనకప్పుడు.

పెళ్ళిళ్ళకూ, పేరంటాలకూ వెళితే అందరూ వింతగా చూసేవాళ్ళు. బహుశా తమలా ఖరీదైన పట్టుచీరలూ, నగలు ధరించలేదని కాబోలు! తనెక్కడున్నా ఎవరూ పట్టించుకునేవారు కాదు. తన పిల్లలు ఎంత ముద్దుగా వున్నా పలకరించే వాళ్ళుగాదు. కాని ఈరోజు మాత్రం అందరూ తననూ, తన పిల్లలనూ ఎక్కడలేని ఆపేక్షతో చూస్తున్నారు.

తనిప్పుడు జిల్లాపరిషత్ చైర్మన్ భార్య కదా? రేపు తన ద్వారా తన భర్తతో ఎన్నోపనులు చేయించుకో వచ్చన్న ఆశ!

'మా తమ్ముడు నిన్నేం పెళ్ళాడలేదు. ఊరికే ఉంచుకున్నాడంతే' అని తన మొహంమీదే నిర్మొహమాటంగా చెప్పిన బావగారూ, పెద్దాడబడుచూ ఇప్పుడు వ్యయంగా విరబడి ఇల్లంతా సర్దిస్తూ వున్నారు.

పరిచితులు పూలహారాలు చేతబట్టుకుని ప్రకాశంరాకకై ఎదురు చూస్తున్నారు.

వాళ్ళను చూస్తూంటే నవ్వొచ్చింది సుశీలకు.

తామిన్నాళ్ళూ ఎన్నో కష్టాలనుభవించారు. అప్పుడు ఒక్కరూ తమ ఇంటి గడప తొక్కిన పాపాన పోలేదు. వున్న ఊళ్ళోనే పుట్టిల్లూ, అత్తవారిల్లూ వుండీ కూడా నా అన్నవారు లేకపోయారు తమ ఇద్దరికీ.

ప్రకాశంది మరి గుమాస్తాగిరి కాకపోయినా, సంఘసేవ చేయాలనే ఉబలాటంలో పడి వున్నదంతా పోగొట్టుకున్నాడు. ఎవరికే ఉపకారం కావాల్నా వేళతో నిమిత్తం లేకుండా చేసిపెట్టె వాడు ప్రకాశం. మొదట్లో తనకిది బాధగా వున్నా భర్త చేస్తున్నది మంచిపని కావడంవల్ల అతనికి అన్నివిధాలుగానూ సహకరిస్తూ, అతని ఆనందమే తన ఆనందమని భావిస్తూ అతని నీడలా మసలుకుంది.

హోదా, అంతస్తులకోసం ఎప్పుడూ ఆశపడలేదు తను. గొప్ప గొప్ప వాళ్ళని పెళ్ళి చేసుకున్న తన స్నేహితురాళ్ళందరూ తనను చూసి జాలి పడ్డారు; సానుభూతి కురిపించారు. తనేమీ వాళ నుండి సానుభూతిని ఆశించలేదు. ఇంతకూ తను చేసిన తప్పేమిటి?

తను ప్రకాశాన్ని ప్రేమించింది. అతనూ తనను అంతకంటె గాఢంగా ప్రేమించాడు. తల్లీ — తండ్రీ కరువయిన తనను చిన్నప్పటి నుంచీ పెంచి పెద్దచేసిన బాబా ఐశ్వర్యంకంటె, అంతస్తుకంటె అందమూ, గుణమూ తనవెకు

...ంచాయి. కులాలు వేరయినా మనసులు మాత్రం ఒకటయ్యాయి. పెద్దల ఇష్టానికి వ్యతిరేకంగా పెడ్లిచేసుకున్నందుకు ఫలితంగా కట్టుబట్టలతో ఇద్దరూ బయటికి రావలసి వచ్చింది అంతే!

'అమ్మా, అమ్మా—మరేం...మనందరినీ తాతయ్యా వాళ్ళింటికి తీసుకుపోతారుటే! నిజం. బాబాయి, నాయనమ్మ అందరూ పిలుస్తున్నారు.' అని సుశీల చిన్నకొడుకు గోపి వచ్చి చీరకుచ్చెళ్ళు పట్టుకు లాగుతూ చెప్పాడు.

సుశీల ఉలిక్కిపడి వాస్తవంలోకి వచ్చింది. కొడుకు తలను ప్రేమగా నిమిరి వాడివేపు జాలిగా చూసింది ...వెర్రితండ్రి! పుట్టినప్పటి నుంచీ అమ్మా, నానా! ఇద్దరు తప్ప మరెవరి ప్రేమనీ ఎరగని ఆ పసిమనసు తనవాళ్ళను చూడగానే పొంగిపోతోంది. వాళ్ళ ప్రేమలెలాంటివని ఆ అమాయకుడికేం తెలుసు ?

ప్రకాశం ఇంక మాటలకు మాటలే డబ్బు సంపాదించే స్తాడని వాళ్ళ అంచనా! అంతా పెళ్ళాం బిడ్డలకే కాకుండా తమకు కూడా పెట్టాలని తమ్ముళ్ళూ, చెల్లెళ్ళ ఆలోచన...

సుశీల తల గట్టిగా విదిలించి తనను తానే తిట్టుకుంది. ఏమిటీ పాడు ఆలోచనలు తనకు? ఇన్నేళ్ళుగా లేని బాధ ఈ రోజెందుకు తననిలా వేధిస్తున్నాయి? తనను చూసి వచ్చినవాళ్ళందరి ముందూ గర్వంగా తలెత్తుకుని తిరగాల్సిన రోజులొచ్చాయి తనకు. అయినా అందరినీ వదలి ఇలా ఒంటరిగా ఆలోచనల్లో మునిగి తేలుతోందేమిటి తను?

సుశీలకు సన్నగా గుండెనొప్పి ప్రారంభమయింది. ఇహ తని బాధ భరించలేదు. జరిగినదంతా మరచిపోయి గుండె దిటవు చేసుకుని తనూ వాళ్ళల్లో కలిసిపోవాలి. అంతకన్నా వేరే గత్యంతరం లేదు...

వచ్చిన బంధువుల్లో ఒకామె సుశీల దగ్గరకొచ్చి 'ఏం వదినా, అప్పుడే మమ్మల్నందర్నీ మర్చిపోయావా? అవున్లే.. నువ్విప్పుడు గొప్పదానివయిపోయావు కదా, మా బోటివాళ్ళను మర్చిపోవడం సహజమే !' దెప్పుతున్నట్టు.

ఆ వస్తున్న కోపాన్నణచుకుని అంది: 'అం లేదొదినా, నే నెప్పుడూ ఒకే

ఊరేగింపు

రకంగా వున్నాను. కానానుకున్నప్పుడు ఆపేక్ష పొంగిపోవడం, అక్కర్లేనప్పుడు మొహం తిప్పుకోవడం నాకలవాటు లేదు.'

జవాబు కాస్త ఘాటుగా వుండడంతో ఆవిడ మొహం చిన్నబోయింది. కాని తన అంతర్యం బయటపడడం ఇష్టంలేక 'అబ్బే, అలా అనలేదొదినా నేను. మరీ అంత పరాగ్గా వుంటేనూ నేనేకోరాని కన్నానంతే !' అని చల్లగా జారుకుందావిడ.

సుశీల కూడా లోపలికొచ్చింది. మనసులోని ఆలోచనలన్నీ కాసేపు దులిపేసుకుని హుషారుగా వుండడానికి ప్రయత్నించింది.

ఇప్పుడు ఊరేగింపు మరీ దగ్గరకు వచ్చేసినట్టు చెవులు బ్రద్దలు చేస్తున్న బాండ్ చప్పుడే చెబుతోంది. అందులో పాల్గొన్నవాళ్ళంతా ఇప్పుడు ఇంటికి వస్తారు.

దసరా పాట

పలక బలపం మూలజేరగ
గిలక పగ్గం చేత బడుతూ
విజయగీతం పాడబోయే
తమ్ముడూ! నామాట వినవోయ్!

పావలర్దా పప్పు బెల్లం
అయిదు వరహాలయ్యగారూ
సిలకమీదా పేట మీదా
పాత పాటలు పాడవలదోయ్!

బుట్టనిండా పెట్టివుంచిన
వత్తి బుక్కా చిమ్మ వలసిన
తరుణమేదో తెలుసుకొంటూ
ఐకమత్యము చాటవలెనోయ్!

లోక కంటకు సంహరించిన
ఆదిశక్తిని తలచుకొంటూ
ఆయుధాలను పట్టినప్పటి
సవ్యసాచిగ సాగవలెనోయ్!

గుండె గుండెకు వెలుగు నిచ్చుచు
మానవత కారతులు పట్టుచు
వసుమతి దరహాస మెసగగ
ధర్మకాహళి నొత్త వలెనోయ్

వర్తమానం వేది మీదను
భూతకాలపు పాటలెందుకు?
ప్రగతి పథరథనోదకుడవై
కొత్తగా గొంతెత్త వలెనోయ్!

—పైడిపాల

వాళ్ళకంతా తగినట్టు మర్యాదలు చేసి పంపాలి. తను ఒక్కర్తీ ఇలా పరాకుగా వుంటే కుదరదు.

సుశీల శరీరంలో నవచైతన్యం ప్రవేశించింది. గుండెనొప్పి లోలోన బాధిస్తున్నా లెక్కచేయకుండా పనిలో పడింది. ఇంతసేపూ వున్న నిరుత్సాహం పోయింది. చుట్టూ వున్నవాళ్ళందరూ తన ఉనికిని గొప్పగా గుర్తిస్తూంటే ఏమిటో కొత్తగా అనుభూతి కలగసాగింది.

తనభర్త వచ్చేవేళకు నవ్వుమొహంతో ఎదురు వెళ్ళాలనీ, అతనితో తనొక్కర్తే ఏకాంతంగా వుండాలనీ, అతని ఆనందంలో తనూ పాల్గొనాలనీ ఇలా ఏమిటేమిటో వింతకోరికలు కలుగసాగాయి ఆమెకు.

అప్పుడే పెళ్ళయిన కొత్త పెళ్ళికూతురిలా తనలో తనే సిగ్గుపడిపోయింది సుశీల.

ఆ సంతోష సమయంలో అనుకోని దుర్వార్త ఒకటివచ్చి ఆమెచెవిన పడింది.

ప్రకాశం అభిమానులు అతన్ని మరీ ఆకాశానికెత్తి అంత ఘనంగా ఊరేగించడం అతని ఎదురుపార్టీ వాళ్ళకు కంటగింపయింది. పెద్ద పెద్ద కర్రలు పట్టుకుని ఒక ఇరవైమంది పోగయివచ్చి ఒక్కసారిగా కలిసబడ్డారు. క్షణంలో వాతావరణమంతా భీకరంగా తయారయింది. వెంటనే పోలీసులు రావడం, దుండగులను లాఠీ ఛార్జీతో చెదరగొట్టడం — అన్నీ జరిగిపోయాయి. ప్రకాశానికి దెబ్బలు తగిలాయని అతన్ని ఊరేగించుతున్న కారులోనే ఆస్పత్రికి తీసుకెళ్ళి పోయారు.

ఈ సంగతి వినడంతోటే సుశీల 'అమ్మో...' అంటూ గుండెను చేత్తో అదిమి పట్టుకుని కుప్పకూలిపోయింది.

'అయ్యో ... అయ్యో! సుశీల పడిపోయిందే.' అని ఎవరో కేకెట్టగానే ఇంట్లో వున్న వాళ్ళందరూ పరుగెత్తుకొచ్చారు. ఆమెను ఇవతలికి తీసుకొచ్చి మంచంమీద పడుకోబెట్టి చుట్టూ చేరారు. క్షణంలో ఇంటి వాతావరణమంతా గంభీరంగా మారిపోయింది.

ఎవరో వెళ్ళి డాక్టరును పిలుచుకొచ్చారు. డాక్టరు ఆమెనాడిని పరీక్షచేసి జరిగిన సంగతి తెలుసుకున్నారు.

'ఈమె గుండె చాలా బలహీనమైనదని మీ కెవరికి తెలీదా? సంతోషమైనా, దుః

మైనా ఏక్కువయితే భరించలేదామె ఇప్పుడు భర్తకు జరిగిన ప్రమాదం తెలియగానే ఆమెగుండె ఆగిపోయింది. పాపం!' అని లేచి వెళ్ళిపోయాడు.

ఇంటినిండావున్న చుట్టాలందరూ ఈ తాత్పరిణామాలకు తట్టుకోలేక ఆస్పత్రి భుత్తై ఏక్కడి వాళ్ళక్కడ స్తంభించిపోయారు.

ప్రకాశానికి తగిలిన దెబ్బలు అంత బల

ఊరేగింపు

మైనవి కాకపోవడంచేత కట్టు కట్టేసి ఇంటికి పంపించివేశారు.

కారు తన ఇంటిముందుకు రాగానే అక్కడి దృశ్యాన్నిచూసి కొయ్యబారిపోయాడు ప్రకాశం.

సుశీలను ముందుగదిలో పడుకోబెట్టారు చుట్టాలందరూ చేతిరకరకాలుగా ఏడుస్తున్నారు. పిల్లలు ముగ్గురూ తల్లిగోదపడి భోరున విలపిస్తున్నారు.

ప్రకాశం లోపలికి అడుగెట్టగానే 'నాన్నా!' అంటూ పిల్లలూ, 'నాయనా ప్రకాశం...' అంటూ తల్లీ అతనిదగ్గరికి చేరారు.

'సుశీల నీకిలా అన్యాయం చేసిపోతుందని నేననుకోలేదురా... ఇప్పుడీ పిల్లలగతేమిటి?' అంటూ అతనితల్లి విలపించసాగింది.

ప్రకాశం ఊహించని ఈ ఘోరం చూసి పిచ్చివాడే అయిపోయాడు. సుశీలకేసి కళ్ళప్పగించి చూస్తూ అలా నిలబడిపోయాడు.

అసలు ఈ రోజు చావవలసింది తను. ఏదో అదృష్టంకొద్దీ ప్రమాదంనుంచి బయటపడ్డానని సంతోషించేసరికి ఈ ఘోరం జరగాలా? ఏం జరిగిందసలు? సుశీల ఎందుకిలా హఠాత్తుగా కన్నుమూసింది? ఆమెకు కొన్నేళ్ళుగా అప్పుడప్పుడు గుండెనొప్పి వస్తూవుండేది. కాని అదిలా ఒక్కసారిగా ఆమె ప్రాణాన్నే బలి తీసుకుంటుందని తనేనాడైనా ఊహించాడా?

ప్రకాశం భోరున ఏడ్చేశాడు.

రాత్రంతా ఇలా ఏడుపులతోనూ, ఓదార్పులతోనూ గడచిపోయింది.

* . * *

తెల్లవారగానే ప్రకాశం బంధువులు సుశీల అంత్యక్రియలకు ఏర్పాటు చేయసాగారు. ఇదివరకయితే ఎలా జరిగివుండేదో గాని ఇప్పుడు మాత్రం సుశీల జిల్లాపరిషత్ చైర్మన్ భార్యకావడంతో పెద్దఎత్తున ఏర్పాట్లు కావింపబడినాయి. స్నానం చేయించి కొత్తబట్టలుకట్టి, పసుపుకుంకుమ పూలతో అలంకరించారు.

మొహంనిండా పసుపుతో, నుదుట పెద్దబొట్టుతో, ఒంటినిండా పూలతో మహాలక్ష్మిలా వెలిగిపోతున్న సుశీలమొహం తన చిరకాలవాంఛ నెరవేరుతోందని కాబోలు ప్రశాంతంగా కనిపిస్తోంది. సజ్జనంగా వున్నప్పుడు ఊరేగింపు వేళ లేదని బాధపడిన సుశీల మరణించిన తరువాత బాజాభజంత్రీలతోనూ, బంధుమిత్రులతోనూ ఘనంగా ఊరేగించుకుంటూ ఈ లోకం విడిచి వెళ్ళిపోయింది. ●



వారఫలం

1 10 - 1971 శుక్రవారం మొదలు
7 - 10 - 1971 గురువారం వరకు

మేషం: వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. వారం మధ్యలో ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలుతిరిగి బాగుంటాయి.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉండదు. విలాస వస్తువులు కొంటారు.

వృషభం: వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సు కొంటారు. సాటివారిలో గౌరవం లభిస్తుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. వారం ఆఖరులో మీరు ప్రయోజనంలేని శ్రమకు గురి కాగలరు.

స్త్రీలకు:— దైవకార్యాలు నెరవేరతాయి. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది.

మిథునం: అన్ని వ్యవహారాలు అనుకొన్నట్లుగా నెరవేరతాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. స్థిరాస్థి వ్యవహారాలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సాహిత్యకళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వృత్తిలో మీరు యిదివరకు చేసిన ప్రయత్నాలు యిప్పుడు కార్యరూపాన్ని ధరిస్తాయి.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కర్కాటకం: కొన్ని వ్యవహారాల్లో ప్రయాస మీది ప్రయోజనం మరొకరిది కాగలదు. వృత్తి రేకమైన వార్తలను వింటారు. వారం మధ్యలో ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది.

స్త్రీలకు:— బంధువుల వ్యవహారాల్లో శ్రమ కలుగు తుంది. అలంకార వస్తువులు కొంటారు.

సింహం: ప్రయత్నించిన ప్రతిపనీ సులువుగా నెరవేరగలదు. సాటివారిలో గౌరవం బాగా ఉంటుంది. వారం మధ్యలో ప్రయాణాల్లో శ్రమ కలుగు తుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం ఆఖరులో అనుకూలమైన మార్పులు వస్తాయి.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉండదు. బంధు మిత్రులను కల్సు కొంటారు.

కన్య: వ్యాపారంలో సాటివారి పోటీ పెరుగుతుంది. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి. మీ ఆలోచనలు లాభదాయకంగా ఉంటాయి. వారం ఆఖరులో ఆకస్మికంగా చికాకులు యేర్పడతాయి.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. పుణ్యకార్యాలు చేస్తారు.

తుల: వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. సాటివారితో మాటపట్టింపులు తగవు. ఆడంబరంకోసం వ్యయం చేస్తారు. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉంటుంది. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

వృశ్చికం: అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి. విద్యావైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణిస్తుంది. కొన్ని వ్యవహారాల్లో మీరు అనుకొనేది ఒకటి జరిగేది మరొకటి కావచ్చును.

స్త్రీలకు:— బంధువులకు సహాయం చేస్తారు. వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు.

ధనుస్సు: వృత్తిలో అనుకూల వార్తలను వింటారు. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ఇతరుల నిమిత్తం చేసే ప్రయత్నాలు బాగా ఉంటాయి. వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉంటుంది. దైవ కార్యాలు నెరవేరతాయి.

మకరం: అన్ని వ్యవహారాల్లోను మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. నూతన విషయాలను తెల్సు కొంటారు. మిత్రులకు సహాయం చేస్తారు. కోర్టు వ్యవహారాలు బాగా ఉంటాయి. వారం ఆఖరులో మీ మంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు.

కుంభం: వ్యాపారంలో ఆదాయం బాగా ఉంటుంది. ప్రయాణాలు ఫలిస్తాయి. సమయానికి యేదో ఒకవిధంగా డబ్బు చేతికి రాగలదు. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉంటుంది. సాహిత్య కళా రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

మీనం: వృత్తిలో శ్రమ కలుగుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం మధ్యలో అనుకూలత లభిస్తుంది. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. ప్రయాణాలోచనలు చేస్తారు.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది.

—మహేష్

వంటలొచ్చిన భార్య



కృష్ణప్రియ

అతనికి బాగా నమ్మకం, రాధ చాలా బాగా వంట చేస్తుందని; అందుకే సరిగ్గా ఆరుగురు ఫ్రెండ్సుని ఆహ్వానించి తీసుకొచ్చాడు భార్యచేతి నవకాయరుచులు తినిపించి మెప్పు పొందాలని.

వాళ్ళందర్నీ గమనించీ గమనించనట్లు అలా అగాధాల్లోకి చూస్తూ ఇంకెలాగో జాలోవిస్తున్న రాధ దగ్గరకి ఆ ఆరుగురి ఫ్రెండ్సుని తెచ్చి నిలబెట్టాడు.

'నా భార్య, హోం సైన్సు గ్రాడ్యుయేట్.'

పరిచయం చేస్తున్న గోపాలానికి గాలిలో తేలుతున్న ఫీలింగ్ మొత్తం వ్యాపిస్తుంది. స్టిఫ్ కాలరు దానంతటదే పైకి లేచింది. దువ్వుకున్న జుట్టు కూడా అలాగే నిలబడ్డ మాదిరి నిలబడ్డది.

ఆరుగురి నమస్కారాలు చిరునవ్వు ముఖంతో స్వీకరిస్తూ గోపాలన్ని ఓరకంట గమనించింది రాధ.

'ఒసే రాధీ ఉత్తరాదిలో ఉద్యోగం చేసే వాళ్ళకి స్నేహితులు మహా యెక్కువ. జాగ్రత్త సుమీ!...' అని వాపోతున్నట్లు హెచ్చరించిన అక్క మాణిక్యాలదేవి మాటలు మననం చేసుకుంది. పదిరోజులయి కాపురానికి వచ్చిన రాధకి దాదాపు పద్దెనిమిది మంది స్నేహితుల్ని పరిచయం చేశాడు.

విసవిసా నడిచి లోపలికి పోతున్న రాధకి గోపాలం జాలి చూపులు అడ్డువచ్చాయి.

ఆ వచ్చిన వాళ్ళను చాలా సులభంగా వదిలించుకునేందుకు ఒకటే మార్గం. చప్పున పాకెట్టులు తీసి ప్రక్కింటి పిన్నిగారి చిన్నాడ్ని పిల్చి రెండురూపాయలనోటు వాడి చేతిలో కుక్కింది.

వాడికి తెలుసు! మెరుపులా బజారులోకి పరిగెత్తాడు; గోపాలం మొహం [అసలే చిన్నది.] అవగింజంతో సెపరబద్దంలాగా మారిపోవటం గమనించటం యిష్టంలేక కప్పులు తీసుకొచ్చేందుకు లోపలికి వెళ్ళింది.

ఆరుగురు స్నేహితులు క్రొత్త దంపతుల ముద్దు సంసారాన్ని మెచ్చుకోళ్ళతో చదివేవ్వారు.

మోడరన్ డెకరేషన్‌కి రాధకి మంచి ... లొచ్చాయి(ట) — వంటల్లో మరి? ఇల్లంతా కలియజూస్తున్న వాళ్ళతోపాటు గోపాలమూ చూశాడు.

'అయ్యయ్యో!' గోపాలం గుండెలు కొట్టుకున్నాయి. అవతల స్నేహితులంతా అటే చూస్తున్నారు. చప్పునవెళ్ళి అవన్నీ కనపడకుండా యేదైనా అడ్డు పెట్టాలనుకున్నాడు. వాళ్ళంతా అటు చూడనే చూశారు. యిక ఎలా?

కోపం మండుతున్న ముహంమీద చిరునవ్వు పులుముకుని కప్పులందించిన రాధ వయిపు యెలాగో చూడాలని యింకెలాగో చూశాడు గోపాలం.

స్నేహితుల్ని పంపించి నిస్పత్తువగా సోఫాలో కూలబడి పోయిన గోపాలాన్ని చూసి జాలిపడి చేరువగా వచ్చింది రాధ. నవ్వింది రాధ. వెన్నెల కురిసినట్లు నక్షత్రాలు మెరిసినట్లు.



గోపాలం పొట్టలో ఎలికలు పరుగులు తీస్తున్నాయి. నిస్పత్తువగా డైనింగ్ టేబిలు దగ్గర కూర్చుని రాధ వయిపు చూశాడు జాలిగా.

రాధ పెదవి కదపలేదు. కనురెప్పలెత్తి గోడవయిపు చూసింది. గడియారంలో పెద్దముల్లు పన్నెండుమీద చిన్నముల్లు ఎనిమిదిమీద ప్రాకుతున్నాయి.

ఇంకా ముస్తాబవుతున్నట్లు తలెగరేసి కాగితాల ముందు కూర్చున్నది రాధ.

'రాధా! ఆకలి'.

'అబ్బబ్బ, యిప్పుడేకదండి కాఫీ తాగారు! అయినా టయిమ్ కాలేదే. మా కాలేజీలో మేడమ్ ఒకావిడ యెప్పుడూ అంటూండే వారు. క్రమపద్ధతిలో ఆహారం తీసుకోవాలని.

ఆ మాటవేసి కాగితాల్లో మునిగిపోయిన రాధ గోడ గడియారం గంటలు మ్రోగినప్పుడు తలపైకెత్తి చూసింది.

'ఊఁ యిక చేతులు కడుక్కురండి' అంటూ నాప్‌కిన్ ఒకదాన్ని సుతారంగా మడుపుకుంటూ అతి మెలుకువగా అన్నం వడ్డించి కూర్చున్నది.

తినబోయే పదార్థాల రుచులని గురించి ఆలోచించి విసిగిపోయిన గోపాలం ... పుస్తాయో అన్న తలపులో లేడు. కంచంలో ఉన్నవాటిని యంత్రంలా నోటిదగ్గరకి లాక్కుంటున్నాడు.

రాధలో వుత్సాహం కట్టలుతెంచుకు వస్తోంది.

'వంటింటి ప్లానుమీద నో పుస్తకం వ్రాస్తున్నానండోయ్!' గోపాలం కళ్ళు నులుముకుని వంటగదివయిపు చూశాడు గోపాలం. అతని చూపుల్లో భావం అర్థం చేసుకున్న రాధ సమర్థింపుగా మాటలు సర్దేసింది.

'బలేవారండీ! వంటింటి ప్లానంటే మన వంటిల్లే. ఆవి, పై వాళ్ళకి నేనివన్నీ వ్రాస్తూ కూర్చుంటే అవన్నీ యెక్కడివక్కడ పడుండక యేమవుతాయి!'

'మొన్నమధ్య నేను వ్రాసిన కాంప్లెటు) గురించి బోలెడు మెచ్చుకుంటూ వ్రాశారు పాఠకులు. ఇంకా నా మాటలను నాన్న కాని ఎక్కడ మనకి వంటచేస్తే యేమైనాపోతాయా అని చూస్తారు కూడాను.'

అప్పుడే చూసుకున్నాడు: తాను తింటున్న పదార్థాలని. ఆ మధ్య పార్సెల్లో వచ్చిన అల్పప్పచ్చడి, వడియాలు వున్నాయి. ఆ ప్రక్కనే గిన్నెలోది. వేపాకులో కరివేపాకులో— తేలుతున్న కషాయం లాంటిది.

'ఏమిటి చారు వయువు చూస్తున్నారు వెయ్యనా?' రాధ మాటలకి నవ్వు రాబోయి తమాయించుకున్నాడు గోపాలం.

తలూపుతున్న అతని కంచంలో నాలుగ్గరిటెల రసం పోసింది రాధ.

వా ముద్ద నోట్లో కుక్కుకొని జాబు లోకి వెళ్ళపోనివ్వి పేలేమైనా చప్పా యేమో తడుముకుంటూ రాధనుగూర్చి ఆమె వంటకాలలో తీసుకున్న డిగ్రీనిగూర్చి ఆలోచనలో పడ్డాడు పాపం గోపాలం! ●

తినవర్థాలూ — గుణాలూ :

మిరియాలు

మిరియాల చారు ఒక్కటుంటే చాలు, ఎలాగో వోలాగ అన్నం తినేయగలరు చాలా మంది. అయితే ఈనాడు మిరియాల చారుకి కూడా నోచుకోని దరిద్రులెంతోమంది మన దేశంలో ఉన్నారు. జ్వరంపడి లేచిన వారికి మిరియాల చారు అన్నం ఎంతో పథ్యమయిన దనే విషయం మనదేశస్థులకి బాగా తెల్సు. గరమ్ మసాలలో మిరియాలు వేస్తారు. చాలా ఆయుర్వేద మందులలో మిరియాలు పడతాయి. జలుబూ, దగ్గూ కలవారు మిరియాల కషాయం త్రాగుతుంటారు.

సాధారణంగా బజారులో దొరికే మిరియాలు నల్లగా ఉంటాయి. నీళ్లలో నానబెట్టి పొట్టు తీసేస్తే అవి కాస్త తెల్లబడుతాయి. వీటిని తెల్ల మిరియాలని అంటారు.

మిరియాల కషాయం వేడిచేసి అర్చుతుంది. శ్లేష్మాన్ని, కఫాన్ని, కరిగిస్తుంది. రక్తాన్ని శుభ్రపరుస్తుంది. ఆహారాన్నిజీర్ణం చేసేటందుకు తోడ్పడుతుంది.

వాతం, శ్లేష్మం, మేహం, హృద్రోగం, కుష్టు, పురాణజ్వరం, అస్తిగత జ్వరం, అగ్నిమాంద్యం, దగ్గు, జలుబు, క్షయ, ఉబ్బు రోగం, మొటిమలుగల, మూల వ్యాధి గలవారు తగు మోతాదులో కొన్నాళ్లపాటు మిరియాల కషాయం పుచ్చుకుంటే ఆయా వ్యాధులు తగ్గుతాయి.

ఇంతేకాక మిరియాల కషాయం మూత్ర మందు పుట్టే నుద్దను పోగొడుతుంది. వీర్యాన్ని వృద్ధి పొందిస్తుంది. సమధాతువు చేస్తుంది. దేహంలో ఉత్పత్తి అయ్యే మలినాలను వెడలగొడుతుంది. జ్ఞాపక శక్తిని వృద్ధి పొందిస్తుంది. నరములకు సంబంధించిన రోగములు గల వారికి మేలుచేస్తుంది.

మిరియాలచారు సమధాతువు చేస్తుంది. జఠర దీప్తినిస్తుంది. త్రిదోషాన్ని శమింపజేస్తుంది. పథ్యమయినది.

పాలలో కొంచెం పంచదార కాస్త మిరియాల పొడి వేసుకొని రోజూ త్రాగినట్లయితే ధాతుపుష్టి చేకూరుతుంది.

మిరపకాయలు తినడం వల్ల కల్గిన శ్లేష్మ కఫాలను మిరియాల కషాయం హరిస్తుంది. కొన్ని ప్రాంతాలలో కొంతమంది పులిహోర మొదలగు పదార్థాలలో మిరపకాయలకు బదులు మిరియాలు వాడుతూంటారు.

వాంతులవుతున్నాయా? అవుతున్నట్లయితే పరిశుభ్రమయిన నీళ్లలో మిరియాలను ముద్దగానూరి—గచ్చకాయం తేసి ఉండలు చేసి— వయస్సున్ని బట్టి తగు మోతాదులో తింటే వాంతులు కడతాయి. మామూలు వాంతులేకాక కలరా వాంతులు కూడా కడతాయి. వేపిన మిరియాల తేలిక కషాయాన్ని గాని, లేక మిరియాల్ని కుండలో వేపి, అందులో తగుమాత్రం నీళ్ళుపోసి దించి— ఆనీళ్లను కలరా రోగులకిస్తే వాంతులు కడతాయి. ఇంతేకాక ఆమవిరేచనాలు, నీళ్ల విరేచనాలు కడతాయి. గ్రహణి, రక్తగ్రహణి తగ్గుతుంది. పైగా పొట్టకు బలం చేకూరుతుంది. కడుపులోని వాతం వెడలుతుంది. సుమారు అరతులమెత్తు పటిక బెల్లం పాకం పట్టి ముదురుపాకం వచ్చేటప్పుడు అందులో సుమారు అరతులం మిరియాల పొడిని వేసి కొద్దిగా ఆవునెయ్యివేసి కలిపి గచ్చకాయంత ముద్ద ఉదయం వేళ నాలుగైదు దినాలు యిచ్చినట్లయితే గ్రహణి కడుతుంది. లేదా కొద్దిగా మిరియాలను చెక్క ముక్కలుగా చితుక కొట్టి— ఒకటేబుల్ స్పూను ఆవునెయ్యిలో దోరగా వేపి,— భోంచేసేటప్పుడు ప్రథమ కబళంతో మూడు నాల్గు పూటలు పుచ్చుకున్నట్లయితే గ్రహణి, ఆమవిరేచనాలు, నీళ్ల విరేచనాలు కడతాయి.

దగ్గు, గొంతుకనున ఉన్నట్లయితే— తగు మోతాదులో మిరియాల చూర్ణాన్ని తేనెతో కలిపి నాలుగైదు రోజుల పాటు ఉదయం సాయంత్రం పుచ్చుకోండి. లేదా సుమారు పావు తులం మెత్తు మిరియాలను చెక్క ముక్కలుగా చితక్కొట్టండి. సుమారు తుల మెత్తు పటిక పంచదారలో పరిశుభ్రమైన నీళ్ళుపోసి, ముదురుపాకంపట్టి, అందులో చితుకకొట్టిన మిరియాల పొడిని వేసి బాగా కలిపి ఇందుపగింజలం తేసి ఉండలుచేసి—ఆ ఉండ ఒక్కొక్కటి అప్పుడప్పుడు నోటిలో ఉంచుకొని—ద్రవం మ్రింగుతూ వుంటే దగ్గు, గొంతుకనున తగ్గుతుంది. పెప్సు, ఫ్రూట్ సాల్టు చేసేపని యివి చేస్తాయి. మిరియాలకు యింగ్లీషులో పెప్పర్ అని అంటారు.

మిరియాలు ఒకపాలు, సీమసోపు ఒకటిన్నర పాళ్ళు కలిపి మెత్తగా నూరి ఆ చూర్ణాన్ని ఏడున్నర పాళ్ల ప్రశస్తమైన తేనెలో వేసి బాగా కలిసేటట్లు నూరి— ఒక శుభ్రమైన సీసాలో భద్రపరచి, పూటకు ఒకటి మొదలు రెండు డ్రాములు చొప్పున రోజుకు రెండు లేక మూడు పూటలా యిచ్చినట్లయితే వృద్ధులకు, బలహీనులకు ఉండే మూలవ్యాధి తగ్గుతుంది. ఇంతేకాక దీనివల్ల గుదస్థానము బయటకు వెలువడడమనేది నయమవుతుంది.

అరతులమెత్తు మిరియాల్ని చితక్కొట్టి తులమెత్తు ఆవునెయ్యిలోవేసి కాచి చల్లారనిచ్చి ఆనేతితో మర్దనచేసినట్లయితే కాళ్లూ చేతుల మంటలు తగ్గుతాయి. మిరియాలతో చేసిన తైలంతో మర్దన చేసినట్లయితే మేహవాత నొప్పులూ, పురాణవాత నొప్పులూ తగ్గుతాయి.

తెల్ల మిరియాలు, నల్లమిరియాలు కంటే సౌమ్యంగా అంటేతక్కువ వేడితో పని చేస్తాయి. రెండింటి గుణాలు సమానమే.

శరీరంలో తక్కువ రక్తం కలిగున్నవారు సెగ సంకటం గలవారు, కాకతత్వం గలవారు మిరియాల్ని అధికంగా వాడితే తలనొప్పి వస్తుంది. గొంతుకకు, గుండెకు, లివర్‌నకు నష్టం వాటిల్లుతుంది.

మిరియాల యొక్క దుర్గుణాలకు విరుగుళ్ళు:— 1. నెయ్యి, 2. పులుసు, 3. మేక క్రొవ్వు, 4. తేనె.

- సేకరణ ఆకుండి సాంబాశివరావు



ఈ దారి ఎక్కడికి?

మహీధర రామమోహనరావు

జరిగిన కథ

పెళ్లయిన కొన్నాళ్లకే జానకి భర్త ఏమైపోయాడో తెలియలేదు. జానకి మాత్రం గుండె రాయి చేసుకుని బొంబాయిలోనే స్థిరపడిపోయింది. ఆమె కొడుకు రవీంద్ర. రెండు దశాబ్దాల తర్వాత ఆ నాళ్లో అడుగు పెట్టింది జానకి. సత్యానందం గారింటికి వెళ్లింది. భద్రక్కగాని, సత్యానందం గారు ఆమెని గుర్తు పట్టలేక పోయారు. తెలిసింతర్వాత సంతోషం పట్టలేక పోయారు. ఆ వూళ్లో జరిగిన ఒక ఆందోళన మూలంగా జానకికి తన భర్త జ్ఞాపకం వచ్చాడు. భద్ర ఆమెని ఓదార్చింది. భర్త వైపు బంధువులను చూడటానికి కాకినాడ వెళ్లిన జానకి రవీంద్ర ఆస్తిలో వాటా కోసం వచ్చారనుకున్న బంధువులు అందుకు రాలేదని తెలుసుకున్నప్పుడు నిశ్చేష్టులవుతారు. మనుమడు రవీంద్రకి స్థిరాస్తిగా కొంత పొలం యివ్వటానికి నిశ్చయించుకుంటాడు కుమారస్వామి. సత్యానందం కొడుకు రామకృష్ణ వచ్చాడని తెలిసి జానకి, రవీంద్ర, భద్ర యింటికి బయలుదేరారు.

17

గుమ్మంలో నిలబడ్డ రామకృష్ణను చూడగానే జానకి గతుక్కుమంది. బలిష్ఠమైన, ఉన్నత విగ్రహం. వయస్సు మీరించి కనిపిస్తున్నాడు. మంచి తెలివీ, ఆలోచనా వున్నముఖం. తెలిసిపోతూనేవుంది. కాని, నిల్చున్నతీరులో కనిపించే సరక్ష్యం, మిలమిల లాడుతున్న కళ్ళలో కనిపించే అవిశ్వాసం, — ఆ ఆకారానికీ ముఖానికీ పొందిక లేదు. ఏదో వుంది లోపం. ఎక్కడుందో అర్థంకాలేదు. పలకరించింది.

'నన్నెరగవు, పరిచయం చేసుకొందాం..'

రామకృష్ణమాట పుల్లవిరిచినట్లు పొడిగా వినబడింది.

'ఎరక్కపోవడమేమిటి ? ఎరుగుదును. జానకి. అతడు రవీంద్ర...'

నవ్వింది.

కూర్చోండి, కూడవండి,' అంటూ, తాను వెళిపోయింది. ఆ మెసగాటను రామకృష్ణ నిరసించుకొన్నటు లేదు. తన వాదం సాగించేడు.

'ఇంక మీకు నేనెవరో తెలియలేదంటే..'

కొత్త మనిషిని, తమ యింటికి అతిథిగా వచ్చినామెను. తన తల్లికీ, తండ్రికీ ఎంతో ఆప్తురాలనుకొనే ఆమెను కటువుగా అనెయ్యడానికి జంకేడు. అతని సందేహం చూసి జానకే అందించింది.

'నా తెలివితేటల్ని అనుమానించావులంటావు. అంతేనా ?'— అని నవ్వింది.

రామకృష్ణ తనకా అనుమానం లేదన్నాడు.

'అయితే నా నిజాయితీని శంకించావంటావు '

'అది చాలా తీవ్రమైన పదం...'

'మరి ?...'

'మీరూ సంప్రదాయం, మర్యాద, పెద్దమనిషితరహా మాటున చలామణీ అవుతున్న బూర్జువా అసత్యాలకు దాసులేనే అనిపించింది. మిమ్మల్ని గురించి నే వూహించుకొన్న చిత్రం వేరు...'

అతను అర్థం అవుతున్నాడనుకొంది జానకి.

'చూసేవా. ఒకరు చెప్పినదాన్నిపట్టి వూహించుకొన్న చిత్రం వేరుగా వుంటుంది. మనం కళ్లతో చూసి, ఎరుకొన్న ప్రతిబింబం వేరుగా వుంటుంది. తమాషా ఏమంటే వాళ్ళందరి చిత్రాలలో లాగే మన దాంట్లో కూడా ఆత్మప్రత్యగ్రములైన అభిమానాలూ, ఆలోచనలూ ప్రతిబింబిస్తాయి. అవి నిజంగా మనమూపుకి మసక అద్దాలు కాక మానవే.'

'అంటే మనం మన నిజాయితీని కూడా అనుమానించుకోవలసిందే నంటారు?'

జానకి తల కదిలించింది.

'చూడు, నిజాయతీకి కొలబద్దలు ఏమన్నా వున్నాయంటావా ? లేక కాళిదాసు దుష్యంతుడికిలాగ కొలబద్దలుగా వుపయోగించగల నిజాయతీ కొందరికి మాత్రమే వుంటుందంటావా ?'

రామకృష్ణ కనుబొమలు ముడేశాడు.

'ఆ దుష్యంతుడు ఏం చెప్పేడో నాకు తెలియదు. ఒక ఫ్యూడల్ యుగపు కవి ఒక ఫ్యూడల్ ప్రభువు నోట ఏం చెప్పించి వుంటాడో వూహించగలను...'

'ఔనా మరి, మన ఆలోచనలు మనల్ని ఎలా తప్పదారి పట్టించే అవకాశం వుందో చూడు. నువ్వు నన్ను, నేను నిన్ను ఇంత క్రితం చూడనేలేదు. ఆఖరికి ఫోటోల్లో కూడ.'

రామకృష్ణ తల తిప్పేడు.

'ఏ వీధిలోనన్నా తారసపడితే, వీరు ఫలానా అని చెప్పుకోగల స్థితి మనకిద్దరికీ లేదు.'

రామకృష్ణ అంగీకరించేడు.

'కాని, ఇక్కడ మనకిద్దరికీ తెలిసింది ఎలాగ? మీ అమ్మతో కలిసి మేమిద్దరం వస్తున్నామని నీకు తెలుసు. అలాగే నువ్వు వచ్చి ఇంట్లో వున్నావని నేనెరుగుదును. నన్ను మీ అమ్మతోగాక వేరే ఎక్కడో చూసివుంటే, నిన్ను ఇక్కడ గాక ఏరోడ్డు మీదనో చూసి వుంటే...'

'గుర్తించలేను.' అన్నాడు, రామకృష్ణ.

'ఇంత క్రితం నా పలకరింపును మర్యాద పేరిట అబద్ధంగా వర్ణించావే, ఇప్పుడేమంటావు'

'ఇదిలా జరుగుతే, అదలా జరుగుతే నన్న తర్కం తప్పిస్తే, మీరు నన్ను, నన్ను మీరు గుర్తుపట్టగలిగేమన్న విషయంలో తేడా వుందా?'

'తర్కాన్ని ఒక్కొక్కప్పుడు విషయం సరిగ్గా అర్థం చేసుకొనేందుకు బుద్ధిపూర్వకంగా ప్రవేశపెడతాం. కొన్ని సందర్భాలలో తెలియకుండానే తర్కభాగం పూర్తి అయిపోతుంది. ఇక్కడ జరిగిందదే. కాని, అది ధృవపరచుకోనిదే నేను నిర్ణయానికి రాదలచుకోలేదు. ఎందుచేత? మీయింటి దగ్గరకు మేం వచ్చేసరికి ఇరవయ్యేళ్ళ కుర్రవాడు ఎవరు కనిపించినా రామకృష్ణ అనే అనుకోనా?...'

రామకృష్ణ నవ్వేడు, ఆమెకు సమాధానం ఇవ్వకుండా రవీంద్ర చెయ్యి పట్టుకొన్నాడు.

'నువ్వు రవీంద్రవు. దానికి తర్కం అక్కర్లేదు. నీ ఫోటో సాధన దగ్గిర చూశా. నీ బొమ్మలన్నింటిని అనూరాధా, సాధనా చూపించేరు. చాల బాగున్నాయి. నువ్వు నిజమైన ప్రజా కళాకారుడివి.'

'అంటే?'— అన్నాడు. తెల బోయిన రవీంద్ర.

'అంటే? బూర్జువా, ఫ్యూడల్, పెట్టుబడిదారీ, సామిక, ఆటవిక కళాకారుడివి కావు. నిజమైన విప్లవ చిత్రకారుడివన్న మాట.'— అని జానకి ఎగతాళి చేసింది.

రామకృష్ణ ఒక్క క్షణం మింగేసేలా చూసి వెళ్ళిపోయేడు. తన పొరపాటుకు జానకి నాలుక కరుచుకుంది.

* * *

'మన జీవితాలు ఎక్కడో పట్టాలు తప్పేయి. ఎక్కడ తప్పేయో తెలియడం లేదు. కాని, తప్పిపోయాయి. తప్పేయి. నువ్వేమన్నా సలహా ఇవ్వగలవేమోనని నిన్ను తప్పకుండా తీసుకురమ్మన్నా. అవసరమైతే మళ్ళీ వెడుదువుగాని...'

అంటూ సత్యానందం ఇంటికి వస్తూనే జానకిని కూర్చోబెట్టేడు. ఒక్క క్షణం క్రితమే రామకృష్ణతోడి సంభాషణ వెనుకలు పట్టింది. సరగగా

అతన్ని వెళ్ళగొట్టేసి వ్యవహారం పాడు చేశావని పశ్చాత్తాప పడుతున్న జానకి, సత్యానందం నిరుత్సాహానికి కూడా మూలం రామకృష్ణే అయివుంటాడనుకొంది.

'ఏం రామకృష్ణ వాదనలు వేసుకొంటున్నాడా?'

సత్యానందం చాల నిరుత్సాహం కనబరిచేడు.

'వాదనా? వాదనకి దిగుతే అదో అందం. ముందే తిట్టుబోతుతనంతో మన నోరు నొక్కడం. తర్వాత తన నిర్ణయాలు వినిపించడం. ఇందాకా నీతో ప్రారంభించినట్లే. అయితే కొత్తదానివి, ప్రథమమూ గనక కొంచెం సందేహించేడు.'

'తిట్టుబోతుతనం?' అని జానకి ఆశ్చర్యంగా కనుబొమ్మ లెత్తింది.

'వాడిప్పుడు ఉగ్ర విప్లవవాది. మనం అంతా పురుగుల్లాంటివాళ్ళం, ఎక్స్ప్లాయిటర్స్.'
— అని సత్యానందం సంగ్రహం చేశాడు.



'వమ్మా నే వాడా పద్యం నా కిచ్చేడు.'

'ఏమిటది ?'

సత్యానందం జేబులోంచి ఒక కాగితం మడతతీసి, జాగ్రత్తగా విప్పి, చేతికిచ్చేడు.

'మహా జాగ్రత్తగా వుంచేవే?'—అంది.

'కాకపోతే ఏళ్లుగా తెలుగుదేశంలో భిన్న తరాల మధ్య ఏర్పడుతున్న అనుబంధాలకు అది అద్దంలా అనిపించింది.'

జానకి ఒక్కమారు పైనుంచి కింది కంటా చూపు సారించి 'ఏమిటేది ?' అంది.

'వంచిమాటల దొంగవంచకుడిని.
కొడుకుమీద గుత్తాధిపత్యంవేసే
పెట్టుబడిదారుని.
ముందుమాపులేని గుడ్డిగవ్వని,
పేడపురుగుని, పెంటపురుగుని,
విష క్రిమిని,
ధర్మరాజుగా చలామణి అయ్యే
రోజులంక లేక
నీ స్వేచ్ఛాసాహసాల్ని భస్మంచేసి
లొంగదీసుకొనే ప్రయత్నం ఇక సాగదు.'

సర్వనామాలు బదలాయించి చదువుతూ సత్యానందం గొంతు పట్టేసినట్టు ఒక్కున ఆగేడు.

'మీవాడు కవిత్వం వ్రాసాడన్నమాట.'

'వాడిది కాదు. వరంగల్లులో వాని నేస్తుడు ఎవరో వ్రాసేరట.'

'బాగుంది.'

'వాళ్ళమ్మకింకా తెలీదు. తనవాటా డబ్బు ఇచ్చెయ్యమని వచ్చాడు.'

'—అంటే రివిజనిస్టుతో సంబంధం వుంచుకోడం ఇష్టం లేకనా ?'— అంది జానకి,

'ఆయుధాలకోసం...'

'ఊహూ.'

'అడవుల్లోకి పోతాడట.'

'చదువు మానేశా...'

'ఇదివరకే మానేసి వుండకపోతే...—'మన విద్యావిధానం ఒక పెద్దకుట్ర...'—అన్నాడు.'

జానకి మనసులో అనేక ప్రశ్నలు మెది లే. తండ్రికీ కొడుక్కూ వైమనస్యాలు ఈ రూపం తీసుకొన్నాయా ? అసలు వీడు ఏల్లాంటివాడు ? దుస్సహ రిగాయా ? వాటికీ అతివాదం డబ్బుకోసం ఈ పద్ధతులు వసలంబిస్తున్నాడేమో ?

కాని, ఆ ప్రశ్నలేవీ పైకి అడగలేదు. తాను వింత అపురూపాలనుకొన్నా, తానే సలహా చెప్పమంటూ ఆ ప్రస్తావన తెచ్చినా కొడుకునుగురించి తండ్రి ఏం చెప్పగలడు?

'గట్టి వుద్దేశంతోనే అన్నాడంటావా?'

సత్యానందం తల తిప్పేడు.

'చిన్నప్పుడు వుద్యమాలు, పార్టీలూ, రాజకీయాలూ అంటే నాకూ, మిత్రులకీ వింత అభినివేశం, ఆవేశం వుండేదో ఈ వేళ వానిలో అంతకన్న తీవ్రమైన ఆవేశం వుంది. తన పూర్వతరంమీద వానికున్న ద్వేషం, అసహ్యం మాకెప్పుడూ లేదేమో. మనందర్నీ గురించీ వాడి నిర్వచనం ఒక్కటే. ఫిక్సెడ్ డిపాజిట్ల ఆదాయంమీద బ్రతుకుతున్నారు—అన్నాడు.'

జానకి ముఖాన చిరునవ్వు తోచింది.

'బాగుంది. మంచి ఉపమానం.'

సత్యానందం విస్తుపోయేడు. జానకి కూడా అల్లాగే అంటుందే!

'కాకినాడలో నా మరిదిని చూశా. ఆయనకూ ఈ అభిమానాలూ, అసహ్యాలూ ఇంత తీవ్రంగానూ వున్నట్లనిపించాయి. ఇక్కడ మీవాడు. నేనెరగను కాని, పోలీసులు చంపేసిన కేశవరావూ ఇంత తీవ్రం, తీవ్రడం చూపేవాడట...'

'కుర్రవాళ్ళు. ఒకవైపు రగని శివాలు; మార్క్సిస్టులు బండిని పెడదారికి పట్టించారు. ఆ బండి అఖాతంలోకి ఈడ్చేస్తూంది.'

'బావా, బండి పెడదారి పట్టడంలో మన బాధ్యత అసలు లేదనుకోకు. అంత ర్జాతీయంగా పరిస్థితులు మారి శాంతి యుత పద్ధతులలో కూడ సోషలిజం వచ్చే అవకాశాలున్నాయని నీ వాదం. గీపెట్టుకు చచ్చినా అది జరగదని వాళ్ళ వాదం... పరమార్థంలో కమ్యూనిస్టులా, మార్క్సిస్టులా వాదనలకి కీలకం అదే.'

'అంతేలే, దానికి వ్యక్తిగత స్వార్థాలూ, అహంకారాలూ జతపడి గందరగోళ పరిచాయి గాని...' అన్నాడు సత్యానందం.

'ఈవేళ మనం కుర్రవాళ్ళని నిందించ వలసిన పనేమిటి? నిన్న ఏదో సందర్భం వచ్చి మా మరిదిగారు భార్యతో అంటు న్నాడు. 'ఈ వ్యవస్థకు శస్త్ర చికిత్సచేసి, కొత్త వ్యవస్థను స్థాపించాలంటే త్యాగాలు, బలిదానాలు తప్పవు.' అంటున్నాడు. ఎవ రిదో కవిత్వలోంచి కాబోలు. ఆ చదివిన పద్ధతి ఆశ్చర్యంగా వుంది.'

సత్యానందం జ్ఞాపకం చేసుకొన్నాడు.

'రామకృష్ణ అన్నాడమ్మా ! అటు వంటిదే. చెప్తానుండు—'నేను చిందించిన రక్తం, ఈ సంధ్య. నేటి స్వప్నం, రేపటి ఉషస్సు— అదీ' అన్నాడు.

'ఔనా ! యువతరంలో రేగుతున్న మహోజ్వలమైన జ్వాల ఇది! కాని, రాజ కీయ పార్టీలు యువజనులు తేలిగ్గా ఒతి కెయ్య చూస్తున్నారంటున్నాయి. మనపార్టీ యువతరాన్ని ఆకర్షించలేక పోతున్నదని మనం అందరం, ఇద్దరు కలుసుకున్నప్పు డల్లా గోలపెట్టడం మామూలైపోయింది. ఇప్పుడేమంటావు? వాడు బాగా చెప్పేడు. ఫిక్సెడ్ డిపాజిట్ల మీద బ్రతుకుతున్నా మన్నాడూ? బ్రహ్మాండంగా అన్నాడు...'

జానకి పక్కున నవ్వేసింది. సత్యానందం మధురు కొట్టుకొన్నాడు.

ఓం నమః శివాయ

కంll శర్ గొట్టుకొందు రేలనో
శావ్ యని ఎగర గొట్టెద వారి
గుట్టులన్
శికాణ లేని నీతులు
శీక్‌గా బోధింతురు కుచ్చితము కాంకంతా

కంll తు, నిన్ను ఇరుకించలేవయ్యా
తూ నా హృదయాందోళన నిర్భర
నిబిడము య్యో
శ్రీం, కృంగ కృశించ చండికను
తృూ, క్రూరగాను శూరను అపర
శివ భక్తున్.

కంll శే, లెల్ల జాతి జనులకు
శే, నుద్బోదింతు నేకాగ్రచిత్తనై
ఉమేశా
శై యని నాట్యమాడన్
శొ, భోల్లన ఏడ్చెద భావి బాలికల
భంగిన్

కంll శో, కోటికి నే నొక్కతె
శౌ సం రక్షించ జాల బాలికలదో గతిన్
శంగ్‌మని నృత్య సేతురు
శః తహతహలాడి తత్తరిల్లి పోదుదేవా.

రచయిత్రి: శ్రీమతి సరస్వతీగిరి

'కాని, దాని ఫలితం వింత భయం
కరం? మన పిల్లలు తమకూ, దేశానికి
కూడా కాకుండా అయిపోతున్నారు. ఈ
త్యాగాలు, ఈ ఆత్మార్పణలు నిష్ప్రయో

ఏం కావలసిందేనా? ఏమిటే వారి?'
జానకి 'వాళ్ళని మార్చడం సులభం
కాదు'— అంది.
'వాళ్ళకి చావు భయం లేదు. ఆస్తి

మమకారం లేదు. దేశం బాగుపడాలనే
మహదావేశం వుంది. కాని, వారు దారి
తప్పేరు. తమ త్యాగాలు, సాహసాలు, దేశ
భక్తి కొరగాకుండా చేసుకొంటున్నారు.

ఈదారి ఎక్కడికి?

ఏం ? ఎందుచేత ? వాళ్ళ తండ్రులు ఎంతెంతో త్యాగాలు చేసినవాళ్ళే. ఎంతో అనుభవం వున్నవాళ్ళే. కాని, వీళ్ళు అనుభవంలేని వాళ్ళలాగా ఎందుకు వ్యవహరిస్తున్నారు? దానికి కారణం మనం!'

'మనమా' అన్నాడు సత్యానందం విచారం, దిగ్భ్రమతో.

'మనమే. ఇంకా అనుమానమా ? 1948–50 పోరాటాలు వ్యక్తి హింసావాదంగా దిగజారి శిథిలం అయాయి. కారణం ఏమిటి? ప్రజా పోరాటాలు వ్యక్తి దౌర్జన్యవాదంగా ఎందుకు మారినాయి ? నో వంట బ్రాహ్మణ్ణో, నో గ్రామ కరణాన్నో, పటేలునో పెద్ద పథకం వేసుకొని చంపడం నిష్ప్రయోజనకార్యం ఎందుకయింది ? ఒక మహోద్యమంలో దౌర్జన్యాలు జరగడం వేరు. దౌర్జన్యాలనే వుద్యమంగా నడపడంవేరు. ప్రజావుద్యమాలలో వున్న ఈ కీలకాన్ని గురించి మనం చెప్పడానికి ఏం ప్రయత్నించేము? చెప్పు! ఈ విధంగా సిద్ధాంతజ్ఞానం మన తరువాతి తరానికి ఇవ్వలేదు. ప్రజాసంఘాలను నిర్మించడం కాగితాలకే పరిమితం చేశాం. మహా ఆయితే పార్టీలోని ముఠాల బలాబలాల ప్రదర్శనకు అవి రంగస్థలం అయాయి. తప్ప మనం చేసిందేమిటి ? తమరి నేడు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి యువతరం చేతికి నిర్మాణాల బలం ఇవ్వలేదు. మెదడుకు సిద్ధాంతాల పరిజ్ఞానం కలిగించలేదు. వాళ్లు ప్రపంచాన్ని చూసే సరికి ఏం మిగిలింది ? చీలిపోయిన పార్టీలు. ఛాయా మాత్రమైన అనుభవం. భయానకమైన తప్పుడు భావాల వారసత్వం. మనం వదలిన కొన వాళ్ళు అందుకొన్నారు. ప్రజాసంఘాల నవసరం. వ్యక్తిగత సాహసచర్యలతో విప్లవం. రెనేడెబ్రే పుస్తకం చదివేవా ? గువేరా డైరీ చదివేవా? అవి వాళ్ళకి ప్రమాణ గ్రంథాలయాయంటే తప్పెవరిది ? తప్పొప్పులు వేర్పరించుకోలేని స్థితికి వాళ్ళని వొదిలేశాం. బావా ! తప్పు మనది. యువతరం నష్టపడింది. దాని బాధ్యతలో ఎవరిదెంత వాటా యన్న జిజ్ఞాస అనవసరం. ఏం చెయ్యాలో ఆలోచించాలి.'

సత్యానందం లేచి ఆందోళనగా అటూ ఇటూ పచార్లు చేయడం ప్రారంభించేడు.

'రామకృష్ణ విషయం ఏం చెయ్యను ?'

'మీ రామకృష్ణని దృష్టిలో పెట్టుకొని ఏమీ చెయ్యలేవు. చెయ్యకు. నువ్వు మంచిదనుకున్న పని చేయి. అది నిజంగా ప్రజలకు సాయపడుతూందనే విశ్వాసం కలిగి, తమదారి తప్పు అనే పరిజ్ఞానం ఏర్పడితే తప్ప యువజనం తిరిగి చూడదు..'

'ఈ లోపున ?...'

'ఈ ఇరవయి. పాతికేళ్ళ అవజ్ఞకి మూల్యం చెల్లిస్తాం. మనం ప్రజల విషయంలో ద్రోహమే చేసేమంటే కోపం వస్తుందా ? నిజంగా మనం చేసినదాని ఫలితం అదే. దానికేంతో మూల్యం చెల్లించాం. ఇంకా అది పూర్తి కాలేదు. ఒకతరం జనాన్ని పోగొట్టుకొన్నాం. ఇప్పటికేనా కళ్ళు తెరుస్తామా?...'

సత్యానందం తల చేతబట్టుకొని కూలబడ్డాడు... 'అయ్యో !'

* * *

తూర్పు కోస్తా బహు తీవ్రమైన తుపాను దెబ్బకి అల్లల్లాడి పోతూంది. ధారాపాతంగా వర్షం, చెట్లని మెలి తిప్పేస్తున్న గాలి. తలుపులు బిగించి లోపల కూర్చున్నా ప్రకృతి విజృంభణకు ఇళ్ళే కదిలిపోతున్నట్లనిపిస్తూంది. రామకృష్ణకి మంచం దిగాలని కూడా అనిపించడంలేదు. వెంటిలేటర్లలోంచి పడుతున్న వెలుతురు చూస్తే తెల్లవారినట్లుగా వుంది. కాని మబ్బుల్లో ఎంత పొద్దుపోయిందీ తెలియడం లేదు. గాలి హోరు, వాన హోరులో ఇంట్లో ఎవరన్నా లేచేరో లేదో కూడా తెలియడం లేదు. ఒక్కనిముషం లేచి కూర్చుని, మళ్ళీ పడుకుంటూండగా తల్లి గొంతుక వినిపించింది.

'ఏరా ?'

కంఠస్వరం కొత్తగా వినిపించి రామకృష్ణ వులికిపడ్డాడు. 'ఊఁ' అంటూ దుప్పటి నడలించకుండానే మంచంమీద సర్దుకొన్నాడు.

'ఏం ఇంకా లేవలేదూ?'

'రాత్రి గాలికి నిద్రపట్టనేలేదమ్మా!'

'ఇప్పటిలాంటి యింట్లో ఎదురులూ, దండ్లూ మధ్య పవ్వళింపేను. బయట గాలి. వానాగా వుంది గనక నీకు నిద్ర పట్టలేదు కదూ.'

'గాలికి ఇల్లే వూగిపోతూంటేను?'

'ఈ వన్నెవాడివి అడవులో, దారితెన్నూ

లేని పుంతల్లో, తిండీ తిప్పలూ లేకుండా పోలీసోళ్ళు ఏ మూలనుంచి వస్తున్నారోయని కావలా కాచుకుంటూ ఒక్కరోజన్నా నిల బడగలవని వీలా అనుకొన్నావోయ్.'

తన రాక ఏమిటో, ఎందుకో తండ్రి ఆమెకు చెప్పేసేడన్న మాట. చెప్పకుండా వుంటాడని తానూ అనుకోలేదు. ఆ మాట వింటే ఆమె ఏడుస్తుంది. బతిమాలు తుంది — అని అతని అంచనా. ఆమె ఏడ్పుని చూడలేడు. తనకీ ఏడుపు వచ్చేస్తుంది. అల్లాంటి పరిస్థితిని ఎదుర్కో లేకనే అతడు ఇంటికి రావడానికీ, తండ్రిని డబ్బు అడగడానికీ తటపటాయించేడు. కాని. ఇంక ఆలస్యం అయిపోతూంది. పని బిగువుమీద వచ్చేడు. తల్లి వాళ్లో లేదు. సంతోషం కలిగింది. తండ్రితో జగడం వేసుకొన్నాడు. లేకపోతే ఈ బంధాల నుంచి బయటపడడం సాధ్యమయ్యేలా కని పించలేదు. రాజకీయాలలో తేలిక చేశాక, ఆయన జీవితాన్నే వెక్కిరించడం ఆయన నడవడికను యద్దేవా చెయ్యడం, ఆయననే తుస్కారించడం కష్టం కాలేదు. కాని, తండ్రిలాగ తల్లి వాదన వేసుకోదు. ఏడు స్తుంది. ఆమెను అవహాస్యం చేసేందుకు ఆమెకు రాజకీయాలు లేవు. ప్రేమగా బ్రతిమిలాడతుంది. ఆవిడ ఆయుధాలు భిన్నం. వాటిని ఎదుర్కోడం గురించి తెల్లవార్లూ ఆలోచిస్తూనే వున్నాడు. ఏమీ తోచలేదు. మొండితనంగా భరించి, తోసుకు పోవడం తప్ప మరి దారి లేదనుకున్నాడు. కాని, తీరా చూస్తే ఆమె ధోరణి తాను భయపడినట్టుగా లేదు. వాదనలోకి పెడితే అది తనకు అనువైన మార్గమే. అందు చేత దుప్పటి కూడా తియ్యకుండానే ఆమె దాడిని విగతాలిలో తోసెయ్యబోయేడు.

'కించిద్భోగం భవిష్యతి అన్నారు కదమ్మా!'

ఈమారు తల్లి నిజంగా నెత్తిన పెద్ద బాంబే వడేసింది.

'సరస్వతితో సరాగాలు కూడా కించి ద్భోగంలో భాగమేనా?'

రామకృష్ణ ముసుగు లోపలనే నీరు గారిపోయేడు. నిజానికి సరస్వతి తన భార్య. తమ చదువుల మూలంగా ఆగేరు. తన ప్రయత్నాలు గురించి ఆమెతో చెప్పాలనే ఆలోచనతో ఆమెను అగ్రహారం రమ్మని రాసేడు. వచ్చింది. తల్లిలేని అవకాశం తీసుకొని, ఆడపిల్లల్ని క్రిందికి పొమ్మని మేడ స్వాధీనంలో వుంచుకొని ఆమెతో రెండురోజులు మంతనాలు సాగించేడు. ఆ మంతనాలకు ముందు అతడు ఏ నిర్ణ యాలు చేసుకొన్నా, ఆమె ఎదుట అవి నిలబడలేదు. అవి ఎవ్వరికీ తెలియు లేదని అతని విశ్వాసం. ఇప్పుడు తల్లి ఆ ప్రసక్తి తెచ్చేసరికి గుండెలు ఆగిపోయి నట్టయింది. మాట్లాడలేదు.

భద్ర వదలలేదు. ఝుణంఝుణ లాడించ సాగింది.

'ఎవరు మీ నాయకుడు? కోయల్నీ కొండవాళ్ళనీ పట్టివుంచి, ఏకంచేసి నిలవడం కోసం ఆతడు నాలుగు తెగలనుంచి పెళ్ళాల్ని చేసుకొన్నాడట! ఈమధ్య అయిదోదాన్ని కూడా కట్టుకొన్నాడని పత్రికల్లో చదివాం.'

పత్రికలనేసరికి రామకృష్ణకి వెర్రికోపం వచ్చింది. దుప్పటీ తన్నేసి లేచేడు.

'బూర్జువా, ప్రజాద్రోహి, అభివృద్ధి నిరోధక, రొచ్చుగుంట పత్రికల మాటలు నమ్మకూడదమ్మా!'

'నమ్మకూడనిదేది? అయిదో పెళ్లి మాటా? మొదటి నాలుగూ గడానా? కాక, అసలు ఆతడే అబద్ధమా?...'

భద్ర కుర్చీ లాక్కుని కూర్చుంటూ; ఆ సదసత్సంశయం తేల్చుకోదలచుకొన్నట్టు డబాయిస్తూంటే రామకృష్ణ తెల్ల బోయేడు.

'ఏం మాట్లాడవు?...' అని భద్ర గద్దించింది.

'నేనెప్పుడూ ఆలోచించలేదు.'— అన్నాడు పిల్లిలా.


'ఇంక ఏమిట్రా నువ్వు ఆలోచించింది? అడవుల్లోకి నువ్వెళ్లా వెళ్ళడం, లేక దేశా న్నంతనీ అడవులకి పట్టిద్దామనుకున్నావా? మీ నాయకత్వం సంఘాన్ని ఎక్కడికి తీసు కెడుతుంది? మీరు అనుకుంటున్నట్లు. విషం కక్కే బూర్జువా, ఫ్యూడల్ యుగాలకి కూడా కాదు. ఇంకా వెనక్కి. సెల్యూకసు కూతుర్ని చంద్రగుప్తుడు పెళ్ళి చేసు కొన్నాడు. గజపతిరాజుల కూతుర్ని కృష్ణదేవరాయలు చేసుకొన్నాడు. బహు భార్యాత్వమే కాదు. ఆడుదాని ద్వేషం కూడా వాళ్ళకి పాటింపు కాకపోయింది. ఈనాటి పదుచువాళ్ళు ప్రేమా, పెళ్ళీ అంటున్నారు...'

'నేనేమన్నానమ్మా!...' అన్నాడు రామ కృష్ణ సమాధాన పరిచే ప్రయత్నంలో.

'ప్రేమించేను. పెళ్ళి చేసుకొంటా నన్నావు మేమంతా సంతోషించాం.'

'మరి?'

'ఇదేమిటి? అడవుల్లోకి పోతానంటూ నీకు మళ్ళీ ప్రేమ — పెళ్ళి ఏమిటి? ఎందుకు? దాని గొంతు కొయ్యడానికా? లేకపోతే మీ నాయకుడిలా ఇక్కడొకర్ని అక్కడొకర్ని కట్టుకొని మైదానాలకీ పర్వత ప్రాంతాలకీ వారధి కడదామనా?'



ఈ దారి ఎక్కడికి?

రామకృష్ణకి మాట తోచడంలేదు. తన మనస్సులోది పూర్తిగా చెప్పడం ఇష్టం లేదు. ఏం చెప్పాలో, ఎంతవరకు చెప్పాలో అర్థం కావడం లేదు.

'బహు భార్యాత్వాన్ని ఆఖరుకి చట్టం కూడా నిషేధించింది. అది బూర్జువా ప్రభుత్వం చేసిన చట్టం గనక ధిక్కరించాలా? కుళ్ళిపోయిన, కష్టపు సమాజం లోని ఆచారం గనక నిరాకరించాలా? విప్లవానికి అవసరమైతే ఆ శ్రీకృష్ణపరమాత్మకాలం నాటికి సర్దుకొన్నా ఫర్వాలేదా?...'

తానూ, తన మిత్రులూ విప్లవరూ కూడ ఆ వార్తలో వున్న గుంట చిక్కుల్ని గురించి ఆలోచించలేదు. ఒక విధంగా నలుగురు పెళ్ళాల్ని చక్క బెడుతున్న ఆతని మగటిమిని మెచ్చుకొన్నారేమో కూడా. ఆ నాడు పార్టీలో ఎటువంటి నాయకుడో ఆయు విరగరు. గెరిల్లా యుద్ధపు అవసరాలు కొత్త నాయకత్వాన్ని, కొత్త నిర్మాణాన్ని తెస్తాయన్నాడు రేవేదో బే ఇప్పుడు తల్లి మరో ప్రశ్నను తెస్తూంది. సామాజిక లక్ష్యాలు కూడా మారుతాయా?

ఆ ఆలోచనలలో తల్లి తన సమాధానం కోసం కాచుకొని వున్నదని కూడా మరిచేడు. కాని, ఆమె వదలలేదు

'ఏం మాట్లాడవు?' అని గర్జించింది.

'ఏం చెప్పమంటావు?'

'ఏమిటా? మిమ్మల్ని పెళ్ళి చేసేసుకో మన్నాం. చదువులు కావాలన్నారు. సరే నన్నాం. ఇప్పుడు ఆత్మ త్యాగం చెయ్యడానికి అడవుల్లోకి, పోతానంటూ ఆ అమ్మాయిని రప్పించి, ఇక్కడ కాపురం ప్రారంభించడంలో ఏమిటి నీ వుద్దేశం?'

'మాట్లాడకోడం కూడా పనికి రాదా?' అన్నాడు, రామకృష్ణ మొండిగా.

మనస్సులో రగులుతున్న కోపాన్ని భద్ర అణచుకొన్నా, అతని మొండి సమాధానానికి ఏ రూపంలో సమాధానం ఇవ్వాలో అర్థం కాలేదు. తల్లి నోరు నొక్క గలిగిన ధైర్యంతో రామకృష్ణ మరో అడుగు ముందుకు వేసేడు.

'నీకెవరు చెప్పారో, వట్టి కల్పనలు. ఎంత విగ్రహం లేని వాళ్ళమూ?...'

కా అతడెటువంటి దీమా. దబాయించి చూపగలిగేవాడో, కాని భద్ర భగ్గుమంది.

'సరస్వతీ!'

ఆ పిలుపుకోసమే, గుమ్మం వెలపల నిలబడి వుందో యేమో, ఆ పిలుపు గొంతులో వుండగనే సరస్వతి గదిలోకి వచ్చింది. భద్ర కుర్చీ వెనుక తల వంచుకొని నిలబడింది.

ఆమె రాకతో అతనికి పరిస్థితి అర్థం అయిందనిపించింది. ఇంకా ఏం చెప్పింది? ఎంతవరకు చెప్పింది? పోలీసువాడి కేనా ఇలా చెప్పేసే మనిషే కదా అనిపించింది. ఇంత బలహీనురాలా తనకి పెళ్ళాం?' అనిపించింది. కోపం వచ్చింది. వంచంచీ దినుంచి వురుకుతున్నట్లు గమ్మున జరిగి, కాళ్ళు క్రిందికి వేలాడేసు కూర్చుని ముందుకు వంగేడు.

'నువ్వే చెప్పేవా?'

సరస్వతి కంగారుపడింది.

'వారికి అన్నీ తెలిసిపోయాయి.'

భద్ర మధ్యవుండి ఆతని చూపుల తీవ్రతకి తల వంకించింది.

'వీడా...నువ్వు ఎన్నుకొన్న మగడు! ఒక్క క్షణం క్రితం సర్వం మిథ్య అన్నాడు. ఈ క్షణంలో డబాయిస్తున్నాడు. కల్పన జేస్తున్నాడు. అభాజనుడు...'. అని భద్ర కుర్చీలోంచి లేచింది.

అదివరకు తానుచేసినది తప్పో. వొప్పో కాని, ఇప్పుడు చేసింది మాత్రం గొప్ప తప్పు అని రామకృష్ణ గ్రహించేడు. తల్లిని శాంత పరచడం తక్షణావసరం. అంతకన్న ముఖ్యావసరం సరస్వతి మంచితనాన్ని కాపాడు కోవడం. నూతన రాజకీయాలు గతాన్నంతనూ తుడిచి పెట్టేద్దామంటున్నాయి. పెళ్ళి అనేది కొత్తదా, పాతదా? ఏ రూపంలో? అవన్నీ ఆలోచించుకోవలసి వుంటుందనుకోలేదు. ఇప్పుడా వ్యవధి లేదు. చటుక్కున సర్దుకొన్నాడు.

'హఠాత్తుగా అడుగుతే, ఏం చెప్పాలో తెలియక...'

'ఇప్పుడేనా, మన అంతరంగం బయట పడేది, అప్పుడే నువ్వు ఏం మనిషివో. ఎటువంటివాడివో...' ఒక్క విదిలింపుతో అతనిని పక్కకు పెట్టింది.

'నువ్వు పెద్ద చదువు చదువుతున్నావు. మంచిచెడ్డలు ఎరుగుదువు. కాని ఆడపిల్ల వు. వీడు నా కొడుకే అయినా జాగ్రత్త. పెళ్ళి చేసుకోండి వెంటనే...' అంది.

సరస్వతి తల వొంచుకొంది.

'రిజిస్ట్రర్డు పెళ్ళిచేసేసుకొని ఆరునెలలయిందండి.'

'ఔనమ్మా!' అన్నాడు, ప్రాధేయపూర్వకంగా రామకృష్ణ.'

భద్ర తెల్లబోయింది. ఒకవిధంగా ఇంతవరకూ మనస్సును వేస్తున్న చింతతీరింది. కాని, అదివరకు లేని కొత్త బాధ కలిగింది. తన అంగీకారం వున్నా, తనకు తెలియకుండా పెళ్ళిచేసుకోడం ఎందుకు? తమరిని భిన్నపరచడం నూతన రాజకీయాలలో భాగమా? భద్ర ఒక్క క్షణం వూరుకుంది.

ఆమె వెనుకనుంచి సరస్వతి ఏదో సంజ్ఞ చేస్తూంది. కాని, రామకృష్ణకు అది అర్థంకాలేదు. చేసేది లేక సరస్వతే ముందుకు వచ్చింది.

'నాదేనండి. తప్పు. నా పట్టుదలేనండి.'

ఆమె మాటలు వినిపించుకోనట్టు భద్ర కొడుకును అడిగింది....

'అడవులకిపోయే ఆలోచన కొత్తగా పుట్టిందా?' అంది.

'ఇద్దరం కలిసి వెళ్ళిపోవాలనేనమ్మా!'

భద్రకు దుఃఖం ఆగలేదు. గబగబా గదిలోంచి నిష్క్రమించింది. వెనకవస్తున్న కొడుకునూ, కోడలినీ చేయి విదిలింపుతో వారించి, తలుపులు 'ఛట్టు'న వేసి వెళ్ళిపోయింది.

సరస్వతి భర్తను కోప్పడింది.

'మామూలుగా జరిగిపోయే వాటికి పెద్ద పెద్ద మాటలతో మెలికలు వెయ్యడం,



సాఫీగా జరిగే పోనిని గొడవలోకి తేవడం ఎందుకంటే విన్నారు కాదు. చూడండి అవసరం విన్నవంతో వింత రభస తెచ్చారో.'

క్రిందినుంచి పిలుపు వినబడి ఇద్దరూ ఆలకించారు,

'రామకృష్ణా! సరస్వతీ! రవీ!...'

సరస్వతి గుమ్మంవేపు కదులుతూ

'రాండి'—అంది. 'జానకమ్మగారు!'

* * *

రాత్రి తెల్లవార్లూ పెనుగాలీ, కుంభవృష్టి. ఇప్పుడిప్పుడే కొంచెం కొంచెం తగ్గుతున్నట్లనిపించి సత్యానందం వీధి తలుపు తెరిచాడు.

రఝుమ్మని గాలి అతని చేతులనుంచి లాక్కొని తలుపుల్ని గోడకేసి కొట్టింది. విసురుకి వర్షపుజల్లు వరాండా దాటి సావట్లో కంటా వచ్చేసింది.

మబ్బులు మూసుకొనివున్నా వీధంతా తెరిపిగా కనిపించింది. వాకిట్లోవున్న పువ్వుల మొక్కల్ని ఒక్క ఆకులేకుండా దుల్చిపోయి నేలనంటుకుపోయింది. కొమ్మలు విరిగి దొడ్డి అంతా దొర్లుతున్నాయి. వీధిలోవున్న కొబ్బరిచెట్లు తలలు వరేసి మెలి తిప్పినట్లు, విరిగిపోయి వ్రేలాడుతున్నాయి. వాని మువ్వుటాకులు కూడా నిల్చుని లేవు. చాల ఆకులు విరిగిపోయి మానుచుట్టూ రాసుకొంటూ వ్రేలబడి వున్నాయి.

ఇంటికి ఎదురుగావున్న పెంకుటింటి మీద పెంకులు జారిపోయాయి. పెణకలు విరిగిపోయాయి.

అది చూసేక హరిజనపేట మాట గుర్తు వచ్చింది. పడుకోబోయేటప్పుడు అనుకొన్నారు. వాళ్ళని గురించి.

ఆమాట తోచగానే మనస్సు కలక వేసింది—'పేటవాళ్ళు ఏమయిపోయేరో...'

ఇనప్పెట్టెలావున్న తమ యిల్లు ఈకాడికి వచ్చింది. హరిజనపేట నామరూపాలు మిగిలాయా? ఆడాళ్ళు, ముసిలాళ్ళు, పిల్లలు, ఏమయ్యారో...

ఒక్కక్షణం ఆగలేకపోయేడు. రాత్రే ఎందుకు వాళ్ళ సంగతి చూడలేదనిపించింది. అందులో పంచాయతీబోర్డు అధ్యక్షుడుగా కూడా తనకు ఆ బాధ్యత వుంది. అంతకన్న అధికం కమ్యూనిస్టుగా. తన అశక్తతకి సిగ్గుపడ్డాడు.

జానకి చెప్పినట్లు కుర్రాళ్ళు తిట్టేరంటే ఆశ్చర్యమేముందని తన్ను కించపరుచుకొన్నాడు.

'మెతకదనం; మెతకదనం' అనుకున్నాడు.

భార్యని కేకేసేడు. వంటింట్లో వున్నదేమో ఆమెకు మాట వినిపించలేదు. జానకి వచ్చింది.

'ఏం బావా?'

'వీధి తలుపు వేసుకోండి. పేటలా వెళ్లేకేసి పోయొస్తా. ఒక్క యిల్లుకూడా వుండేలా లేదు. అంతా ఏమయ్యారో.'

ఆమాట తమ కందరకూ రాత్రే తోచింది. కాని, ఆ చీకట్లో, గాలిలో, వర్షంలో వెళడం సాధ్యం కాదనిపించింది. చెట్లు కూలుతున్నాయి. నీటికి మెరకలూ, పల్లాలూ సరిసమానం అయిపోయాయి. చలి. జాలిపడ్డారు. ఇరవయ్యేళ్ళ తరవా- అనంతరం కూడా దేశాన్ని ఆ స్థితిలోనే వుంచిన కాంగ్రెసును తిట్టుకొన్నారు. తమ అసమర్థతను చూసి మనస్సులోనే గుంజాటన పడ్డారు. అంతే. వూరుకున్నారు.

'నడు, నేనూ వస్తున్నా'నంది.

'ఈ గాలీ, వర్షంలో నువ్వెందుకుగాని నువ్వా, భద్రా ఇంత గంజేనా కాచండి. అవసరం కావచ్చు.'

ఆ మాటా నిజమే అనిపించింది.

'అయితే కుర్రాళ్ళని తీసుకెళ్ళు.'

కుర్రవాళ్ళని సుఖంగా పడుకోనివ్వక గాలీ వానాలో కష్టపెట్టడమా, అనిపించింది.

'ఎందుకులే, పడుకున్నారు. పడుకోనీ...'


కాని, జానకి ఒప్పుకోలేదు.

'ఇలా దయతలచే కుర్రాళ్ళని పాడు చేస్తున్నాం' అంది.

'రామకృష్ణా! రవీ!' అని పిలుస్తూ, లోపలికి వెళింది.

ఆమె ఆలోచన మంచిదేననిపించి వరాండలోకి వేసిన కాలు వెనక్కి తీసుకొని, సత్యానందం వెనక్కి జరిగేడు.

(ఇంకా ఉంది)



ఇటీవల ఖమ్మంలో జరిగిన మల్లెలు—ఎర్రగులాబీలు (నవల) ఆవిష్కరణ—కృతి సమర్పణ సభలో వేదికపై కృతికర్త శ్రీ యరం చంద్రశేఖరం, సాహిత్య భూషణ శ్రీ పుల్లాభొట్ల వెంకటేశ్వర్లుగారికి కృతిని సమర్పిస్తున్న దృశ్యం.

ప్రశ్నోత్తరం

—వేదలక్ష్మి—

ఏక్. ఏమ్, సిర్పూరు కాగజ్ నగరు

ప్రేమించడానికి యిష్టపడడానికి గల తేడా ఏమిటి ?

యిష్టపడ్డం ఎదుటివారి యివ్వడం మనం తీసుకోవడం మీద ఆధారపడుతుంది. ప్రేమించిన వ్యక్తి— దేనికోసం ఎదురు చూడ్డం వుండదు !.

బి. డబ్లియు. పులివెందల

ఆకాశానికి అంతుందీ, నా ఆవేదనకూ అంతేదీ.

కవిగారు కొంచెం వెనకపడ్డారు. ఆకాశానికి అంతు లేదు!

పి. ఎల్. పి, బెంగుళూరు

మీరు మగవాళ్ళ తప్పులుపట్టి నింది స్తూంటారు. మీ దృష్టిలో నేటి ఆడ వాళ్ళు అనాయకులు అనుకొన్నారేమో... యింక కొద్దిరోజులలో మగజాతి సోతం త్రోద్ధరణకై పోరాడవలసి వస్తుందేమో. ఇకమీదట పురుషులపై కరుణతో కూడిన వ్యాసాలు జవాబులు రాస్తారని ఆశిస్తు న్నాను. మీరేమంటారు ?

మీరంతటి దయనీయ స్థితిలో ఉన్నప్పుడు వేనే మంటాను. ఏడ్చే మగవాడిని నమ్మనంటాను!

ఆర్. ఎస్. పి, సునాబేడ

మేడమ్, మీరు ప్రతి ప్రశ్నకూ చాలా సునాయాసంగా జవాబులిస్తారు. అది మీకు వెన్నతోపెట్టిన విద్యా లేక ఇంకెవరైనా ?

ఇంకెవరికేనా వెన్నతో పెట్టిన విద్య మనం ఎలా ఉపయోగించకలం చెప్పండి. చిన్నప్పుడు చదువుకో లేదా—విద్యనిగూడమగు విత్తము అని.

సి. ఎల్. ఎస్, అమరపురం

మన దేశనాయకు లెప్పుడూ తమ నడి వయసులోవున్న ఫోటోలనే న్యూస్ పేప ర్లకి పంపిస్తూ ఉంటారు కారణం?

ఆ వయస్సులో తాము చూడ ముచ్చటగా వున్నా మన్న భావనతోటే— అయినా ఎవరికి మాత్రం వుండదండీ అందమైన ఫోటోలే అందరూ చూడా లని. కాని ఏం లాభం, కింద పేర్రాస్తేగాని తెలి యని విధంగా ప్రచురిస్తూ వుంటాయి అఫోటోలని —మన దినపత్రికలు!

పి. ఎస్, చీపురుపల్లి

ఉద్యోగం పురుష లక్షణం అంటారే మీ లాంటి పెద్దలు. మరి స్త్రీలు ఉద్యోగాలు ఎందుకు చేస్తున్నట్లు ?

అలా అన్నారేగాని 'నస్త్రీ ఉద్యోగ మర్హతి' అన దుకదా అని మేమూ చేస్తున్నాం సార్.

ఎస్. ఎస్. ఎస్, వనపర్తి

అందరి సమాధానాలు చదువుతూంటే కారంరాసి నట్టుంటుంది. కారణం ఏ పేమో విజ్ఞానసర్వస్వ మయినట్లు ఉండే ఆ సమాధానాలే...మిమ్మల్ని పొగుడుతున్నా ననుకోండి. ఎవరితో పోల్చకుండా మిమ్మల్ని మిమ్మల్నిగా చదివినా మీ జవాబులు ఇచ్చే హ్యాపర్ హోబు వేరు. ఏమంటారు ?

అందానికేం లేదు బ్రదర్.నిజంగా వోసారి విజ్ఞాన సర్వసం అటునుంచి యిటుకి చదివేసినా ప్రపంచంలో కొన్ని విషయాల తెలియనివి ఉండి పోతూనే ఉం టాయి. అన్నీ మనకుతెలుసు అనుకోవడం— మన చేతో మనం మొట్టుకోవడమే. క్షణక్షణం అభి వృద్ధి కాంచుతున్న ఆధునిక విజ్ఞానాన్ని విశేషాలనీ కాచి వడకట్టడం ఏ ఒక్క వ్యక్తికీ కుదిరే పని కాదు. సోర్సెస్ అందుబాటులో వుంచుకోవడం, ఫలానా విషయాన్ని గురించి చర్చించాలంటే వాటి కోసం ఎక్కడ వెతకడం మొదలైనవి తెలుసు కుంటే చాలునని నే భావిస్తాను. అంతేకాదు మనని చూసి మనం నవ్వుకోకల్గడం, వ్యంగ్యంగా వోచెణుకు వేస్తే బెదిరిపోక పోవడం కూడా మాలాంటివాళ్ళకు అవసరం. ఇంకొక్కవిషయం —ఆల్ వర్క్ అండ్ నో ప్లే మేక్స్ జాక్ ఎ డల్ బోయ్! అని నేను నమ్ము తాను. రాసిన ప్రతిదీ బ్రహ్మాండంగా వూడపొడి చేదని నేను నమ్మను. సరదాకూడా జీవితంలో ముఖ్యం. అది ఇసుమంతైనా ఉంటేనే— యీ ముళ్ళబాటన పయనించకలం. ఏమంటారు!!

శారాకృష్ణ, పిఠాపురం

మీరు చాలా బిజీకన్నులట ??

ఎలా కనిపెట్టారు? నాపాట్టి నమాధానాలు చూశా? లేక ఏడాదైనా శుద్ధాంధ్ర రచయిత్రి మణిలా వో నవలేనా రాయకుండా వూరుకున్నాననా ?

సి హెచ్. కె, కరీంనగరు

ఈ నాటి యువకులు సినిమా ఏక్టరుల డ్రస్సులను కాపీ చేయడానికి కారణం ?

వాళ్ళు నటించడానికి వేసుకున్నవి ఆ డ్రస్సులని తెలియక!

పి. బి. ఆర్, కలికిరి

మగవారి జీతం ఆడువారి వయస్సు అడగకూడదంటారెందుకు ?

అవి వారి వ్యక్తిగత విషయాలు. అయినా తక్కువ జీతం చెప్పుకుంటుకు మగవాడూ ఎక్కువ వయసు చెప్పుకుందుకు ఆడది సిగ్గుపడతారు కనుక అడగడం అందంగా వుండదు.

ఎస్. వీస్. ఆర్, విశాఖపట్నం

నేటి యువతీ యువకుల ప్రేమపై మీ అభిప్రాయం ?

వీరి ప్రేమ వేరు. పార్కులో పరుగెట్టుట. చెట్లచుట్టూ తిరిగి ము..మ్ము..ముద్దంటే చేదా అంటూ పాడాలని సరదా పడటంతో ఆగిపోతుంది. నిజమైన ప్రేమకి గొడవలుండవు.బాధ్యతలుంటాయి.

కె. ఆర్, విద్యానగరు

అభిమానం చూరగొన్న మీరెంత అదృష్టవంతులు, మిమ్మల్ని చూస్తూంటే ఈర్ష్య కల్గుతోంది. ఏం చేసేనక్కా

ఈర్ష్య పడ్డం తప్పుకాదులే చెల్లెలా—యీర్ష్య, కోపం, నవ్వు, ఏడుపు, యివన్నీ మనం యింకా మనుష్యులమేనని జ్ఞాపకం చేస్తూ వుంటాయి.

డి. పి. ఆర్; ఎల్. ఎస్.ఎస్, బొబ్బిలి

తల్లి తండ్రి చేసిన పాప పుణ్యములకు వారి సంతానమునకు భాగము కలదా? లేక ఎవ్వరి పాపపుణ్యములు వారివేనా ?

ఆలోకంలో సంగతి నాకు తెలియదు గాని ఈ లోకంలో మటుకు ప్రత్యక్షంగానో పరోక్షం గానో పిల్లలు తల్లి తండ్రుల పాప పుణ్యములు అను భవించక తప్పదు— ముఖ్యంగా పాపపు ఫలితం.

డి. కె. ఎమ్, నైవెల్లి

దేవుడు లేడు అని వాదించేవారు మన దేశంలోగాని ఇతర దేశంలోగాని ఎవరైనా వున్నారా ?

లేకేం మహా నాస్తిక ప్రవక్త గోరా గారున్నారు. గోపరాజు రామచంద్రరావుగారు. ప్రపంచంలో ఎంతో మంది ఇలాంటి వితండవాదులు వున్నారు—గోరా, పటపట, కృష్ణాజిల్లా అని వ్రాసి మీ తృష్ణ తీర్చు కొండి.

ఎస్. జె. ఆర్, హీరమండలం

లంచం, రికమెండేషను, మూఢ నమ్మ కాలు ఉన్నంతవరకు భారతదేశం పురోభి వృద్ధి చెందదని నా నమ్మకం.

జరిగే పురోభివృద్ధి కాస్తా వాటివల్లే కదా జరుగు తూంది! మీరలా అనేస్తే ఎలాగ?

పి. ఆర్, జగ్గయ్యపేట

మానవుడు లోకంలో సాధించ కల్గి నది ఏమిటి?

అంతాను.

ఎస్. ఆర్. ఎస్, వాయిల్పాడు

సినిమా యాక్టర్లు, మంత్రులు వీరిలో దేశమునకు సేవచేస్తున్న వారెవరు ?

ఇద్దరూ ఎవరి వృత్తి వారు చేసుకుంటున్నారు. మధ్యనీ దేశసేవెక్కడి నుంచి వచ్చింది? ●

తారలూ-బొమ్మల కొలువూ



జమునలో కొత్త ప్రయోగం

స్త్రీలు జరుపుకునే ముఖ్యమైన పండుగల్లో దసరా ఒకటి. సినిమా పటీమణుల్లో యెవరెవరు ఈ నవరాత్రి పండుగను యెలా జరుపుకుంటారో తెలుసుకోండి.

* * *


ఈ మన తెలుగు తారల్లో దసరాను విశేషంగా జరిపేవాళ్ళు ముగ్గురే. ఒకరు పాలువాయి భానుమతి, మరొకరు నిప్పాణి జమున, మూడవవారు కె. సావిత్రి. ఈ ముగ్గురూ తమ యిళ్ళల్లో 'బొమ్మల కొలువు' పెట్టి, తమకు తెలిసిన వాళ్ళందరినీ పేరంటానికి పిలుస్తారు. ఈ తొమ్మిదిరోజులూ రంగురంగుల బొమ్మలతోనూ, మధుర సంగీత రాగాలతోనూ వీరి యిళ్ళు కళకళలాడుతూ వుంటాయి. ఒక్కొక్కరోజు ఒక్కొక్క రకమైన ఫలహారాన్ని పేరంటానికి వచ్చినవారికి యిస్తారు.

* * *

వాణిశ్రీ, విజయనిర్మల, కృష్ణకుమారిలకు దసరాను పండుగగా జరిపే అలవాటు లేదని చెప్పారు. విజయలలితకు ఈ పండుగ అచ్చి రాలేదట. అందుకని 'బొమ్మల కొలువు' పెట్టడం మానేసిందట.

* * *

ఈ సంవత్సరం 'బొమ్మల కొలువు' పెడుతున్న బాలతార ఒకమ్మాయి వుంది. ఆ పాప పేరు డాలీ. ఇటీవల డాలీని కలిసి 'బొమ్మల కొలువు పెడతావా?' అని అడిగాను. అవును, అంటూ తన దగ్గరున్న రబ్బరు బొమ్మలను, పింగాణీతో చేసిన బొమ్మలను చూపించింది. అదిగాక, నటి కాంచన యిచ్చిన తమాషా డాల్ను కూడా 'కొలువులో పెడతాను' అంది. 'పేరంటానికి ఎవర్ని పిలుస్తావ్' అని ప్రశ్నించాను. 'షావుకారు జానకి, వాణిశ్రీ, కాంచన, విజయలలిత, కృష్ణకుమారి నాకు చాలా యిష్టమైన వాళ్ళని పిలుస్తాను' అంది.



బేబీ డాలీ పుట్టినరోజు వేడుక-ఈ బొమ్మలన్నీ దసరా కొలువులోవే!

* * *

వాణిశ్రీకి పేరంటానికి వెళ్ళే అలవాటు మాత్రం వుందని చెబుతూ, తను వున్న సిటీలో చాలా మంది (బొమ్మలు) వుండడం వల్ల వాళ్ళ యిళ్ళకు 'కొలువులకు హాజరై కుంకుమ తెచ్చుకుంటా'నని చెప్పింది.

* * *

కృష్ణకుమారి యింట్లో చిన్నప్పుడు బొమ్మల పెట్టె పండుగ జరుపుతారట. ఆమెకు ఆసక్తి లేదట. దీపావళి ఘనంగా జరుపుకుంటుందట.

* * *

విజయనిర్మలకు 'సరస్వతీ పూజ, విజయదశమినాడు వాహనపూజ చేసే అలవాటు వుందట. 'బొమ్మలకొలువు' పెట్టడం లేదట.

* * *

విజయలలితకు ఒకసారి దసరా నాడు యింట్లో వాళ్ళెవరికో జబ్బు చేసిందట. అప్పట్నుంచి నవరాత్రి పండుగగా జరపడానికి మనస్కరించడం లేదట.

—శ్రీనివాస్

4—10—71

సినిమా

జనవరి రెండవ వారంనుండి సెప్టెంబరు ఆఖరి వారంవరకు ఒక తెలుగు చిత్రం విజయవంతంగా ప్రదర్శింపబడడం తేలికా? అవును, సాధ్యమేనని 'దసరా బుల్లోడు' చిత్రం నిరూపించింది. తిరుపతిలో యీ చిత్రం దసరా పండుగను సెప్టెంబరు 30 న జరుపుకుంటుంది.

* * *

జగపతి ఆర్ట్ పిక్చర్స్ అధినేత 'దసరా బుల్లోడు' చిత్రానికి దర్శకునిగా పనిచేసి తొలి చిత్రంతోనే ప్రముఖ దర్శకుల జాబితాలో చేరడం ముదావహం. మంచి హృదయంతో తన పనేమో, తనేమో అనేది రాజేంద్రప్రసాద్‌గారి వ్యక్తిత్వం నేటి ఆయన మన విజయానికి కారణమైంది. పరిశ్రమలో వి. బి. రాజేంద్రప్రసాద్‌పై రెండు అభిప్రాయాలు యెవ్వరికీ లేవు. 'మంచివాడు' అనేది పేరుంది.

అక్కినేని నాగేశ్వరరావు గోల్డ్ మెడల్ బహూకరణ

తిరుపతిలో నోపెన్ ఏర్‌లో జరుగమున్న యీ మహోత్సవానికి వెంకటేశ్వర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ జగన్నాథరెడ్డి అధ్యక్షత వహిస్తారు. నటి జయలలిత బహుమతులను పంచిపెడతారు. దర్శకుడు వి. మధుసూదనరావు ముఖ్య వక్తగా వ్యవహరిస్తారు. నటసామ్రాట్ నాగేశ్వరరావు తాను 200 వ రోజు ఫంక్షన్‌లో ప్రకటించిన విధంగా తిరుపతి థియేటరు యజమానికి బంగారు పతకం బహూకరిస్తారు. 'దసరా బుల్లోడు' యూనిట్ + ప్రముఖ అభ్యర్థులు కొందరు సెప్టెంబరు 30 న మద్రాసునుండి తిరుపతికి బయల్దేరుతున్నారు. తిరుపతి చరిత్రలో ఒక చిత్రం యింతకాలం నడవడం యిదే ప్రథమం. అలాగే తెలుగు పరిశ్రమలో యింత విజయాన్ని యే చిత్రం సాధించియుండలేదనడం అందరూ అంగీకరించే నిజం.

కలర్‌లో దత్తపుత్రుడు

'జమిందార్' దగ్గర్నుండి 'సిసింద్రీ చిట్టిబాబు' వరకు ప్రజానురంజకంగా చిత్రాలను సృష్టించిన తమ్మారెడ్డి కృష్ణమూర్తి యిప్పుడు 'దత్త పుత్రుడు' చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

ఈస్ట్మన్ కలర్‌లో నిర్మింపబడే యీ సాంఘికంలో అక్కినేని నాయకుడు. కృష్ణ ప్రతినాయకుడు. 'అక్కా చెల్లెలు' తర్వాత వీళ్ళిద్దరూ కలిసి నటిస్తున్న ఈ చిత్రంలో నాయిక వాణిశ్రీ. నాగభూషణం, రాజబాబు ముఖ్య పాత్రధారులు. కథ రాజశ్రీది; మాటలను పినిసెట్టి, సంగీతాన్ని చలపతిరావు నిర్వహిస్తారు. తమ్మారెడ్డిగారి ఏకైక కుమారుడు లెనిన్‌బాబు 'దత్త పుత్రుడు' చిత్రానికి దర్శకుడు. డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ ఎస్. వెంకటరత్నం, ఎడిటింగును సంజీవి, శిల్పాన్ని జి. వి. సుబ్బారావు చేపట్టిన యీ చిత్రం లక్ష్మీ ఫిలింస్ పంపిణీలో విడుదలవుతుంది. షూటింగు అక్టోబరు నుండి వుంటుంది.

రామారావుకు సర్‌ప్రైజ్, జగ్గయ్యకు షాక్

ఎన్టీ రామారావు, జగ్గయ్య ఆప్త మిత్రులు. జగ్గయ్యకు ఒక కుమార్తె వుంది. ఆమె మరెవ్వరో కాదు. ప్రముఖ నటిగా విరాజిల్లుతున్న వాణిశ్రీయే. ఆమె యెప్పుడూ చిలిపిగా చిరునవ్వులు కురిపిస్తూ, కళకళలాడుతూ వుంటుంది.



హైదరాబాద్‌లో జరిగిన బంగ్లాదేశ్ సదస్సులో పాల్గొన్న శ్రీమతి కె.

—ఫోటో



'రామాలయం'లో రోజారమణి, విజయనిర్మల.

సినిమా

ఆన మిత్రుడు రామారావు సలహా ననుస రించి వాణిశ్రీని సోషల్ సర్వీసు కాంపుకు పంపించాడు జగ్గయ్య. ఆమె కొన్నాళ్ళు లేకపోవడంతో జగ్గయ్యకు యేమీ తోచ లేదు. సరాసరి రామారావు యింటికి వెళ్ళాడు.

'ఏమ్మా, ఏరా యిలా వచ్చావ్? కబురు చేస్తే నేనే వచ్చేవాడ్నిగా' అన్నాడు ఎన్. ఆర్. 'అంత టైం లేదు. ముందు లేచి బట్టలేసుకో' అని జగ్గయ్య తొందర పెట్టాడు. 'ఎందుకు, ఎక్కడికి?' అని ప్రశ్నించాడు రామారావు. 'కాదురా, నా కొక పేచకం వచ్చిందిరా. ముందు అమ్మా యిని చూడాలి. అమ్మాయిని చూపేవరకు నా మనసు ఆగదు' అని జగ్గయ్య చెప్తూంటే, రామారావు ఉక్కిరి బిక్కిరి అయ్యాడు.

అవివాహిత అయిన వాణిశ్రీ ఒక పసి బాబును ముద్దాడుతూ లోపల్నుంచి హాలు లోకి వచ్చింది. ఆమెను చూసి జగ్గయ్య నిర్ఘాంతపోయాడు. రామారావు గుండెల్లో రైళ్ళు పరిగెత్తాయి. విచురుగా నున్న తండ్రిని చూసి వాణిశ్రీ ప్రాణం వెళ్ళిపోయింది. 'నీ కొక చిన్న 'సర్‌ప్రైజ్' యిద్దామని' అని ఎన్.టి.ఆర్ తమాయించుకున్నాడు. 'ఇది 'సర్‌ప్రైజ్—కాదు—షాక్' అని సనిగాడు జగ్గయ్య. 'కట్' అన్నారు దర్శకుడు విశ్వనాథ. ఈ తమాషా సంఘటన యొందు లోనిదో తెలుసా? డి. వి. ఎస్. ప్రొడక్షన్స్ భారీ యెత్తున నిర్మించిన 'చిన్ననాటి స్నేహితులు' చిత్రంలోనిదే. ప్రముఖ నిర్మాత డి. వి. ఎస్. రాజు సర్వాంగ సుంద రంగా నిర్మించిన యీ సాంఘిక చిత్రం అక్టోబరులో విజయా కంబైన్స్ ద్వారా విడుదలవుతుంది.

తాసిల్దారుగారి అమ్మాయి వివరాలు

గతవారం పత్యచిత్ర నిర్మాతలను కలి సాము. 'మీకు విధి విన్యాసాలు నిర్మించాలనే సంకల్పం యెప్పుడు కలిగింది' అని ప్రశ్నిం చాము. నవలని ప్రచురించినప్పుడే పాఠకుల్లో ఆ నవలను సినిమాగా తీస్తే బాగుంటుంది అనే అభిప్రాయం వెలువడింది. సినిమాగా తీయండి అంటూ నిర్మాతలకు ఉత్తరాలు కూడా వ్రాసారు. వెంటనే చాలమంది (ప్రొడ్యూసర్లు) రచయిత్రిని కలిసారు. ఆమె హక్కుల్ని యెవరికో ఒకరికి యివ్వాలిగా. అది మాకు దక్కింది, అన్నారు నిర్మాత ద్వయం.

'మా చిత్రానికి 'తాసిల్దారుగారి అమ్మాయి' అని పేరు పెట్టాము. ఈ కథలో ఒక విశేషం వుంది. దీన్ని సినిమా కని వ్రాయలేదు. సినిమాకని వ్రాసినంటే అటు యిటూ కథ వంకరులు తిరిగేదేమో' అన్నారు దర్శకులు కె. ఎస్. ప్రకాశరావు.

అంతా విధి విన్యాసం

మానవ జీవితం విధివశం. లేకుంటే శ్రీరామచంద్రమూర్తి లాంటి ఏకపత్నీ వ్రతుడికీ సీతమ్మలాంటి పతివ్రతకీ వియోగం ఎందుకు సంభవిస్తుంది? దే విధి విన్యాసం దేవుళ్ళే యీ విధి విన్యా సాలకు తలవంచుతారు. మా 'తాసిల్దారు గారి అమ్మాయి' గొప్పేమిటే: అంతా తల వంచింది.

సినిమా డైరీ


- ఉషశ్రీవారి మూడవ చిత్రానికి 'మానవుడు—దానవుడు' అని పేరు పెట్టారు. పి. చంద్రశేఖరరెడ్డి దర్శకుడు. సెప్టెంబరు 14న మూడు పాటల రికార్డింగు విజయా గార్డెన్స్‌లో జరిగింది.
- డి. వి. ఎస్. ప్రొడక్షన్స్ వారి 'చిన్ననాటి స్నేహితులు' అక్టోబరు 6న విజయాకంబైన్స్ ద్వారా విడుదలవుతుంది. కె. విశ్వనాద్ దర్శకుడు.
- సురేష్‌మూవీస్ 'ప్రేమనగర్' ఈస్ట్‌మన్‌కలర్ చిత్రం సెప్టెంబరు 24న నవయుగా ద్వారా విడుదలవుతుంది. కె.ఎస్. ప్రకాశరావు దర్శకుడు.
- ప్రసాద్ ఆర్ట్‌పిక్చర్స్ వారి ఈస్ట్‌మన్‌కలర్ చిత్రం యొక్క అవుట్‌డోర్ షూటింగు సెప్టెంబరు 8 నుండి 14 వరకు ఊటీలో జరిగింది. నాగేశ్వరరావు, జయలలిత ఆడుతూ పాడిన పాటలను తాతినేనిరామారావు చిత్రీకరించారు.
- రామవిజేతా ఫిలింస్ వారి 'రామాలయం' ఇన్‌డోర్ షూటింగు సెప్టెంబరు మొదటి వారంతో పూర్తయింది. కె. బాబూరావు దర్శకుడు.
- మయూర్ మూవీస్‌వారి 'జేమ్స్‌బాండ్ 777' షూటింగు పూర్తయింది. కె. ఎస్.ఆర్. దాసు దర్శకుడు.
- పూర్ణా ఆర్ట్‌పిక్చర్స్ రెండవ చిత్రంలో వాణిశ్రీ, అక్కినేని, అంజలీదేవి ముఖ్య ఆదుర్తి సుబ్బారావు దర్శకుడు.

శ్రీరామచంద్రుడు సీతాదేవిని విసర్జించాడు. 'మా తాసిల్దారుగారి అమ్మాయి' భర్తను విసర్జించింది. కారణాలు అనేకం ఉండవచ్చు; ఏమీ లేకపోవచ్చు. ఒకటి మాత్రం నిజం! అదే విధి విన్యాసం. మళ్ళీ అదే విధి వల్లని మూపు మాసినవాడు అద్దాలన్నీ తొలగిపోయి మళ్ళీ కలుస్తుంది భర్తను. శ్రీరాముడి కథలో దైవత్వం ఎంత వుందో, మా తాసిల్దారుగారి అమ్మాయి కథలో మానవత్వం అంత వుంది. మిమ్మల్ని నవ్విస్తుంది, కవ్విస్తుంది, కంట తడిపెట్టిస్తుంది.' అన్నారు నిర్దేశకులు కె. ఎస్. ప్రకాశరావు



'తల్లీ కూతుళ్ళు' సావిత్రి.

'తాసిల్దారుగారి అమ్మాయి' చిత్రంలో జమున, శోభన్‌బాబు ఒక జంటగాను, శోభన్, చంద్రకళ మరొక జంటగాను కనిపిస్తారు. తాసిల్దారు భూమికను నాగభూషణం నిర్వహించారు. ఇతర పాత్రలు రాజబాబు, నిర్మల, రావికొండలరావు, పుష్పకుమారి, వరలక్ష్మి (జూనియర్), సాక్షి రంగారావు, [illegible] పోషించారు. కావిలిపాటి విజయలక్ష్మి వ్రాసిన కథకు, [illegible] ఆర్ [illegible] సంభాషణలు సమకూర్చారు. [illegible] చిత్రాల ఎస్. వెంకటరత్నం ఛాయాగ్రహణ [illegible] మహదేవన్ సంగీతాన్ని, మోహన కళాప్రదర్శ [illegible] బి. గోపాలరావు [illegible] నిర్వహించారు. విద్యానారాయణ, సూర్యనారాయణలు నిర్మించిన 'తాసిల్దారుగారి అమ్మాయి'కి కె. ఎస్.



రమణచిత్ర 'ప్రొడక్షన్ నెం 3' కథానాయికపై క్లాప్‌కొడుతున్న నవయుగ శ్రీనివాసరావు, ఎం. పి.

శ్రీకాకొలరావు (స్క్రీన్‌ప్లే, దర్శకత్వం), టి. వి. కృష్ణారావు నిర్మాణ నిర్వహణను నిర్వర్తించారు. విడుదల లక్ష్మీ ఫిలింస్.

* * *

కొంట్రాక్టరు పట్టాభిరామరావుగారి

సినిమా

ఏకైక పుత్రిక రాణి పాశ్చాత్య వేషభాషలకు అలవాటుపడి, తన ఆఫీసులో ఉద్యోగం చేసే వేణును 'నువ్వు పాతకాలపు మనిషివి. మనిషికి కావలసింది రక్తి మాత్రమే. భక్తి ముక్తి కాదు' అని అతని చేతిలోనున్న గీతగోవిందం పుస్తకాన్ని లాగి పారేసింది అని గతవారం వ్రాశాను. వేణుకు ఆమె పద్ధతులు నచ్చలేదు. ఒక రోజు యిద్దరికీ జరిగిన వాగ్వాదంవల్ల వేణు కోపంతో వెళ్లిపోతాడు. అతను అలా వెళ్లినందుకు రాణి మనస్సు చివుక్కుమంది. వెక్కి వెక్కి యేడ్చింది. ఆమె కన్నీళ్లను వాళ్ల నాయనమ్మ గమనించింది. 'ఎందుకే అలా ఏడుస్తావ్, వేణు నీవాడు కానేగా? అతడి మనస్సుకు నచ్చేవిధంగా ప్రవర్తించు' అని హితబోధ చేసింది. ఆరోజునుండే రాణి చీరెకట్టడం ప్రారంభించింది. నుదుటన కుంకుమబొట్టు కళ్లకు కాటుక పెట్టుకుంది. వేణు ఆమెను చూచి దిగ్భ్రమ చెందాడు. ఆ రాణియేనా యీమె అని ఆశ్చర్యపోయాడు. రాణి వయ్యారంగా హంసలాగా నడిచి వేణు దగ్గరకు వచ్చింది. మూర్తీభవించిన లక్ష్మీదేవిగా కనిపించిన రాణిని వేణు తదేకంగా చూడసాగాడు. ఆమెను చూస్తుంటే మనస్సు పాడసాగింది. ఏమని?

'మల్లె తీగ నడిచిందా
మెరుపుతీగ నిలిచిందా
తొలిపొదిగ వెలి బుగ్గల
చిలిపినవ్వు మెరిసిందా.'

అంటూ వేణు వర్ణన ప్రారంభించాడు. మరి రాణి మాత్రం ఊరుకుంటుందా? ఆమెకూడా పాడసాగింది.

'గున్నమావి పిలిచింది
కన్నెతీగ నడిచింది
చల్లనైన కలయికతో
వలపుతీపి తెలిసింది.'


అని వేణు యెదలో తన తలను ఆనించి ఆనందపరవశురాలయింది. 'కట్' అన్నారు దర్శకుడు జి. రామినీడు. [illegible] పద్మవేశం [illegible] అన్నపూర్ణా కంబైన్స్‌వారి '[illegible] కూతురు' చిత్రంలో కనిపిస్తుంది. వేణుగా శోభన్. రాణిగా కాంచన నటించారు. టి. క్రాంతికుమార్ బి. ఏ. పి. రామచంద్రరావు నిర్మిస్తున్న యీ చిత్రానికి [illegible] నిర్వహణ. చక్రవర్తి సంగీతాన్ని, బి. కె. రాము ఛాయను నిర్వహిస్తున్నారు.



'జగత్ జట్టీలు'లో వాణిశ్రీ.

జగ్గయ్య ద్విపాత్రాభినయం

హిందీలో రాజకుమార్‌కు ఎంత పేరుందో, తెలుగులో జగ్గయ్యకు అంత ఖ్యాతి వుంది. ఇటీవల విడుదలయిన 'బంగారుతల్లి' చిత్రంలో జగ్గయ్య నటన 'ఏవన్' అని అందరూ ప్రశంసించారు. ఈ సంవత్సరాంతంలోగా విడుదలయ్యే 'రామాలయం', 'తల్లీ కూతుళ్లు' చిత్రాలో జగ్గయ్య వెరైటీ నటను చూస్తారు. ఇవిగాక క్యారెక్టర్ నటుడు జగ్గయ్య ద్విపాత్రాభినయం చేస్తున్న చిత్రంకూడా ఈ సంవత్సరమే విడుదల అవుతుంది.



దేవిక ఎత్తుకున్న పాపాయి ఎవరు? 'చిన్ననాటి స్నేహితులు'లో

దర్శకుడిగా ఎస్. ఎస్. లాల్

సౌభాగ్య కళాచిత్ర అనేడి కొత్త సంస్థ వెలసింది. ఈ సంస్థకు రామారావు అధినేత. ఈ చిత్రానికి ఎస్. ఎస్. లాల్ (ఛాయాగ్రాహకుడు) దర్శకుడు. ఉద్రుద రచన,

పెం. 87: 10 క్లూలు (తెలుగు తర్జుమా)

1. ఏ విజ్ఞాపనం / తర్కం అయినా విసుగు అనిపించరాదు. లేనియెడల అది వ్యర్థమే యగును.

2. మానవ శక్తి అతిముఖ్యంగా సృజనాత్మకం మరియు మూలకం అయివున్నది. దానిని మనము ఏ అనుమానికమైన క్రమమునకైనా ఉత్పాదన పరిచే/కంట్రోల్ చేసేచట్టములనువిప్పటికీ కనిపెట్టజాలము.

3. విచిత్రంగా పురుషుని నడవడిక/దుస్తులను నిర్మించుట ఇంచుమించు సర్వదా పురుషకృత్యమే అయి వుంటుంది.

4. కళాకారుడు ఒక ప్రముఖుడు / సృజనకారి.

5. ప్రతి ఇతర మానవీయ అన్వేషణవలె, కాని, బహుశా ఇతరులకంటే అధిక మేరకు విదూషకుని/వంటవాని వృత్తి సమయము మరియు స్థానముచే ప్రభావితమై వుంటుంది.

6. సభ్యసమాజం భావముల యొక్క కార్య—ప్రణాళికయై వున్నది గనుక అది భావముల యొక్క ఉపయోగం / పారస్పరిక క్రియవల్ల జీవించుచూ మార్పు చెందుచూవుంటుంది.

7. మానవ ఆత్మయొక్క అత్యంత అవశ్యకమైనది ముక్తినందుట/ప్రేమపొందుట యై వున్నది.

8. లోభం/వేగం మన ఆధునిక సభ్యతా దేవతయై పోయింది.

9. త్వరితంగా మరియు సామర్థ్యంగా సభ్యతకు వినాశంగాని లేక పునర్నిర్మాణంగాని మన బలంలో లేదు / ఇప్పుడు —

10. భక్తికి సహజభాష కావ్యం / ప్రార్థనయై వున్నది. విజ్ఞానం కాదు.

10 CLUES

Final Closing : 7—10—71

(1) An ADVERTISEMENT/ARGUMENT dare not be tedious; otherwise it is wasted.

(2) Because the Spirit of Man is essentially creative and original, by no inductive process can we ever discover laws CAUSING / CONTROLLING it.

(3) Oddly enough, the making of a man's CHARACTER / CLOTHES has almost always been a man's Job

(4) The artist is a CHARACTER/ CREATOR.

(5) Like every other human invention, but perhaps to a greater degree than some of the others. the craft of the CLOWN/COOK is affected by time and place.

(6) Since civilized society is a working system of ideas, it lives and changes by the CONSUMPTION/ INTERACTION of ideas.

(7) The greatest need of the [illegible]man soul is to be FREED/LOVED.

[illegible]) GREED/SPEED has become the [illegible] of our modern civilization.

[illegible] It is NOT/NOW within our [illegible]r to destroy or remake civili[illegible] quickly and effectively.

[illegible] The natural language of POETRY / PRAYER, not

సినీ వార్త

కోదండపాణి సంగీతం, సూరన్న శిల్పం; మార్తాండ్ కూర్పును నిర్వహిస్తారు. సెప్టెంబరులో షూటింగు, జగ్గయ్య ద్విపాత్రాభినయం యీ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణ. కొత్త కళాకారులను పరిచయం చెయ్యాలనుకుంటున్నారు నిర్మాత రామారావు. కలర్‌లో నిర్మించబడనున్న యీ చిత్రం జగ్గయ్యగారి పుట్టినరోజున అవగా డిసెంబర్ 31 న విడుదల చెయ్యాలని ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రం అయిన వెంటనే జగ్గయ్య దర్శకత్వంలో సౌభాగ్య చిత్ర పేరిట మరొక సాంఘికం ప్రారంభమవుతుంది.

ఆంధ్రప్రదేశ్‌కు జేమ్స్‌బాండ్ రాక

'మోసగాళ్లకు మోసగాడు' చిత్రాన్ని హాలివుడ్ స్థాయిలో నిర్మించారు కృష్ణ; హీరో అనిపించుకున్నాడు. చిత్రం ప్రజాదరణ పొందింది. కృష్ణపడ్డ శ్రమ వృథా పోలేదు. అన్ని తరగతుల ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఆకో బ్రగలో 'జేమ్స్



'పెళ్లి కాపురం'లో వాణిశ్రీ

ఏమిటో తెలుసా?

ప్రముఖ సంగీత దర్శకుడు జైకిషన్ తమ 42 వ యేట జాండిస్ వ్యాధి కారణంగా అకాల మరణానికి గురి అయ్యారు.

'శ్రీకృష్ణసత్య' ఈస్ట్‌మన్ కలర్ చిత్రంలో ఎన్టీరామారావు కృష్ణ, రామ, రావణ పాత్రలను పోషించారు.

హిందీనటుడు రాజేష్‌ఖన్నాను చూడడానికై రోజుకి వెయ్యమంది (లేడీ) ఫ్యాన్స్ వస్తారట.

నటి కె. ఆర్. విజయ తమిళనాడు ప్రభుత్వపు ఉత్తమనటి బహుమతిని రెండవసారి దక్కించుకుంది.

'మోసగాళ్ళకు మోసగాడు'చిత్రంతో హీరో కృష్ణ కేలిబర్ విపరీతంగా పెరిగింది.

బాండ్ 777' రూపంలో కృష్ణ ఆంధ్రప్రదేశ్‌కు తరలి వస్తారు. ఆయన వెంట విజయలలిత, జ్యోతిలక్ష్మి తోడుగా వస్తారీసారి.

మయూర్ మూవీస్ నిర్మించిన 'జేమ్స్ బాండ్ 777' క్రయిమ్ థ్రిల్లర్‌కు కె. ఎస్. ఆర్. దాస్ దర్శకుడు క్రయిమ్ చిత్రీకరణలో తనకు తనే సాటి అని ఈ చిత్రం మరోసారి నిరూపిస్తుంది. జేమ్స్ బాండ్ పేరు చెప్పగానే కత్తిలా దూసుకుపోయే కుర్రాడు, అతనిచుట్టూ అందమైన ఆడపిల్లలు, అడుగడుగునా రివాల్వర్ ప్రేలుళ్ళు, భయంకరమైన పోరాటాలు, విచిత్రమైన ట్రిక్కులు గుర్తుకొస్తాయి. మధ్య మధ్యన సరస సల్లాపాలు, అర్థవగ్నంగా కేళీవిలాసాలు ... యిలాంటివి ఎన్నెన్నో మన మదిలో మెదులుతుంటాయి.


తెలుగు వారందరినీ ఒక్కొక్క పట్టణంలో ఒక్కొక్క థియేటర్లో కలుసుకోవాలని 'జేమ్స్ బాండ్ 777' అభిలాష పడుతున్నాడు. శత్రువులను, దేశద్రోహులయిన దొంగల ముఠాలను తాను ఎలా ఛేదించి, భేదించాడో 'జేమ్స్‌బాండ్ 777 రసవత్తరంగా వివరిస్తాడు. ప్రముఖ వాణిజ్యవేత్తలు బికులాల్ అగర్వాల్. బి. పి. గుప్త, నాగేంద్రరాయుడు సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రం అక్టోబరులో పూర్ణాపిక్చర్స్ ద్వారా ఆంధ్రులకు దర్శన మిస్తుంది.

నెం. 85 లో

ఆల్ - కరెక్టు

యెవరూ

పంపలేదు



ఎంట్రీ ఫారములు

16 కూపనులు గల ఫారము 1కి 5 పైసలు వంతున చెల్లించి, కావలసిన ఎంట్రీ ఫారములు ఎన్ని అయినా మా ఆఫీసు నుండి గాని, లేక మా ఏజెంట్లవద్దనుండి గాని పొందవచ్చును.

లిట్‌క్విజ నెం. 87 అధికార ఎంట్రీ ఫారము

మొత్తము బహుమతి: రు. 1,00,000/— ఆఖరు ముగింపు తేదీ 7—10—71 గురువారం

ADDRESS: LITQUIZ No 87 ALANKAR, BALARAM STREET BOMBAY -7

గమనిక:— 1. ఒక్కొక్క కాలంలో మీరు వద్దనే పదమును కొట్టివేయండి. 2. ఒక కూపను మాత్రం పంపినచో ఇతర కూపనులను కొట్టివేయండి, 3. ఎంట్రీ రుసుము M. O. ద్వారా పంపినచో, పోస్టాఫీసునుండి పొందిన M.O. రసీదును ఎంట్రీ ఫారమునకు జతపరచవలెను. M. O. రసీదు లేని ఎంట్రీలు నిరాకరింపబడును. 4. I. P. O. క్రాస్ చేయవద్దు. అది లిట్‌క్విజ్ నెం. 87, బొంబాయి—7 వారికి చెల్లించునట్లు ఉండవలెను.

	1	Re. 1	2	Re. 1	3	Re. 1	4	FREE
1	ADVERTISE-	ARGUMENT	ADVERTISE-	ARGUMENT	ADVERTISE-	ARGUMENT	ADVERTISE-	ARGUMENT
2	CAUSING	CONTROLL-	CAUSING	CONTROLL-	CAUSING	CONTROLL-	CAUSING	CONTROLL-
3	CHARACTER	CLOTHES	CHARACTER	CLOTHES	CHARACTER	CLOTHES	CHARACTER	CLOTHES
4	CHARACTER	CREATOR	CHARACTER	CREATOR	CHARACTER	CREATOR	CHARACTER	CREATOR
5	CLOWN	COOK	CLOWN	COOK	CLOWN	COOK	CLOWN	COOK
6	CONSUMPT-	INTERACT-	CONSUMPT-	INTERACT-	CONSUMPT-	INTERACT-	CONSUMPT-	INTERACT-
7	FREED	LOVED	FREED	LOVED	FREED	LOVED	FREED	LOVED
8	GREED	SPEED	GREED	SPEED	GREED	SPEED	GREED	SPEED
9	NOT	NOW	NOT	NOW	NOT	NOW	NOT	NOW
10	POETRY	PRAYER	POETRY	PRAYER	POETRY	PRAYER	POETRY	PRAYER

87	5	Re. 1	6	Re. 1	7	Re. 1	8	FREE
1	ADVERTISE-	ARGUMENT	ADVERTISE-	ARGUMENT	ADVERTISE-	ARGUMENT	ADVERTISE-	ARGUMENT
2	CAUSING	CONTROLL-	CAUSING	CONTROLL-	CAUSING	CONTROLL-	CAUSING	CONTROLL-
3	CHARACTER	CLOTHES	CHARACTER	CLOTHES	CHARACTER	CLOTHES	CHARACTER	CLOTHES
4	CHARACTER	CREATOR	CHARACTER	CREATOR	CHARACTER	CREATOR	CHARACTER	CREATOR
5	CLOWN	COOK	CLOWN	COOK	CLOWN	COOK	CLOWN	COOK
6	CONSUMPT-	INTERACT-	CONSUMPT-	INTERACT-	CONSUMPT-	INTERACT-	CONSUMPT-	INTERACT-
7	FREED	LOVED	FREED	LOVED	FREED	LOVED	FREED	LOVED
8	GREED	SPEED	GREED	SPEED	GREED	SPEED	GREED	SPEED
9	NOT	NOW	NOT	NOW	NOT	NOW	NOT	NOW
10	POETRY	PRAYER	POETRY	PRAYER	POETRY	PRAYER	POETRY	PRAYER

ఈ క్విజ్ ప్రవేశమునకు చెందిన నిబంధనలను, షరతులను పాటించుటకు అంగీకరిస్తున్నాను. మరియు కాంపిటేషన్ ఎడిటరుగారి నిర్ణయమును తుది నిర్ణయముగాను, న్యాయబద్ధమైనదిగాను అంగీకరించుటకు ఆమోదిస్తున్నారు. ప్రతి కూపనుకు ఎంట్రీ ఫీజు రు. 1/— ఈ పూర్తి ఎంట్రీ ఫారము (8 కూపనులకు) ఫీజు రు. 6/— M. O. రసీదు / I. P. O. / లిట్‌క్విజ్ క్యాష్ రశీదు / ప్రైజు కార్డు జతపరుస్తున్నాను. వాటి నెం..........................

నెం. 88 ఫారములు పొందుటకై దీనిని పూర్తిచేయండి.

FULL NAME ....

....

ADDRESS ....

....

....

POST .... DIST...............

87 (ASVP)

IN ENGLISH: BLOCK LETTERS

FULL NAME ....

....

ADDRESS ....

....

....

POST .... DIST...............

గమనిక:— ... 10—10—71 ... 30 ... 9 ... 17—10—71 ... 10 ...





సినిమా

అన్నపూర్ణా ఆర్ట్ పిక్చర్స్‌లో తారలు !

ప్రముఖ నవలా రచయిత్రి యద్దనపూడి సులోచనారాణి వ్రాసిన 'విజేత' నవలను అన్నపూర్ణా ఆర్ట్ పిక్చర్స్ చిత్రంగా నిర్మించడానికి నిర్ణయించారు. దుక్కిపాటి మధుసూదనరావు నిర్మించే ఈ చిత్రానికి ఆదుర్తి సుబ్బారావు దర్శకుడు ఆచార్య ఆత్రేయ సంభాషణలను; సెల్వరాజ్ ఛాయను; కె. ఎస్. రామిరెడ్డి సహాయ దర్శకత్వాన్ని నిర్వహిస్తారు. అక్కినేని నాయకుడు. నవంబరు నుండి షూటింగు. నాయిక వాణిశ్రీ. ముఖ్యపాత్రలను అంజలీ దేవి, వెన్నిరఆడై నిర్మల, పద్మనాభం. రాజబాబు, అల్లు రామలింగయ్య, మాష్టర్ ఆదినారాయణ, సూర్యకాంతం (గెస్ట్) మరియు గుమ్మడి పోషిస్తారు.

*　　*　　*

అన్నపూర్ణా ఆర్ట్ పిక్చర్స్‌లో సహాయ దర్శకుడిగా పనిచేస్తున్న కె. ఎస్. రామిరెడ్డి పూనా ఫిలిమ్ ఇన్‌స్టిట్యూట్‌లో


'దేవుడిచ్చిన భార్య'లో జయలలిత


వాణిశ్రీని దీవిస్తున్న నాగేశ్వరరావు 'ప్రేమనగర్'లో

సుశిక్షితుడయ్యాడు— సినిమాటోగ్రఫీ మరియు డైరెక్షన్‌లో. పూనానుండి రాగానే బి. ఎన్. రెడ్డిగారివద్ద 'బంగారు పంజరం' చిత్రానికి వర్క్ చేసాడు. తర్వాత దుక్కిపాటి మధుసూదనరావుగారి ఆశ్రయం లభించింది. ఇప్పుడు నిర్మించే చిత్రానికి రామిరెడ్డి అసోసియేట్‌గా పనిచేస్తున్నాడు. 'కుర్రవాడు చాలా చురుకయినవాడు' మంచి బుద్ధిమంతుడు; చక్కటి భవిష్యత్తుంది' అన్నారు దుక్కిపాటి మధుసూదనరావు.

తెలుగులో కాజల్

హిందీలో విజయవంతంగా ప్రదర్శించిన 'కాజల్' చిత్రాన్ని తెలుగులో నిర్మించే హక్కులను నటుడు హరనాథ్ కొన్నారు. చిరంజీవి చిత్ర నిర్మించే ఈ చిత్రానికి హాస్యనటుడు పద్మనాభం దర్శకుడు. నాయికగా జమున, నాయకుడిగా హరనాథ్ నటిస్తారు. ఈ చిత్రం పూర్తయిన తర్వాత 'పెంకిపిల్ల'ను ప్రారంభించనున్నట్లు హరనాథ్ చెప్పారు. ప్రస్తుతం హరనాథ్ అరడజను చిత్రాల్లో నాయకపాత్రను ధరిస్తున్నారు.

సత్తెయ్య

జెకోస్లవేకియా యాత్ర

ప్రసాద్ ఆర్ట్స్ నిర్మించిన సత్తెకాలపు

సత్తెయ్య'ను భారత ప్రభుత్వం [illegible] వే'యాకు పంపడానికి నిర్ణయించింది. అక్టోబరులో అక్కడ జరుగనున్న ఫిలిం ఫెస్టివల్‌లో భారత ప్రభుత్వం తరఫున పాల్గొనబోతున్న తెలుగుచిత్రం యిదొక్కటే. ఈ చిత్రాన్ని నిర్మించిన వి. కె. ప్రసాద్ పై సమాచారాన్ని వెల్లడిస్తూ, తను రెండవ చిత్రాన్ని అక్టోబరులో ప్రారంభించ దలచి నట్టు చెప్పారు. 'సత్తెకాలపు సత్తెయ్య' రెండవ రన్‌కూడా బాగానే నడిచింది.

చలం చిత్రం ప్రారంభం

శ్రీరమణచిత్ర నిర్మిస్తున్న 'ప్రొడక్షన్ నెం. 3 షూటింగు సెప్టెంబర్ 2 న వి. ప్రసాద్ స్టుడియోలో వుదయం 9 గంటలకు ప్రారంభమైంది. ప్రముఖ నిర్మాత దుక్కిపాటి మధుసూదనరావు స్విచ్ ఆన్ చెయ్యగా, వరుసగా శ్రీవిజ్ఞానరావు ఎం. పి. క్లాప్ కొట్టారు. విజయలలితపై రెండు షాటు తీసి తన యూనిట్‌కు చలం విందు చేసాడు. ఈచిత్రానికి రాజశ్రీ రచయిత నాగాంజనేయులు దర్శకుడు. ఛాయను మధు, కూర్పును అంకిరెడ్డి, శిల్పాన్ని సోమనాథ్ నిర్వహిస్తారు. చలం నాయకుడు.

ధియేటరు నిర్మాణం

'మట్టిలో మాణిక్యం' బ్రహ్మాండంగా కలెక్ట్ చేసింది. ఇటీవల విడుదలయిన తెలుగుచిత్రాల్లో యింత లాభాన్ని సడించిన క్రెడిట్ ఈ చిత్రానికే లభించింది. 'మీరు లాభాన్ని ఏం చెయ్యదలిచారు' అని చలంను ప్రశ్నించాను. 'ధియేటరు విత్ సౌండ్ అండ్ రికార్డింగ్' నిర్మించాలని వుంది' అన్నారు. 'చలానికి కలిగిన ఈ అయిడియా చాలా మంచిది. ఆయన ఏ పనిచేసినా దూర దృష్టితోనే చేస్తారు' అనిపించింది.

—శ్రీనివాస్

అదీ...ఇదీ

వెస్టా నాటక కళాపరిషత్

నెల్లూరు ఫిలిం జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యాన 1972 జనవరి రెండవ వారంలో వెస్టా [illegible] అష్టమ వార్షికోత్సవం జరుగుతుంది. ఈ సందర్భంలో, నెల్లూరు టవున్‌హాలులో భారీ యెత్తున నాటక, నాటిక, ఏక, బహుపాత్రాభినయ పోటీలు రాష్ట్ర స్థాయిలో జరుపబడుతాయి. ప్రవాసాంధ్రులు సైతం ఈ పోటీలలో పాల్గొన



[illegible]లుగు [illegible]న్ ఆర్ట్స్ ఆధ్వర్యాన కళారాధన బృందం మదరాసులో ఇచ్చిన ప్రదర్శనలలో నృత్యం చేసిన కుమారి విజయలక్ష్మి.

వచ్చును. వివరాలకు కార్యదర్శి వెస్టా నాటక కళా పరిషత్, నియర్ డిస్ట్రిక్టు కోర్టు, నెల్లూరు—3కి రాయాలి.

బెల్ బాటం

(11వ పేజీ తరువాయి)

కుట్టుకుంటే బెల్ బాటం' తయారవుతుంది.

కొలతలు:— పొడవు—18 అం. మధ్య ప్రాసు తగ్గింపు—'2 వెడల్పు' $5\frac{1}{2}$— పొడవు' బటన్లు పట్టీ పొడవు—3

ఎదురుభాగం వెడల్పు $6\frac{1}{2}$—వెనుక భాగం వెడల్పు $7\frac{1}{2}$ నడుము షేపు (C - దగ్గర) $\frac{1}{2}$ అంగుళం. 'C నుండి D వరకు వున్న వంపుని (డ్రాయింగ్‌లో ప్రకారం) 1 అంగుళానికి తగ్గకుండా హెచ్చకుండా కత్తిరించాలి. దీన్ని బెల్ బాటమనటానికి వంపే ఆధారం.


దీనిమీద వెయ్యటానికి షర్టు కూడా ప్రత్యేకించి కుట్టాలి. 'లంగా'లా వుంది కదాని జాకెట్టు, ఫేంటులాగుంది కదాని 'షర్టు' తొడిగితే బాగుండదు. దీనికి బెల్ బాటమే తొడగాలి

—కృష్ణప్రియ

Published by S. Nageswara Rao at the Andhra Patrika Press; 6 & 7, Thambu Chetty
and at Andhra Patrika Press, Mallikarjuna Rao Street, Gandhinagar, Vijayawada-3.

దసరా వేషాలు


శృంగార నాట్య తార
ఏమిటత్తా! ఇది నా దసరా వేషమా?
అంతా బానేవుందిగాని - నిక్కరు వేసుకో కూడదు నానా!
నేను నిజమైన పోలీసును - పదండి స్టేషన్‌కి!
మనిద్దరం గాఢంగా ప్రేమించుకున్నవని మీనానతో ధైర్యంగా చెప్తా పద!
ఓ కాళీ! కరుణించు!


SM
సురేష్ మూవీస్
ప్రేమనగర్
ఈస్ట్‌మన్‌కలర్
నిర్మాత: డి. రామానాయుడు
దర్శకత్వం:
కె. ఎస్. ప్రకాశరావు